www.prajanaava.in

Telugu Daily

# ప్రజానావ

ప్రతి అక్షరం జనం కోసం..

పేజీలు : 08 | వెల రూ.5.00

ప్రజానావ
పాఠక మహాశయులకు విజ్ఞప్తి
తెలుగు రాష్ట్రాల్లో శరవేగంగా అభివృద్ధి చెందుతున్న
ప్రజానావ దినపత్రికలో అతి తక్కువ ధరకే ప్రకటనలివ్వండి!
వివరాలకు ఈ క్రింది ఫోన్ నెంబర్లను సంప్రదించగలరు.
: 99484 33277 / 9014966169

Published from: Hyderabad, Rangareddy, Karimnagar Circulated to: Warangal, Khammam, Nalgonda, Mahabubnagar, Nizamabad

హైదరాబాద్ | సంపుటి 01 | సంచిక: 209 | ఆదివారం | 26 జులై, 2026

# ధర్మేంద్ర రాజీనామా

## నీట్ పేపర్ లీక్ వివాదం నేపథ్యంలో పదవికి వీడ్కోలు

### దేశ ప్రయోజనాలు, యువత భవిష్యత్తే తన నిర్ణయానికి కారణమని వివరణ

- ప్రధాని మోదీకి కృతజ్ఞతలు
- ఎక్స్‌లో తన నిర్ణయానికి గల కారణాలను వివరిస్తూ సుదీర్ఘ సందేశం





**న్యూఢిల్లీ:** నీట్ ప్రశ్నపత్రం లీక్ వ్యవహారంపై దేశ వ్యాప్తంగా విద్యార్థుల ఆందోళనలు కొనసాగుతున్న నేపథ్యంలో కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ శనివారం తన పదవికి రాజీనామా చేశారు. రాజీనామా లేఖను ప్రధాని నరేంద్ర మోదీకి పంపిన ఆయన, అనంతరం సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో తన నిర్ణయానికి గల కారణాలను వివరిస్తూ సుదీర్ఘ సందేశాన్ని విడుదల చేశారు. గత పది రోజులుగా చోటు చేసుకున్న పరిణామాలు తనను తీవ్రంగా కలిచివేశాయని ప్రధాన్ పేర్కొన్నారు. నీట్ అక్రమాలు వెలుగులోకి వచ్చిన వెంటనే సీబీఐ విచారణకు ఆదేశించడంతో పాటు పరీక్షను మళ్లీ విజయవంతంగా నిర్వహించామని తెలిపారు. బాధ్యత నుంచి ఎప్పుడూ తప్పించుకోలేదని, అయితే దేశ యువత ఆకాంక్షలను గౌరవిస్తూ స్వచ్ఛందంగా పదవికి రాజీనామా చేసినట్లు వెల్లడించారు. దేశ యువతే భారతదేశానికి అసలైన శక్తి అని పేర్కొన్న ఆయన, వారి భవిష్యత్తు, దేశ ప్రయోజనాలు, జాతీయ ఐక్యతను దృష్టిలో ఉంచుకునే ఈ నిర్ణయం తీసుకున్నానన్నారు. దేశ వ్యతిరేక శక్తులకు అవకాశం కల్పించకూడదన్న ఉద్దేశంతోనే పదవి వీడినట్లు స్పష్టం చేశారు. యువత ఆందోళనలకు బదులుగా చదువులపై దృష్టి సారించాలని సూచించిన ప్రధాన్, తనకు మంత్రిగా సేవ చేసే అవకాశం కల్పించిన ప్రధాని నరేంద్ర మోదీకి కృతజ్ఞతలు తెలిపారు.

### కేంద్రం హామీలు.. సీజేపీ ఆందోళన విరమణ

నీట్ ప్రశ్నపత్రం లీకేజీ వ్యవహారంలో కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాతో తమ ప్రధాన డిమాండ్ నెరవేరిందని పేర్కొంటూ, మిగిలిన డిమాండ్ల అమలుకు కేంద్రం హామీ ఇవ్వడంతో నిరసనలను విరమిస్తున్నట్లు కాక్‌రోచ్ జనతా పార్టీ ప్రకటించింది. ప్రధాన్ రాజీనామా అనంతరం కేంద్రంతో జరిగిన చర్చల తర్వాత సీజేపీ ప్రతినిధులు కేంద్ర మంత్రులు జేపీ నడ్డా, జితేంద్ర సింగ్‌తో కలిసి మీడియాతో మాట్లాడారు. నిరసనల్లో పాల్గొన్న విద్యార్థులపై దేశ వ్యాప్తంగా నమోదైన కేసులను ఉపసంహరించాలని కోరగా, నాలుగు రోజుల్లో వాటిని ఎత్తివేస్తామని కేంద్రం హామీ ఇచ్చిందని తెలిపారు. భవిష్యత్‌లో కేసులతో వేధింపులు ఉండవని కూడా స్పష్టం చేసినట్లు వెల్లడించారు. నీట్ లీకేజీ ఘటనతో ప్రాణాలు కోల్పోయిన విద్యార్థుల కుటుంబాలకు పరిహారం అందించడం, విద్యా వ్యవస్థలో సమూల సంస్కరణలు చేపట్టడం వంటి డిమాండ్లను కూడా కేంద్రం అంగీకరించిందని సీజేపీ పేర్కొంది.

### కేసులను ఉపసంహరిస్తాం

కేంద్ర మంత్రి జేపీ నడ్డా మాట్లాడుతూ, ఢిల్లీతో పాటు బీజేపీ పాలిత రాష్ట్రాల్లో నిరసనకారులపై నమోదైన కేసులను ఉపసంహరిస్తామని తెలిపారు. పరీక్షల నిర్వహణలో పారదర్శకత కోసం అవసరమైన సంస్కరణలు చేపడతామని, బాధిత కుటుంబాలకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ నేపథ్యంలో ఉద్యమాన్ని విరమిస్తున్నట్లు సీజేపీ ప్రకటిస్తూ, సురక్షితంగా తమ ఇళ్లకు చేరుకోవాలని విజ్ఞప్తి చేసింది.

## ప్రహ్లాద్ జోషికి విద్యాశాఖ పగ్గాలు



2

- ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాతో కీలక బాధ్యతలు అప్పగింత
- వినమ్రతతో బాధ్యతలు స్వీకరిస్తున్నా.. ప్రధాని ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తానని వెల్లడి

## ఇది విద్యార్థుల తొలి విజయం

- శాంతియుత పోరాటం ఎప్పటికైనా ఫలితాన్నిస్తుంది
- విద్యార్థులపై లాఠీచార్జి చేసిన పోలీసులపై చర్యలు తీసుకోవాలి
- నిరసనల్లో పాల్గొన్న విద్యార్థులపై నమోదు చేసిన అన్ని కేసులను వెంటనే ఉపసంహరించాలి
- సీజేపీ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే

నీట్ ప్రశ్నపత్రం లీక్‌కు వ్యతిరేకంగా సీజేపీ ఆధ్వర్యంలో కొనసాగిన విద్యార్థుల ఉద్యమం నేపథ్యంలో కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయడంపై సీజేపీ హర్షం వ్యక్తం చేసింది. దీనిని విద్యార్థుల తొలి విజయంగా అభివర్ణిస్తూ, జంతర్‌మంతర్‌లో విద్యార్థులు సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సీజేపీ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే మాట్లాడుతూ, శాంతియుత పోరాటం ఎప్పటికైనా ఫలితాన్ని ఇస్తుందని, గాంధీజీ చూపిన మార్గమే దీనికి నిదర్శనమన్నారు. యువత ఐక్యంగా చేసిన ఉద్యమం ఫలించిందని, ఇది ప్రజాస్వామ్య విజయమని పేర్కొన్నారు. అయితే తమ డిమాండ్లలో ఒకటి మాత్రమే నెరవేరిందని, మిగిలిన రెండు డిమాండ్లు కూడా అమలయ్యే వరకు ఉద్యమం కొనసాగుతుందని స్పష్టం చేశారు. విద్యార్థులపై లాఠీచార్జి చేసిన పోలీసులపై చర్యలు తీసుకోవాలని, నిరసనల్లో పాల్గొన్న విద్యార్థులపై నమోదు చేసిన అన్ని కేసులను వెంటనే ఉపసంహరించాలని డిమాండ్ చేశారు. విద్యా వ్యవస్థలో సమగ్ర సంస్కరణలు జరిగే వరకు పోరాటం కొనసాగుతుందని ప్రకటిస్తూ, సాయంత్రం కొవ్వొత్తుల ర్యాలీలో పాల్గొనాలని యువతకు పిలుపునిచ్చారు.



## చట్టసభల వయోపరిమితి 21 ఏళ్లకు తగ్గించాలి

- అప్పుడే యువతకు రాజకీయ అవకాశాలు వస్తాయి
- తెలంగాణ అసెంబ్లీలో ఈ మేరకు తీర్మానం చేస్తాం
- కాంగ్రెస్ ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ.. పాల్గొన్న సీఎం రేవంత్



**ప్రజానావ, హైదరాబాద్:** చట్టసభలకు పోటీ చేసే కనీస వయోపరిమితిని 25 ఏళ్ల నుంచి 21 ఏళ్లకు తగ్గించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు తెలంగాణ శాసనసభలో తీర్మానం చేసి కేంద్రానికి పంపిస్తామని ప్రకటించారు. యువత రాజకీయాల్లోకి అధిక సంఖ్యలో రావాల్సిన అవసరం ఉందని, అప్పుడే దేశ రాజకీయాల్లో నూతన ఆలోచనలు, పారదర్శకత పెరుగుతాయని ఆయన అభిప్రాయపడ్డారు. నీట్ ప్రశ్నాపత్రం లీక్ వ్యవహారంపై ఢిల్లీలో ఆందోళన చేసిన విద్యార్థులపై జరిగిన పోలీసు చర్యలను నిరసిస్తూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని నెక్లెస్‌రోడ్డులో శనివారం కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ నేతృత్వంలో పీపుల్స్ ప్లాజా నుంచి ఇందిరా గాంధీ విగ్రహం వరకు తరువాయి 2లో..



దక్షిణ కాశీ వేములవాడ రాజరాజేశ్వర స్వామి వారి దేవస్థానం విస్తరణ, అభివృద్ధి పనుల కోసం ప్రభుత్వం మరో రూ.99.40 కోట్లను మంజూరు చేసింది. దీంతో ఆలయ అభివృద్ధి కోసం మొత్తం రూ.249.50 కోట్లు మంజూరు చేసినట్లయింది.



2

## ఏపీలో మళ్లీ కరోనా కలకలం

- ఒక్కరోజులోనే 10 కొత్త కేసులు నమోదు
- 49కు చేరిన మొత్తం కేసుల సంఖ్య
- ఇప్పటివరకు నలుగురి మృతి
- రాష్ట్రవ్యాప్తంగా అప్రమత్తమైన వైద్యశాఖ

## సౌదీపై హౌతీల ప్రతిదాడి



- హొడైదాపై వైమానిక దాడులకు ప్రతీకారంగా క్షిపణులు, డ్రోన్ల ప్రయోగం
- అరామ్‌కో చమురు కేంద్రాలే లక్ష్యమన్న హౌతీలు
- ఎర్ర సముద్రం, బాబ్ ఎల్-మందెబ్ జలసంధిలో మళ్లీ ఉద్రిక్తతలు
- దౌత్యపర పరిష్కారానికి ఇరాన్ పిలుపు

2

# దక్షిణ ఐరోపా అల్లకల్లోలం!

- ఫ్రాన్స్, స్పెయిన్‌లో విస్తరించిన కార్చిచ్చు
- నిరాశ్రయులుగా 2.5 లక్షల మంది
- స్పెయిన్‌లో ఒకరి మృతి
- బోర్డోకు చేరువైన మంటలు
- టూర్ డి ఫ్రాన్స్‌పైనా ప్రభావం



**పారిస్/మాడ్రిడ్:** దక్షిణ ఐరోపాలోని ఫ్రాన్స్, స్పెయిన్ దేశాల్లో చెలరేగిన అడవి కార్చిచ్చు తీవ్ర విధ్వంసం సృష్టిస్తోంది. గత కొన్ని రోజులుగా అదుపుతప్పి వ్యాపిస్తున్న మంటలు వేలాది హెక్టార్ల అటవీ ప్రాంతాలను దహనం చేయడమే కాకుండా లక్షలాది మంది ప్రజల జీవితాలను అస్తవ్యస్తం చేశాయి. పరిస్థితి రోజురోజుకూ విషమిస్తుండటంతో 2.5 లక్షల మందికి పైగా ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించారు. వీరిలో స్పెయిన్‌లోనే సుమారు 70వేల మంది ఉన్నారు. స్పెయిన్‌లోని వాలెన్సియా ప్రాంతంలోని మనిసెస్ పట్టణంలో ఒక వ్యక్తి మృతి చెందగా, ఈ కార్చిచ్చులో నమోదైన తొలి మరణంగా అధికారులు ధ్రువీకరించారు. ఫ్రాన్స్‌లోని గిరోండ్ ప్రాంతంలో చెలరేగిన మంటలు ప్రముఖ వైన్ నగరమైన బోర్డో వైపు వేగంగా విస్తరిస్తుండటంతో అధికారులు అత్యంత అప్రమత్తమయ్యారు. మంటలను అదుపులోకి తరువాయి 2లో..



2

## హెచ్1బీ వీసాలపై ట్రంప్ అక్కసు

- మూడేళ్ల పాటు వీసాలు నిలిపివేసే బిల్లుకు ప్రతిపాదన
- సెనేట్‌లో బిల్లు ప్రవేశపెట్టిన రిపబ్లికన్ పార్టీ సభ్యుడు టిమ్ షీహీ

# గోబెల్స్ ప్రచారాన్ని నమ్మొద్దు

- రెండున్నరేళ్లలో రియల్ ఎస్టేట్ రంగంలో గణనీయ వృద్ధి
- మూసీ సుందరీకరణ తొలి దశకు త్వరలో టెండర్లు
- రియల్ ఎస్టేట్‌తో పాటు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికీ ప్రభుత్వం ప్రాధాన్యం
- రెవెన్యూ, హౌసింగ్ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



**ప్రజానావ, హైదరాబాద్:** రాష్ట్రంలో, ముఖ్యంగా హైదరాబాద్‌లో రియల్ ఎస్టేట్ రంగం కుదేలైందంటూ కొందరు ఉద్దేశపూర్వకంగా గోబెల్స్ ప్రచారం చేస్తున్నారని, అందులో ఎలాంటి వాస్తవం లేదని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖ వద్ద ఉన్న అధికారిక గణాంకాలే రియల్ ఎస్టేట్ రంగం వృద్ధికి నిదర్శనమని, తప్పుడు ప్రచారాలను ప్రజలు నమ్మవద్దని ఆయన కోరారు. శనివారం హైదరాబాద్‌లో నిర్వహించిన ఓ కార్యక్రమంలో మంత్రి మాట్లాడుతూ.. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన రెండున్నరేళ్లలో రియల్ ఎస్టేట్ రంగంలో 15 నుంచి 20 శాతం వరకు అభివృద్ధి నమోదైందని, ప్లాట్ల విక్రయాలు దాదాపు 40శాతం మేర పెరిగాయని తెలిపారు. గత పదేళ్లతో పోలిస్తే ఈ కాలంలో రెసిడెన్షియల్ మార్కెట్ గణనీయంగా విస్తరించిందని, స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖలో నమోదైన పత్రాల సంఖ్య ఇందుకు ప్రత్యక్ష నిదర్శనమన్నారు.

### హైదరాబాద్ పెట్టుబడులకు కేంద్రం

2004 నుంచి 2014 వరకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెస్ ప్రభుత్వాల దూరదృష్టి కారణంగానే హైదరాబాద్ దేశానికి ఆదర్శ నగరంగా ఎదిగిందని మంత్రి పేర్కొన్నారు. ఔటర్ రింగ్ రోడ్, అంతర్జాతీయ విమానాశ్రయం, ఐటీ రంగం వంటి మౌలిక వసతుల అభివృద్ధితో నగరం ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిందన్నారు. ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో కలిసి దావోస్ పర్యటనకు వెళ్లిన సందర్భంగా పలువురు అంతర్జాతీయ పారిశ్రామికవేత్తలు తరువాయి 2లో..

# సౌదీపై హౌతీల ప్రతిదాడి

- హొడైదాపై వైమానిక దాడులకు ప్రతీకారంగా క్షిపణులు, డ్రోన్ల ప్రయోగం
- అరామ్‌కో చమురు కేంద్రాలే లక్ష్యమన్న హౌతీలు
- ఎర్ర సముద్రం, బాబ్ ఎల్-మందెబ్ జలసంధిలో మళ్లీ ఉద్రిక్తతలు
- దౌత్యపర పరిష్కారానికి ఇరాన్ పిలుపు



**కైరో:** పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు మరోసారి భగ్గుమన్నాయి. యెమెన్‌లోని ఇరాన్ మద్దతుగల హౌతీ తిరుగుబాటుదారులు శనివారం సౌదీ అరేబియాపై క్షిపణులు, డ్రోన్లతో దాడులు నిర్వహించినట్లు ప్రకటించారు. వ్యూహాత్మక ప్రాధాన్యం ఉన్న హొడైదా నౌకాశ్రయ నగరంపై సౌదీ నేతృత్వంలోని కూటమి జరిపిన వైమానిక దాడులకు ప్రతీకారంగానే ఈ దాడులు చేపట్టినట్లు వెల్లడించారు. దీంతో ఎర్ర సముద్రం, బాబ్ ఎల్-మందెబ్ జలసంధి ప్రాంతాల్లో పరిస్థితి మరింత ఉద్రిక్తంగా మారింది. హౌతీల సైనిక ప్రతినిధి యాహ్యా సరీ విడుదల చేసిన ప్రకటనలో, సౌదీకి చెందిన యన్బు, జిజాన్ నగరాల్లోని ప్రపంచంలోనే అతిపెద్ద చమురు సంస్థ అరామ్‌కోకు చెందిన కీలక కేంద్రాలను లక్ష్యంగా చేసుకుని క్షిపణులు, డ్రోన్లను ప్రయోగించినట్లు తెలిపారు. ఈ ఘటనతో రెండు నగరాల్లో పలుమార్లు హెచ్చరిక సైరన్లు మోగినట్లు సౌదీ పౌర రక్షణ శాఖ వెల్లడించింది. అయితే దాడుల వల్ల జరిగిన నష్టంపై అధికారిక వివరాలు వెల్లడించలేదు. యెమెన్‌పై సౌదీ కొనసాగిస్తున్న దిగ్బంధనాన్ని ఎత్తివేసే వరకు, అలాగే సనా అంతర్జాతీయ విమానాశ్రయంపై జరిగిన దాడులకు ప్రతిస్పందనగా బాబ్ ఎల్-మందెబ్ జలసంధి గుండా సౌదీకి సంబంధించిన నౌకల రాకపోకలను అడ్డుకుంటామని హౌతీలు స్పష్టం చేశారు. ప్రపంచ వాణిజ్యంలో సుమారు 12 శాతం, కంటైనర్ రవాణాలో దాదాపు పావు వంతు ఈ జలసంధి గుండా సాగుతుండటంతో అంతర్జాతీయ నౌకాయానంపై తీవ్ర ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. ఈ వారంలో ఎర్ర సముద్రంలో రెండు సౌదీ చమురు ట్యాంకర్లపై హౌతీలు దాడి చేయడంతో ప్రతిస్పందనగా సౌదీ నేతృత్వంలోని కూటమి హొడైదా ప్రావిన్స్‌లోని పలు ప్రాంతాలపై వైమానిక దాడులు చేపట్టింది. ఈ దాడుల్లో ఓడరేవు పరిసర ప్రాంతాలు, ప్రభుత్వ టెలికమ్యూనికేషన్ సంస్థ భవనం దెబ్బతినగా ఇద్దరు గాయపడినట్లు హౌతీల ఆరోగ్యశాఖ తెలిపింది. అయితే తాము ఓడరేవును లక్ష్యంగా చేసుకోలేదని, వాణిజ్య నౌకలకు ముప్పుగా ఉన్న సైనిక లక్ష్యాలనే ధ్వంసం చేశామని సౌదీ కూటమి వివరణ ఇచ్చింది.

## దౌత్యమే మార్గమన్న ఇరాన్

యెమెన్ సంక్షోభానికి సైనిక చర్యలు పరిష్కారం కాదని, చర్చలు, దౌత్యపరమైన ప్రయత్నాల ద్వారానే శాంతి సాధ్యమవుతుందని ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాఘ్చీ పేర్కొన్నారు. ఇదే సమయంలో దాదాపు రెండు వారాలుగా కొనసాగుతున్న అమెరికా వైమానిక దాడులకు తాత్కాలిక విరామం లభించినట్లు సమాచారం. కాస్పియన్ సముద్రంలో ఇరాన్‌కు చెందిన వాణిజ్య నౌకపై ఉక్రెయిన్ దాడి చేసిందని ఆరోపిస్తూ ఇరాన్ తీవ్రంగా ఖండించింది. ఈ ఘటనలో ఒకరు మృతి చెందగా, మరొకరు గాయపడినట్లు తెలిపింది. మరోవైపు, ఇరాన్‌కు సంబంధించిన సైనిక సరకు రవాణా నౌకలను లక్ష్యంగా చేసుకుని దీర్ఘశ్రేణి దాడులు నిర్వహించినట్లు ఉక్రెయిన్ అధ్యక్షుడు వొలోదిమిర్ జెలెన్‌స్కీ వెల్లడించారు.

## పెరుగుతున్న మరణాల సంఖ్య

పశ్చిమాసియాలో కొనసాగుతున్న ఘర్షణల కారణంగా ఇరాన్‌లో ఇప్పటివరకు 3,400 మందికి పైగా, లెబనాన్‌లో 4,000 మందికి పైగా ప్రాణాలు కోల్పోయినట్లు అధికారిక గణాంకాలు వెల్లడించాయి. అమెరికా సైనికులు, ఇజ్రాయెల్ పౌరులు, విదేశీ కార్మికులు, నావికులు సహా పలువురు ఈ ఘర్షణల్లో మరణించారు. ప్రాంతీయ ఉద్రిక్తతలు మరింత తీవ్రమయ్యే అవకాశం ఉందని అంతర్జాతీయ సమాజం ఆందోళన వ్యక్తం చేస్తోంది.

# ఏపీలో మళ్లీ కరోనా కలకలం

- ఒక్కరోజులోనే 10 కొత్త కేసులు నమోదు
- ఇప్పటివరకు నలుగురి మృతి

**ప్రజానావ, అమరావతి:** ఆంధ్రప్రదేశ్‌లో కరోనా వైరస్ మళ్లీ ఆందోళన కలిగిస్తోంది. శనివారం రాష్ట్రంలో 10 కొత్త కోవిడ్-19 కేసులు నమోదుకావడంతో మొత్తం కేసుల సంఖ్య 49కు చేరింది. అయితే ఇప్పటివరకు నమోదైన మరణాల సంఖ్య నాలుగుగానే ఉందని రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ వెల్లడించింది. శనివారం నమోదైన కొత్త కేసుల్లో గుంటూరు జిల్లాలో మూడు, ఎన్టీఆర్ జిల్లాలో రెండు, అల్లూరి సీతారామరాజు, ఏలూరు, కృష్ణా, తిరుపతి, విశాఖపట్నం జిల్లాల్లో ఒక్కో కేసు చొప్పున నమోదయ్యాయి. మొత్తం కేసుల పరంగా తూర్పుగోదావరి జిల్లాలో అత్యధికంగా 11 కేసులు నమోదైనట్లు ఆరోగ్యశాఖ తెలిపింది. ఇప్పటివరకు గుంటూరు జిల్లాలో 9, వైఎస్సార్ కడప జిల్లాలో 8, విశాఖపట్నంలో 5, ఎన్టీఆర్ జిల్లాలో 3, కాకినాడ, ఏలూరు, బాపట్ల జిల్లాల్లో రెండేసి కేసులు నమోదయ్యాయి. ఇతర జిల్లాల్లోనూ స్వల్ప సంఖ్యలో కేసులు గుర్తించినట్లు అధికారులు తెలిపారు.

## 24 మందికి ఆస్పత్రుల్లో చికిత్స

ప్రస్తుతం రాష్ట్రంలోని వివిధ ఆస్పత్రుల్లో 24 మంది చికిత్స పొందుతుండగా, 16 మంది వైద్యుల పర్యవేక్షణలో ఇంటి వద్దే చికిత్స తీసుకుంటున్నారు. ఇప్పటివరకు ఐదుగురు పూర్తిగా కోలుకుని ఆస్పత్రుల నుంచి డిశ్చార్జి అయ్యారు. ఇప్పటివరకు కరోనా కారణంగా మరణించిన నలుగురిలో ముగ్గురు వైఎస్సార్ కడప జిల్లాకు, ఒకరు కాకినాడ జిల్లాకు చెందినవారని ఆరోగ్యశాఖ వెల్లడించింది. రాష్ట్రంలో కరోనా కేసులు క్రమంగా పెరుగుతున్న నేపథ్యంలో అన్ని జిల్లాల్లో పర్యవేక్షణను మరింత కట్టుదిట్టం చేయడంతో పాటు, అవసరమైన మేరకు ఆస్పత్రుల్లో పడకలు సిద్ధంగా ఉంచినట్లు అధికారులు తెలిపారు.

# ప్రధాన్ రాజీనామాపై స్పందించిన విపక్షాలు

**న్యూఢిల్లీ:** కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తన పదవికి రాజీనామాపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ స్పందించారు. ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాను స్వాగతించారు. విద్యావ్యవస్థ పునర్నిర్మాణంలో తొలి అడుగు పడిందన్నారు. దేశవ్యాప్తంగా విద్యార్థుల పోరాటం చూసి గర్విస్తున్నట్లు పేర్కొన్నారు. వీధుల్లోకి వచ్చి పోరాడిన యువత, విద్యార్థులకు అభినందనలు తెలిపారు. మరో రెండు డిమాండ్లు మిగిలి ఉన్నాయని..వాటిని కూడా త్వరగా తీర్చాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ఆందోళనకారులపై జరిగిన లాఠీఛార్జిపై విచారణ జరపాలని డిమాండ్ చేశారు.

## యువత ధైర్యంగా పోరాడారు..



విద్యా వ్యవస్థను సరిదిద్దడం కోసం దేశవ్యాప్తంగా లక్షలాది మంది యువత ధైర్యంగా పోరాడారు. ప్రధాన్ రాజీనామాతో విద్యార్థులు, అవినీతి ప్రభుత్వం కారణంగా తమ పిల్లలను కోల్పోయిన కుటుంబాలు, యువత తరఫున పార్లమెంట్‌లో గళం విప్పిన ప్రతిపక్షాలు విజయం సాధించాయి. ఏ ప్రభుత్వ మైనా తప్పు జరిగితే ప్రజల ముందు తలవంచాల్సిందే.

**–కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే**

## విద్యార్థి లోకం వర్థిల్లాలి..



యువత పోరాటం అసామాన్యం.. ఇదంతా వారి విజయం. ప్రజాస్వామ్యంలో ప్రజల ఆకాంక్షలే అంతిమం. పోరాడి సాధించిన విద్యార్థి లోకానికి శుభాకాంక్షలు.

**–కాంగ్రెస్ ఎంపీ ప్రియాంకా గాంధీ**

## పట్టుదలకు విజయమిది..



ఇది ప్రజాస్వామ్య విజయం. వీధుల నుంచే నేరుగా వచ్చిన ప్రత్యక్ష ప్రజాస్వామ్యం ఇది. శాంతి, సహనం, పట్టుదలకు దక్కిన విజయమిది. భయాన్ని వీడి దేశంలోని నలుమూలల నుంచి కదిలి వచ్చిన పౌరులందరికీ కృతజ్ఞతలు. కాక్రోచ్ జనతా పార్టీ నేతలకు అభినందనలు.

**– సోనమ్ వాంగ్‌చుక్**

## మంత్రి రాజీనామ శుభసూచకం



కేంద్ర విద్యాశాఖ మంత్రి రాజీనామా చేశారన్న వార్త ఇప్పుడే విన్నాను. ఈ రాజీనామాను నేను స్వాగతిస్తున్నాను. ఈ చర్య దేశంలోని పరిస్థితిని చక్కదిద్ది.. పార్లమెంటులోనూ, వెలుపలా మౌలిక సమస్యలపై చర్చలకు మార్గం సుగమం చేస్తుందని ఆశిస్తున్నాను.

**– కాంగ్రెస్ నేత చిదంబరం**

## నిరసలతో దిగొచ్చిన కేంద్రం



అభినందనలు.. ఎట్టకేలకు ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేశారు. విద్యార్థులు లాఠీ దెబ్బలు తిని.. గాయాలపాలయ్యారు. కొందరు 23 రోజుల పాటు నిరాహార దీక్ష చేపట్టారు. ఈ నిరసనలతోనే కేంద్రం దిగి వచ్చింది.

**– రాజ్యసభ సభ్యుడు కపిల్ సిబల్**

## ఈ నిరసనలు ఆరంభమే..



ప్రజాస్వామ్యంలో జవాబుదారీతనం నుంచి తప్పించుకోలేమనే విషయాన్ని విద్యాశాఖ మంత్రి అంగీకరించారు. దేశవ్యాప్తంగా ఉన్న పౌరులు వారాల తరబడి పోరాటం చేస్తే ఇది జరిగింది. శాంతియుతంగా నిరస న తెలిపే తమ ప్రజాస్వామ్య హక్కును వినియోగించుకున్నందుకు.. ఎంతో మంది విద్యార్థులు పోలీసుల క్రూరత్వానికి, బలప్రయోగానికి గురయ్యారు. కానీ విద్యాశాఖ మంత్రి రాజీనామాతో జవాబుదారీతనం ముగిసిపోదు. మనల్ని ఈ దుస్థితికి తీసుకువచ్చిన ప్రభుత్వ వైఫల్యాలను సరిచేయడానికి ప్రభుత్వం సంస్కరణలు చేపట్టాలి. మళ్లీ ఇటువంటి పరిస్థితి తలెత్తకుండా చర్యలు తీసుకోవాలి. ఈ నిరసనలు సంస్కరణలకు ఆరంభం మాత్రమే.. ముగింపు కాదు.

**–కాంగ్రెస్ నేత శశి థరూర్**

## యువతకు అభినందనలు



ఇది ప్రజాస్వామ్యానికి అతి పెద్ద విజయం. వ్యవ స్థలో జరిగిన తప్పులకు వ్యతిరే కంగా పోరాడి. విజయం సాధించిన యువతకు అభినందనలు.

**–అరవింద్ కేజ్రీవాల్**

# విద్యార్థుల పోరాటానికి తలొగ్గిన మోడీ

- కేంద్రం దిగిరాక తప్పని పరిస్థితి
- మంత్రి పొన్నం ప్రభాకర్ హర్షం
- కేంద్రం తీరుపై మండిపడ్డ కాంగ్రెస్ నేతలు

**ప్రజానావ, హైదరాబాద్ :** కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా విద్యార్థుల సుదీర్ఘ ఉద్యమానికి దక్కిన విజయమని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. విద్యార్థుల డిమాండ్లపై కేంద్రం దిగివచ్చిందని, ఈ పరిణామం ప్రభుత్వాలకు ఒక కనువిప్పుగా మారాలన్నారు. ఒ్రద విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా విద్యార్థుల ఉద్యమానికి దక్కిన విజయమని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. విద్యార్థుల హక్కులు, వారి భవిష్యత్తు కోసం దేశవ్యాప్తంగా వ్యక్తమైన ఆందోళనల ఫలితంగానే ఒ్రద ప్రభుత్వం వెనక్కి తగ్గాల్సి వచ్చిందని ఆయన అన్నారు. విద్యార్థుల ఆవేదనను పట్టించుకోకుండా ఒ్రద ప్రభుత్వం వ్యవహరించిన తీరు తీవ్ర విమర్శలకు గురైందని, చివరకు ప్రజల ఒత్తిడి ముందు తలవంచక తప్పలేదని వ్యాఖ్యానించారు. ఇది వలం ఒక మంత్రి రాజీనామా మాత్రమే కాదని, ప్రజల గొంతుకకు లభించిన గౌరవమని పొన్నం ప్రభాకర్ అభిప్రాయపడ్డారు. ప్రజా సమస్యలను నిర్లక్ష్యం చేస్తే ఎంతటి ప్రభుత్వ మైనా మూల్యం చెల్లించుకోక తప్పదని పేర్కొ న్నారు. ఈ రోజు దిగివచ్చిన ప్రభుత్వం రేపు గద్దె దిగక తప్పదని ఒ్రద ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పించారు. విద్యార్థుల ఆకాంక్షలను విస్మరించిన ప్రభుత్వాలకు ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని అన్నారు. ఒ్రద విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా విద్యార్థుల ఉద్యమానికి, కాంగ్రెస్ పార్టీతో పాటు బీజేపీయేతర రాజకీయ పక్షాల పోరాటానికి దక్కిన విజయమని టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. విద్యార్థుల భవిష్యత్‌కు సంబంధించిన అంశాల్లో ఒ్రద ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో దేశవ్యాప్తంగా నిరసనలు వెల్లువెత్తాయని, వాటి ఫలితంగానే ఈ పరిస్థితి వచ్చిందన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రజల గొంతుకను ప్రభుత్వం గౌరవించక తప్పదని, విద్యార్థుల హక్కుల పరిరక్షణ కోసం కాంగ్రెస్ పోరాటం కొనసాగు తుందని ఆయన స్పష్టం చేశారు. ప్రధాని నరేంద్ర మోదీ తన పదవి కాపాడుకోవడాని ఒ్రద విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌తో రాజీనామా చేయించారని ప్రభుత్వ విప్ అద్దంకి దయాకర్ విమర్శించారు. నీట్ పరీక్ష లీక్ జరిగినప్పుడే ఒ్రద ప్రభుత్వం స్పందించి ఉంటే పరిస్థితి ఇంత వర వచ్చేదే కాదన్నారు. మూడు నెలల పాటు ఎందుకు తాత్సారం చేశారని ప్రశ్నించిన ఆయన.. విద్యార్థులపై పెరిగిన ఒత్తిడి, నిరసనల కారణంగానే ఈ నిర్ణయం తీసుకున్నారని అన్నారు. ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా విద్యార్థుల పోరాటానికి దక్కిన విజయమని పేర్కొన్నారు. యువత తమ దమ్ము ఏంటో నిరూపించారని, వారి పోరాట ఫలితంగానే ఒ్రద ప్రభుత్వం దిగివచ్చిందని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు. ఉద్యమంలో పాల్గొన్న యువతపై నమోదైన సులను వెంటనే ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. ఆం దోళనల నేపథ్యంలో ప్రాణాలు కోల్పోయిన విద్యార్థుల కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలవాలని కోరారు. భవిష్యత్తులో పేపర్ లీకులు జరగకుండా కఠిన చర్యలు తీసుకుని విద్యార్థుల భవిష్యత్తును కాపాడాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఒ్రద మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా దేశ విద్యార్థులు, యువత పోరాటానికి దక్కిన విజయమని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ అన్నారు. ఈ పరిణామంతో బీజేపీ పతనం ప్రారంభమైందని వ్యాఖ్యానించారు. విద్యార్థుల సమస్యలపై ఒ్రద ప్రభుత్వం స్పందించాలని, నీట్ ప్రశ్నపత్రాల లీక్‌పై సమగ్ర విచారణ జరపాలని డిమాండ్ చేశారు. యువతకు న్యాయం జరిగే వరకు రాహుల్ గాంధీ, కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని స్పష్టం చేశారు. విద్యార్థుల సమస్యలను అర్థం చేసుకుని పరీక్షల నిర్వహణలో లోపాలను సరిదిద్దాలని ఒ్రదాన్ని కోరారు. విద్యార్థుల డిమాండ్లకు ఒ్రద ప్రభుత్వం దిగివచ్చిందని ప్రొఫెసర్ కోదండరాం అన్నారు. ఒ్రద విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా విద్యార్థుల సుదీర్ఘ పోరాటానికి దక్కిన విజయమని పేర్కొన్నారు. ఈ పరిణామం ప్రస్తుత ప్రభుత్వాలతో పాటు భవిష్యత్తులో వచ్చే ప్రభుత్వాలకు డా ఒక కనువిప్పుగా మారాలని అన్నారు. విద్యార్థుల సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా ప్రభుత్వాలు బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు.




# హెచ్–1బీ వీసాలపై ట్రంప్ యంత్రాంగం అక్కసు

- మూడేళ్ల పాటలు వీసాలు నిలిపివేసే బిల్లుకు ప్రతిపాదన
- సెనెట్‌లో ప్రవేశపెట్టిన బిల్లు పెట్టిన రిపబ్లికన్ పార్టీ సభ్యుడు టివ్ షీహీ

**న్యూఢిల్లీ :** హెచ్–1బీ వీసాలపై ట్రంప్ యంత్రాంగం విధిస్తోన్న ఆంక్షలతో సతమతమవుతున్న భారతీయులను.. ఇప్పుడు మరో బిల్లు ఆందోళనకు గురిచేస్తోంది. రిపబ్లికన్ పార్టీ సభ్యుడు టివ్ షీహీ సెనెట్‌లో ప్రవేశపెట్టిన బిల్లులో.. కొత్త హెచ్–1బీ వీసాల జారీని మూడు సంవత్సరాల పాటు నిలిపివేయాలని ప్రతిపాదించారు. అలాగే ట్రంప్ యంత్రాంగం విధించిన లక్ష డాలర్ల ఫీజును చట్టబద్ధం చేయాలని పేర్కొన్నారు. అమెరికన్ కార్మికుల హక్కులకు భంగం కలిగించేలా ఉన్న వీసాలను జారీ చేయదని కోరారు. 'ఎండ్ హెచ్–1బీ వీసా యాక్ట్' పేరిట ప్రవేశపెట్టిన బిల్లులో ఈ ప్రతిపాదనలు చేశారు. కొన్ని ప్రత్యేక పోస్టులను నిపుణులైన విదేశీయులతో భర్తీ చేసేందుకు ఈ హెచ్–1బీ ప్రోగ్రామ్‌ను తీసుకువచ్చారు. అంతే గానీ అర్హత ఉండి కష్టపడి పనిచేసే అమెరికన్ల స్థానంలో తక్కువ వేతనాలకు లభ్యమయ్యే విదేశీ శ్రామికులతో భర్తీ చేయడానికి కాదు. నేను తీసుకువచ్చిన బిల్లు హెచ్–1బీ ప్రోగ్రామ్ అసలు ఉద్దేశాన్ని నెరవేర్చేందుకు ఉపయోగపడుతుంది. అందులోని లొసుగుల్ని ఉపయోగించుకోకుండా నివారిస్తుందని పేర్కొన్నారు. అందుకోసం మూడేళ్ల పాటు వీసా జారీని నిలిపివేసి, కఠిన నిబంధనలతో మళ్లీ కొత్తగా ఈ ప్రోగ్రామ్‌ను తీసుకురావాలని కోరారు. కొన్ని నెలల క్రితం రిపబ్లికన్ కాంగ్రెస్ సభ్యుడు ఎలీ క్రేన్ ప్రతినిధుల సభలో ఈ బిల్లును ప్రవేశపెట్టిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం ఏటా ఇస్తున్న 85,000 వీసాలను తగ్గించాలని.. లాటరీ విధానం కాకుండా అత్యధిక జీతం ఇచ్చే వారికి మాత్రమే ప్రాధాన్యం ఇవ్వాలని.. హెచ్–1బీ వీసాదారులు భార్యాపిల్లలను అమెరికాకు తీసుకురావడంపై నిషేధం విధించాలనే ప్రతిపాదనలు ఈ బిల్లులో ఉన్నాయి. అయితే ఇది ఉభయసభల్లో ఆమోదం పొందిన తరవాతనే బిల్లుగా మారనుంది.

# ప్రధాన్ రాజీనామా ప్రజాస్వామ్య విజయం

- జవాబుదారీతనం తర్వాత విద్య, పాలనా సంస్కరణలపై దృష్టి సారించాలి
- లడఖ్, జమ్మూకశ్మీర్‌కు ఇచ్చిన హామీలు నెరవేర్చాలి
- కేంద్రానికి సోనమ్ వాంగ్‌చుక్ విజ్ఞప్తి

**న్యూఢిల్లీ:** కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా ప్రజాస్వామ్య వ్యవస్థ విజయానికి నిదర్శనమని ప్రముఖ సామాజిక కార్యకర్త సోనం వాంగ్‌చుక్ పేర్కొన్నారు. అయితే రాజీనామాతోనే బాధ్యత ముగిసిపోలేదని, దేశ విద్యా వ్యవస్థతో పాటు పాలనా వ్యవస్థలోనూ సమగ్ర సంస్కరణలు చేపట్టాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. అలాగే లడఖ్, జమ్మూకశ్మీర్‌కు కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను కూడా అమలు చేయాలని కోరారు. ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా అనంతరం విడుదల చేసిన వీడియో సందేశంలో వాంగ్‌చుక్ మాట్లాడుతూ.. ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నానని, ఇది ప్రజాస్వామ్యానికి లభించిన విజయమని అన్నారు. అయితే రాజీనామా ఒక్కటే దేశాన్ని గొప్పదిగా మార్చదని, నీట్ ప్రశ్నాపత్రం లీక్ వంటి ఘటనలు పునరావృతం కాకుండా విద్యా వ్యవస్థను మరింత పారదర్శకంగా, పటిష్ఠంగా తీర్చిదిద్దాల్సిన అవసరం ఉందన్నారు. ఇకపై ఏ విద్యార్థి, ఏ కుటుంబం ఇలాంటి ఇబ్బందులను ఎదు ర్కోకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. విద్యారంగంతో పాటు పాలనా వ్యవస్థలోనూ సంస్క రణలు తీసుకురావాలని వాంగ్‌చుక్ పిలుపునిచ్చారు. భయరహిత, అన్యాయ రహిత, అవినీతిలేని భారతదేశ నిర్మాణమే లక్ష్యంగా ఉండాలని పేర్కొన్నారు. పరీక్ష లు, ఎన్నికలు, ప్రభుత్వ వ్యవస్థలు, న్యాయస్థా నాలు.. అన్ని రంగాల్లోనూ న్యాయం, పారదర్శకత నెలకొ నాలని, ప్రజలపై ప్రేమ, విశ్వాసంతో కూడిన పాలన కొనసాగాలని అభిప్రాయపడ్డారు. తన లడఖ్ ఉద్యమాన్ని ప్రస్తావించిన వాంగ్‌చుక్.. కేంద్ర పాలిత ప్రాంతంలో ప్రజాస్వామ్య పునరుద్ధరణ ప్రక్రియను చిత్తశుద్ధితో ముందుకు తీసుకెళ్లాలని కోరారు. అలాగే జమ్మూకశ్మీర్‌కు రాష్ట్ర హోదా పునరుద్ధరిస్తామని కేంద్రం ఇచ్చిన హామీని కూడా నెరవేర్చాలని విజ్ఞప్తి చేశారు.

## శాంతియుత పోరాటమే విజయ రహస్యం

నీట్ అంశంపై జరిగిన ఉద్యమంలో పాల్గొన్న యువత, విద్యార్థులు, పౌరులకు వాంగ్‌చుక్ అభినందనలు తెలిపారు. ప్రజాస్వామ్య బలం హింసలో కాకుండా శాంతియుత పోరాటంలోనే ఉంటుందని అన్నారు. విజయాన్ని వినమ్రంగా స్వీకరించాలని, ఇతరులను బాధించేలా ఎలాంటి చర్యలు, వ్యాఖ్యలు చేయవద్దని తన మద్దతుదారులకు సూచించారు.వాంగ్‌చుక్ భార్య గీతాంజలి జే. ఆంగ్మో ఎక్స్ వేదికగా స్పందిస్తూ, భారత యువత నిజమైన విశ్వగురు స్ఫూర్తిని ఆచరణలో చూపించిందని ప్రశంసించారు. ద్వేషం లేకుండా, హింసకు తావివ్వకుండా దేశ ప్రయోజనాల కోసం పోరాడిన యువత దేశానికి ఆదర్శమని పేర్కొన్నారు. మరోవైపు, కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే వాంగ్‌చుక్‌ను ప్రశంసించారు. దేశ యువత భవిష్యత్తు కోసం ఆయన 26 రోజుల పాటు చేపట్టిన నిరాహార దీక్ష చరిత్రలో నిలిచిపోయే నైతిక ఉద్యమమని కొనియాడారు. ఈ ఉద్యమం దేశవ్యాప్తంగా ప్రజలను ఏకం చేసి, చివరకు ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాకు దారితీసిందని ఆయన పేర్కొన్నారు.

# గోబెల్స్ ప్రచారాన్ని నమ్మొద్దు

(మొదటిపేజీ తరువాయి)

హైదరాబాద్‌లో పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి వ్యక్తం చేశారని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దూరదృష్టితో హైదరాబాద్ అభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపడుతున్నారని మంత్రి చెప్పారు. రూ.7 వేల కోట్లతో చేపట్టనున్న మూసీ సుందరీకరణ ప్రాజెక్టు తొలి దశలో 28 కిలోమీటర్ల అభివృద్ధి పనులకు వారం, పది రోజుల్లో టెండర్లు పిలుస్తామని వెల్లడించారు. అలాగే రెండో దశలో పాతబస్తీ సహా 76 కిలోమీటర్ల మేర రూ.24 వేల కోట్ల వ్యయంతో మెట్రో విస్తరణ చేపట్టనున్నట్లు తెలిపారు. ట్రిపుల్ ఆర్ నుంచి ఓఆర్ఆర్‌ను అనుసంధానించే రేడియల్ రోడ్ల నిర్మాణ ప్రతిపాదనలు కూడా సిద్ధమవుతున్నాయని చెప్పారు. రాష్ట్రంలో భూముల భద్రత, యాజమాన్య హక్కులకు పూర్తి భరోసా కల్పించేందుకు భూభారతి చట్టం తీసుకొచ్చామని మంత్రి తెలిపారు. సాఫ్ట్‌వేర్‌కు సంబంధించిన చిన్నచిన్న సమస్యలను 15 నుంచి 20 రోజుల్లో పరిష్కరించి వ్యవస్థను పూర్తిస్థాయిలో ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని వెల్లడించారు.

## ఇందిరమ్మ ఇళ్లకు ప్రాధాన్యం

రియల్ ఎస్టేట్ రంగ అభివృద్ధితో పాటు పేదలకు గృహ వసతి కల్పించడానికి ప్రభుత్వం సమాన ప్రాధాన్యం ఇస్తోందని మంత్రి తెలిపారు. తొలి విడతలో లక్ష ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి నిర్ణయం తీసుకున్నామని, అనంతరం దశలవారీగా మరిన్ని ఇళ్లు మంజూరు చేస్తామని చెప్పారు. ఇళ్ల నిర్మాణానికి అవసరమైన 2 నుంచి 3 లక్షల చదరపు అడుగుల భూమి సేకరణకు చర్యలు చేపడుతున్నామని పేర్కొన్నారు. రియల్ ఎస్టేట్ రంగ ప్రతినిధుల విజ్ఞప్తి మేరకు అనుమతుల ప్రక్రియను వేగవంతం చేసే ఫాస్ట్‌ట్రాక్ విధానాన్ని అమలు చేసే అంశాన్ని ప్రభుత్వం పరిశీలిస్తోందని మంత్రి తెలిపారు. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టేలా నాణ్యమైన ప్రాజెక్టులు, సకాలంలో ప్లాట్ల అప్పగింతలపై దృష్టి పెట్టాలని రియల్ ఎస్టేట్ సంస్థలకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం ఎంపీ రఘురామరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రహ్లాద్ జోషికి విద్యాశాఖ పగ్గాలు

**న్యూఢిల్లీ:** కేంద్ర విద్యాశాఖ మంత్రిగా ప్రహ్లాద్ జోషి బాధ్యతలు చేపట్టారు. నీట్ ప్రశ్నాపత్రం లీక్ వివాదం నేపథ్యంలో ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయడంతో కేంద్ర ప్రభుత్వం విద్యాశాఖ అదనపు బాధ్యతలను జోషికి అప్పగించింది. ఈ సందర్భంగా స్పందించిన ఆయన, ప్రధాని నరేంద్ర మోదీ తనపై ఉంచిన విశ్వాసాన్ని నిలబెట్టుకునేందుకు పూర్తి నిబద్ధతతో పనిచేస్తానని తెలిపారు. విధి నిర్వహణలో భాగంగా ఈ బాధ్యతలను వినమ్రతతో స్వీకరిస్తున్నానని పేర్కొన్నారు. ప్రస్తుతం వినియోగదారుల వ్యవహా రాలు, ఆహారం, ప్రజాపంపిణీ శాఖల మంత్రిగా కొనసాగుతున్న ప్రహ్లాద్ జోషికి అదనంగా విద్యాశాఖ బాధ్యతలను అప్పగించారు. విద్యా రంగంలో కొనసాగుతున్న సంస్కరణలను మరింత సమర్థవంతంగా అమలు చేయాలనే ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు కేంద్ర ప్రభుత్వ వర్గాలు పేర్కొన్నాయి. మంత్రి పదవి స్వీకరణ అనంతరం మీడియాతో మాట్లాడిన జోషి.. ప్రధాని మోదీ నాయకత్వంలో గత 12 ఏళ్లలో దేశం అనేక చారిత్రక విజయాలను సాధించిందన్నారు. గత నాలుగైదేళ్లలో ధర్మేంద్ర ప్రధాన్ జాతీయ విద్యా విధానం (ఎన్ఈపీ) అమలులో కీలక పాత్ర పోషించారని ప్రశంసించారు. ప్రధాని మార్గదర్శకత్వంలో విద్యారంగ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తూ, అప్పగించిన బాధ్యతలను సమర్థంగా నిర్వర్తిస్తానని స్పష్టం చేశారు.

# దక్షిణ ఐరోపా అల్లకల్లోలం!

(మొదటిపేజీ తరువాయి)

తెచ్చేందుకు ఏ400ఎం సైనిక రవాణా విమానాన్ని రంగంలోకి దించి అడవులపై భారీ ఎత్తున అగ్నినిరోధక రసాయనాలు చల్లుతున్నారు. మరోవైపు భూమిపై అగ్నిమాపక సిబ్బంది కందకాలు తవ్వడం, ఫైర్‌బ్రేక్‌లు ఏర్పాటు చేయడం, మంటల వ్యాప్తిని అడ్డుకునే చర్యలు చేపడుతున్నారు. గాలి దిశ మారే అవకాశం ఉండటంతో మంటలు బోర్డో వైపు మరింత విస్తరించే ప్రమాదం ఉందని అధికారులు హెచ్చరించారు. కార్చిచ్చు తీవ్రత అత్యవసర సేవలపై తీవ్ర ఒత్తిడి తీసుకురావడంతో ప్రపంచ ప్రఖ్యాత టూర్ డి ఫ్రాన్స్ సైక్లింగ్ పోటీ చివరి దశ మార్గంలో మార్పులు చేశారు. ముందుగా నిర్ణయించిన మార్గాన్ని కుదించడంతో పాటు భద్రతా సిబ్బందిలో కొంతమందిని అగ్నిమాపక చర్యలకు మళ్లించారు. కార్చిచ్చు ప్రభావం ఎంత తీవ్రంగా ఉందో ఈ నిర్ణయం స్పష్టం చేస్తోందని అధికారులు పేర్కొన్నారు.

## వందల ఇళ్లు బూడిద

బోర్డో పరిసర ప్రాంతాల్లో మంటలు గ్రామాలు, శివారు ప్రాంతాలకు విస్తరించడంతో వేలాది మందిని ఇళ్ల నుంచి ఖాళీ చేయించారు. ఇప్పటివరకు సుమారు 140 ఇళ్లు పూర్తిగా అగ్నికి ఆహుతయ్యాయి. దట్టమైన పొగతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటుండటంతో ప్రభుత్వం 15 లక్షల ఫేస్‌మాస్క్‌లను పంపిణీ చేస్తోంది. నిరాశ్రయులైన వేలాది మందికి తాత్కాలిక శిబిరాల్లో ఆహారం, వసతి కల్పిస్తోంది. ఈ ఏడాది యూరప్‌లో నమోదైన అసాధారణ ఉష్ణోగ్రతలు, వరుస వేడి గాలులు అడవులను పూర్తిగా పొడిబార్చడంతో కార్చిచ్చు వేగంగా వ్యాపిస్తోందని నిపుణులు తెలిపారు. వాతావరణ మార్పుల ప్రభావం ఈ పరిస్థితిని మరింత తీవ్రతరం చేసిందని అధికారులు పేర్కొన్నారు. స్పెయిన్‌లో ఈ ఏడాది ఇప్పటికే 1.30 లక్షల హెక్టార్లకు పైగా అటవీ ప్రాంతం దగ్ధమైంది. ఇది గత పదేళ్ల వార్షిక సగటును మించిపోయిందని వెల్లడించారు. అగ్ని ప్రమాదాల తీవ్రత దృష్ట్యా ఇటలీ, గ్రీస్, నెదర్లాండ్స్, పోర్చుగల్, క్రొయేషియా, చెక్ రిపబ్లిక్, స్వీడన్, స్లోవేకియా, జర్మనీ, స్విట్జర్లాండ్ తదితర దేశాలు సహాయక చర్యల్లో భాగస్వామ్యమయ్యాయి. నీటిని చిమ్మే విమానాలు, హెలికాప్టర్లు, అగ్నిమాపక బృందాలను ఫ్రాన్స్, స్పెయిన్‌కు పంపించి మంటలను అదుపులోకి తెచ్చేందుకు సహకరిస్తున్నాయి. పరిస్థితి ఇంకా పూర్తిగా అదుపులోకి రాకపోవడంతో అంతర్జాతీయ సహకారంతో అగ్నిమాపక చర్యలు యుద్ధప్రాతిపదికన కొనసాగుతున్నాయి.

# చట్టసభల వయోపరిమితి 21 ఏళ్లకు తగ్గించాలి

(మొదటిపేజీ తరువాయి)

సాగిన ఈ ర్యాలీలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ, ప్రపంచంలోని కొన్ని దేశాల్లో అమలవుతున్న విధంగా భారత్‌లో కూడా 21 ఏళ్ల వయస్సు వచ్చిన యువతకు ఎమ్మెల్యే, ఎంపీగా పోటీ చేసే అవకాశం కల్పించాలని సూచించారు. దేశ జనాభాలో సుమారు 30 శాతం ఉన్న యువతకు చట్టసభల్లో ప్రాతినిధ్యం పెరిగితే ప్రజాస్వామ్యం మరింత బలోపేతం అవుతుందని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఈ దిశగా చర్యలు తీసుకుంటుందని తెలిపారు.

## విద్యార్థుల విజయమే ఇది

నీట్ ప్రశ్నాపత్రం లీక్ వ్యవహారంపై విద్యార్థులు సాగించిన ఉద్యమం ఫలితంగానే కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేశారని రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. ఇది కాంగ్రెస్ విజయం కాదని, పూర్తిగా విద్యార్థుల పోరాటానికి దక్కిన విజయమని స్పష్టం చేశారు. విద్యార్థుల ముఖాల్లో కనిపిస్తున్న ఆనందమే ఈ ఉద్యమం సాధించిన అసలైన ఫలితమని వ్యాఖ్యానించారు. ఆందోళనల్లో పాల్గొన్న విద్యార్థులపై నమోదైన కేసులను కేంద్ర ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని సీఎం డిమాండ్ చేశారు. సోమవారం పార్లమెంట్‌లో కాంగ్రెస్ ఎంపీలందరూ ఇదే అంశాన్ని బలంగా ప్రస్తావించాలని సూచించారు. నీట్ వ్యవహారంలో ప్రాణాలు కోల్పోయిన విద్యార్థుల కుటుంబాలను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఇప్పటికీ పరామర్శించ చలేదని ఆరోపించారు. విద్యార్థుల సమస్యలకు శాశ్వత పరిష్కారం లభించే వరకు కాంగ్రెస్ వారి తరఫున పోరాటం కొనసాగిస్తుందని స్పష్టం చేశారు.

## తెలంగాణ నుంచే మార్పు ప్రారంభం

పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ మాట్లాడుతూ, విద్యార్థుల ఉద్యమం ముందు కేంద్ర ప్రభుత్వం తలొగ్గి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాల్సి వచ్చిందన్నారు. జెన్-జీ యువతకు చట్టసభల్లో ప్రాతినిధ్యం కల్పించేలా చట్టం తీసుకురావాలని, ఆ మార్పును తెలంగాణ నుంచే ప్రారంభిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, పలువురు మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో యువత పాల్గొన్నారు.

## ఏకలవ్య జయంతిని అధికారికంగా నిర్వహించాలి

### తెలంగాణ ఎరుకల ప్రజా సమితి డిమాండ్



ప్రజానావ, పెద్దపల్లి : తొలి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని తెలంగాణ ఎరుకల ప్రజా సమితి ఆధ్వర్యంలో ఎరుకల కులదైవమైన ఏకలవ్యుని జయంతిని ఘనంగా నిర్వహించారు. ప్రతి సంవత్సరం ఏకలవ్య జయంతిని జరుపుకుంటున్నామని, దీనిని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా గుర్తించి ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహించాలని తెలంగాణ ఎరుకల ప్రజా సమితి నాయకులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ ఎరుకల ప్రజా సమితి జిల్లా అధ్యక్షుడు మానుపాటి రవి మాట్లాడుతూ, ఎరుకల సమాజ సంక్షేమం, విద్య, ఉపాధి, ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు మానుపాటి సీను, రెవెల్లి తిరుపతి, జిల్లా ఉపాధ్యక్షు లు అల్లెపు సదాశివ, రెవెల్లి శీనయ్య, లోకిని సమ్మయ్య, ముఖ్య కార్యకర్తలు సీను, సంపత్, శ్రీకాంత్, కళ్యాణ్, ప్రభాకర్, శివాజీ, శ్రీనాథ్, అంజి, సాయివర్ధన్ కుమార్‌తో పాటు ఎరుకల కులస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కడియం ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారు

- కేసీఆర్‌పై విష ప్రచారం మానుకోవాలి
- అభివృద్ధిపై బహిరంగ చర్చకు సిద్ధం
- మాజీ ఉప ముఖ్యమంత్రి తాటికొండ రాజయ్య



ప్రజానావ, స్టేషన్ ఘనాపూర్: స్టేషన్ ఘనాపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి రెండు నాలుకల ధోరణితో ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని మాజీ ఉప ముఖ్యమంత్రి, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య తీవ్రస్థాయిలో విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న ప్రచారం పూర్తిగా అసత్యమని, ఎన్‌డీఎస్ఏ నివేదిక ఆ ప్రచారాన్ని బట్టబయలు చేసిందని అన్నారు. స్టేషన్ ఘనాపూర్‌లోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాజకీయ కక్షతోనే కాంగ్రెస్ ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టును విమర్శిస్తోందని ఆరోపించారు. మేడిగడ్డ బ్యారేజ్‌ను మాత్రమే చూపిస్తూ మొత్తం కాళేశ్వరం ప్రాజెక్టును అపఖ్యాతిపాలు చేసే ప్రయత్నం జరుగుతోందని, మేడిగడ్డ అన్ని సాంకేతిక, పరిపాలనా అనుమతులతో నిర్మించిన బ్యారేజ్ అని పేర్కొన్నారు. కాళేశ్వరం అంటే ఒక్క మేడిగడ్డ మాత్రమే కాదని, 16 రిజర్వాయర్లు, పంప్‌హౌస్‌లు, కాలువలు, ఎత్తిపోతల వ్యవస్థలతో కూడిన దేశంలోని అతిపెద్ద సాగునీటి ప్రాజెక్టుల్లో ఒకటని వివరించారు. తెలంగాణకు హక్కుగా రావాల్సిన గోదావరి జలాలను వినియోగించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని, ఇప్పటికే 105 టీఎంసీలకు పైగా నీటిని ఆంధ్ర ప్రదేశ్‌కు వెళ్లనిచ్చిందని ఆరోపించారు. రైతులకు సాగునీరు అందించాల్సిన ప్రభుత్వం రాజకీయ ఆరోపణలకే పరిమితమైందని విమర్శించారు. స్టేషన్ ఘనాపూర్ నియోజకవర్గంలో రైతుల పరిస్థితి దారుణంగా మారిందని పేర్కొంటూ, దేవాదుల ఎత్తిపోతల పథకం, ఉప్పుగల్–పాలకుర్తి కాలువ, లిఫ్ట్ ఇరిగేషన్ పనులను పూర్తి చేయడంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి పూర్తిగా విఫలమయ్యారని ఆరోపించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో దేవాదుల ప్రాజెక్టు ద్వారా 1.53 లక్షల ఎకరాలకు సాగునీరు అందించామని, ఏడు రిజర్వాయర్ల నిర్మాణంతో నియోజకవర్గాన్ని సస్యశ్యామలం చేశామని గుర్తు చేశారు. తాను ప్రజాప్రతినిధిగా ఉన్న సమయంలో చేపట్టిన అభివృద్ధి పనులపై ఎక్కడైనా, ఎప్పుడైనా బహిరంగ చర్చకు సిద్ధమని రాజయ్య ప్రకటించారు. కడియం శ్రీహరికీ ధైర్యం ఉంటే ప్రజల సమక్షంలో అభివృద్ధిపై చర్చకు రావాలని సవాల్ విసిరారు. అలాగే నైతిక విలువలు ఉంటే బీఆర్ఎస్ సభ్యత్వానికి, ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీ గుర్తుపై మళ్లీ ఎన్నికల్లో పోటీ చేసి గెలిచి రావాలని సవాల్ చేశారు. కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావు సహకారంతోనే కడియం శ్రీహరి రాజకీయంగా ఎదిగారని, ఆ విషయాన్ని మరవొద్దని అన్నారు. రాజకీయ విభేదాలు సహజమేనని, అయితే వ్యక్తిగత విమర్శలు, నిరాధార ఆరోపణలు చేయడం సరికాదని సూచించారు. కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావుపై మరోసారి వ్యక్తిగత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదని హెచ్చరిస్తూ, రాజకీయ విమర్శలు విధానాలకే పరిమితం కావాలని అన్నారు. ఈ మీడియా సమావేశంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మాచర్ల గణేష్, మున్సిపాలిటీ కన్వీనర్ కనకం గణేష్, కౌన్సిలర్ పొన్న రాజేష్, సోషల్ మీడియా ఇన్‌చార్జ్ గట్టు కృష్ణసాయి, సీనియర్ నాయకులు చల్లా చందర్‌రెడ్డి, కర్ర సోమిరెడ్డి, గుర్రం చిట్టిబాబు, బత్తుల రాజన్‌బాబు, నాగపురి పావని, మరేడుపాక రామాదేవి, గాదె రాజు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర మంత్రి రిజైన్ చేస్తే సరిపోదు

- భవిష్యత్‌లో పేపర్ లీకేజీలు జరగకుండా సంస్కరణలు తేవాలి
- కంటితుడుపు చర్యలు కాదు విద్యార్థులకు నిజమైన న్యాయం జరగాలి
- విద్యార్థులపై దమనకాండకు దిగిన పోలీసులపై చర్యలు తీసుకోవాలి
- తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత



ప్రజానావ, హైదరాబాద్ : నీట్ పేపర్ లీకేజీకి బాధ్యత వహిస్తూ ఎట్టకేలకు కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రదాన్ రాజీనామా చేయటంపై తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత స్పందించారు. విద్యార్థుల ప్రొటెస్ట్ కారణంగానే కేంద్రమంత్రి రాజీనామా చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. కేవలం కేంద్ర మంత్రి రిజైన్ చేస్తే సరిపోదని కవిత ఎక్స్ లో పోస్ట్ చేశారు. పేపర్ లీకేజీ సంక్షోభాలకు ఇది ఎంత మాత్రం పరిష్కారం కాదన్నారు. కేవలం బీజేపీకి జరిగిన డ్యామేజ్ కంట్రోల్ చేసుకునేందుకే కేంద్ర మంత్రి తో రాజీనామా చేయించారని చెప్పారు. విద్యార్థులకు నిజంగా న్యాయం జరగాలంటే మొత్తం వ్యవస్థను ప్రక్షాళన చేయాల్సిన అవసరం ఉందన్నారు. వ్యవస్థాగత సంస్కరణల ద్వారానే సమస్య పరిష్కారమవుతుందన్నారు. యూపీఎస్సీ తరహాలోనే ఎన్టీఏకు కూడా చట్టబద్ధమైన స్వతంత్రత ఇవ్వాలన్నారు. భవిష్యత్‌లో పేపర్ లీకేజీలను అరికట్టేందుకు అత్యంత కఠినమైన చట్టాలను తీసుకురావాలని కవిత కోరారు. నీట్ ప్రశ్నాపత్రం లీకేజీ కారణంగా తీవ్ర మనస్తాపానికి గురై ఆత్మహత్యలు చేసుకున్న విద్యార్థుల కుటుంబాలకు కోటి రూపాయల పరిహారం ఇవ్వాలన్నారు. వీటన్నింటికి తోడు ఈనెల 20న విద్యార్థులపై పాశవికంగా పోలీసులు జరిపిన దమనకాండపై కచ్చితంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లాఠీఛార్జ్ కు కారణమైన పోలీసులపై కఠిన చర్యలు తీసుకోవాల్సిందేనన్నారు. అప్పుడు మాత్రమే విద్యార్థులకు జరిగిన అన్యాయానికి న్యాయం జరుగుతుందని చెప్పారు. కేవలం కేంద్రమంత్రితో రాజీనామా చేయించి కంటితుడుపు చర్యలు చేపడతామంటే ఊరుకునేది లేదని కవిత హెచ్చరించారు.

## వర్షాలు సమృద్ధిగా కురిసి రైతుల పంటలు బాగా పండాలి

- రాష్ట్ర ప్రజల సుఖశాంతి, సంక్షేమం కోసం కొండగట్టు ఆంజనేయస్వామికి ప్రత్యేక పూజలు



ప్రజానావ, జగిత్యాల: తెలంగాణ రాష్ట్రంలో సమృద్ధిగా వర్షాలు కురిసి రైతులు సాగు చేసిన పంటలు సమృద్ధిగా పండాలని, రాష్ట్ర ప్రజలు సుఖశాంతులు, సుభిక్షంతో జీవించాలని ఆకాంక్షిస్తూ తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య కొండగట్టు శ్రీ ఆంజనేయస్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. జిల్లా పర్యటనలో భాగంగా కొండగట్టు హరిత హోటల్‌కు చేరుకున్న ఆయనకు జిల్లా అదనపు కలెక్టర్ బి.ఎస్.లత పూల మొక్క అందజేసి స్వాగతం పలికారు. అనంతరం పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించిన చైర్మన్ కొండగట్టు శ్రీ ఆంజనేయస్వామి ఆలయానికి చేరుకోగా ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో, వేదమంత్రోచ్చారణల మధ్య ఘనంగా స్వాగతం పలికి ఆశీర్వచనం అందించారు. అనంతరం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా బక్కి వెంకటయ్య మాట్లాడుతూ కొండగట్టు శ్రీ ఆంజనేయస్వామిని దర్శించుకోవడం తన అదృష్టంగా భావిస్తున్నా న్నారు. తెలంగాణలో సమృద్ధిగా వర్షాలు కురిసి రైతులు పండించిన పంటలు బాగా పండాలని, రాష్ట్ర ప్రజలు సుఖసంతోషాలతో జీవించాలని స్వామివారిని ప్రార్థించినట్లు తెలిపారు. ప్రతి సంవత్సరం వేలాది మంది భక్తులు దీక్షలు చేపట్టి కొండగట్టు ఆంజనేయస్వామిని దర్శించుకోవడం ఈ పుణ్యక్షేత్ర ప్రత్యేకత అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ బి.ఎస్.లత, డీఎస్పీ రాములు, ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యులు ప్రవీణ్, నీలాదేవి, రాంబాబు, శంకర్, ఎస్సీ వెల్ఫేర్ అధికారి రాజకుమార్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ కిషోర్, డీపీఆర్వో వి.శ్రీధర్, తహసీల్దార్, ఈఓ అంజనారెడ్డి, స్థానిక ప్రజాప్రతినిధులు, ఆలయ అధికారులు, జిల్లా అధికారులు, పోలీసు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## క్రమశిక్షణ, నిబద్ధతతో ప్రజల మన్నలను పొందేలా పని చేయాలి

- విధులలో నిర్లక్ష్యం వహిస్తే శాఖాపరమైన చర్యలు తప్పవు
- వీక్లీ పరేడ్‌లో జిల్లా ఎస్పీ మహేష్ బీ.గితే



ప్రజానావ, సిరిసిల్ల : క్రమశిక్షణ, నిబద్ధతతో ప్రజల మన్ననలను పొందేలా ప్రతి పోలీస్ అధికారి, సిబ్బంది పని చేయాలని జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే తెలిపారు. శనివారం జిల్లా పోలీస్ కార్యాలయ అవరణలోని పరేడ్ మైదానంలో జిల్లా ఆర్మ్డ్ రిజర్వ్, సివిల్, హోమ్ గార్డ్ సిబ్బందికి నిర్వహించిన వీక్లీ పరేడ్ కి జిల్లా ఎస్పీ హాజరై గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం సిబ్బంది ప్రదర్శించిన ఆర్మ్స్ డ్రిల్, ఫుట్ డ్రిల్, లాఠీ డ్రిల్, ట్రాఫిక్ డ్రిల్ ప్రదర్శనని పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.... ప్రతి ఒక్కరూ ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని, ప్రతిరోజు కనీసం అరగంట నడక చేయడం, బయట ఆహారాన్ని వీలైనంత వరకు నివారించడం, క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని ఎస్పీ సూచించారు. వీక్లీ పరేడ్ వల్ల సిబ్బందికి క్రమశిక్షణ, యూనిటీగా ఉండడం, ఫిజికల్ ఫిట్నెస్ కి ఉపయోగ పడుతుందన్నారు. క్రమశిక్షణతో డ్యూటీలు నిర్వర్తించి ప్రజల మన్ననలు పొందేలాగా పనిచేస్తూ పోలీస్ శాఖకి, జిల్లాకి మంచి పేరు తెచ్చేలాగా పని చేయాలని అన్నారు.ఈ పరేడ్ లో అదనపు ఎస్పీ చంద్రయ్య, ఆర్ఐ లు మధుకర్, సురేష్, రమేష్, ఆర్ఎస్ఐ లు రాజు, శ్రవణ్ యాదవ్, దిలీప్, సాయి కిరణ్, ఆర్మ్డ్ సిబ్బంది, సివిల్ సిబ్బంది, హోమ్ గార్డ్ సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన విద్య, మెరుగైన సౌకర్యాలే లక్ష్యం

### రెసిడెన్షియల్ విద్యాసంస్థలను పరిశీలించిన కలెక్టర్ అనురాగ్ జయంతి

ప్రజానావ, యాదాద్రి భువనగిరి: విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు పోషకాహారం, మెరుగైన వసతులు, క్రీడా సౌకర్యాలు కల్పించడమే జిల్లా యంత్రాంగం లక్ష్యమని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి తెలిపారు. జిల్లాలోని బీబీనగర్ మండలంలోని మహాత్మా జ్యోతిబా పూలే రెసిడెన్షియల్ స్కూల్, కళాశాలలు, తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలను శనివారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మధ్యాహ్న భోజనం నాణ్యత, పరిశుభ్రతను తనిఖీ చేసి సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. విద్యార్థులకు అవసరమైన క్రీడా పరికరాలు అందించడంతో పాటు జేఈఈ, నీట్ వంటి పోటీ పరీక్షలకు అవసరమైన పుస్తకాలు, శిక్షణ సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్యామ్ సుందర్ తదితరులు పాల్గొన్నారు.

## చెన్నూరులో షీ టీమ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన

### ట్రాఫిక్ నిబంధనల పట్ల ప్రతీ ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి

ప్రజానావ, మంచిర్యాల : మంచిర్యాల జిల్లా షీ టీమ్ ఎస్.ఐ. ఉషారాణి ఆదేశాల మేరకు, విద్యార్థుల భద్రతను పెంపొందించే లక్ష్యంతో శనివారం చెన్నూరులోని మహాత్మా జ్యోతిబాపూలే తెలంగాణ వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల పాఠశాల (బాలురు) లో జిల్లా షీ టీమ్ ఆధ్వర్యంలో ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా షీ టీమ్ సిబ్బంది మాట్లాడుతూ... సమాజంలో షీ టీమ్స్ పనిచేస్తున్న తీరు, వాటి ముఖ్య ఉద్దేశాలను విద్యార్థులకు వివరంగా తెలియజేశారు. సమాజానికి పెద్ద సవాలుగా మారిన సైబర్ నేరాలు, డ్రగ్స్ వల్ల కలిగే నష్టాలు, ట్రాఫిక్ నిబంధనల పట్ల ప్రతీ ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని సూచించారు. అత్యవసర సహాయం కోసం ఏదైనా ఆపద లేదా సమస్య ఎదురైనప్పుడు వెంటనే డయల్ 100 కి గానీ, రామగుండం షీ టీమ్ వాట్సాప్ నంబర్: 6303923700, లేదా మంచిర్యాల షీ టీమ్ నంబర్: 8712659385ను సంప్రదించాలని, ఈ నంబర్లను ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో షీ టీమ్ సిబ్బంది, పాఠశాల ఉపాధ్యాయులు, పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.




## పాఠశాలకు ప్రహరీ గోడ నిర్మించాలి

### బీఎస్‌సీ వనపర్తి జిల్లా అధ్యక్షుడు మిద్దె మహేష్

ప్రజానావ ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో: రేవల్లి మండలం బండ రావిపాకుల గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలకు వెంటనే ప్రహరీ గోడ నిర్మించడంతో పాటు ప్లే గ్రౌండ్‌ను సమకూర్చాలని బిఎస్‌పి వనపర్తి జిల్లా అధ్యక్షుడు మిద్దె మహేష్ డిమాండ్ చేశారు. శనివారం ఆయన గ్రామంలోని పాఠశాలను సందర్శించి, విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. అనంతరం క్లాసులు జరుగుతున్న తీరుపై విద్యార్థులతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతూ.. పాఠశాల భవనం నిర్మించి ఏడాదినర గడుస్తున్నా ఇంతవరకు కాంపౌండ్ వాల్ నిర్మించకపోవడం విచారకరమన్నారు. పాఠశాల ముందు భాగాన పొలాలు, గుట్టలు ఉండటంతో గతంలో అనేకసార్లు పాములు వచ్చాయని, ప్రహరీ లేకపోవడంతో విద్యార్థుల భద్రత ప్రశ్నార్థకంగా మారిందని ఆందోళన వ్యక్తం చేశారు. అలాగే ఆట స్థలంలో పెద్ద పెద్ద రాళ్లు ఉండి ఆడుకోవడానికి తీవ్ర ఆటంకంగా మారిందని, స్థానిక ఎమ్మెల్యే మేఘారెడ్డి స్పందించి వెంటనే ప్రహరీ గోడ నిర్మాణంతో పాటు మైదానాన్ని సరిచేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిఎస్‌పి గ్రామ కమిటీ అధ్యక్షుడు పూర్ణం యాదగిరి, నాయకులు హుస్సేన్, సైదులు, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధల మధ్య బీరన్న బోనాల మహోత్సవం

### బోనాల ఊరేగింపులో పాల్గొన్న ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

ప్రజానావ, భూపాలపల్లి: జిల్లా కేంద్రంలో బీరన్న బోనాల మహోత్సవం శనివారం భక్తిశ్రద్ధల మధ్య వైభవంగా జరిగింది. ఈ వేడుకలకు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు ముఖ్య అతిథిగా హాజరై గొల్ల, కురుమ సోదరులు నిర్వహించిన బీరన్న బోనాల ఊరేగింపులో పాల్గొన్నారు. భక్తులతో కలిసి బోనం ఎత్తుకుని కొంతదూరం ర్యాలీగా నడిచి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బీరన్న స్వామి గొల్ల, కురుమల ఆరాధ్య దైవమని పేర్కొన్నారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు బోనాల పండుగ ప్రతీకగా నిలుస్తోందని, ఇలాంటి ఆధ్యాత్మిక, సాంస్కృతిక వేడుకలు సమాజంలో ఐకమత్యాన్ని పెంపొందించడమే కాకుండా యువతకు మన సంప్రదాయాల గొప్పతనాన్ని తెలియజేస్తాయని అన్నారు. రాష్ట్ర ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని బీరన్న స్వామిని ప్రార్థించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు బట్టు కర్ణాకర్, భూపాలపల్లి మున్సిపల్ చైర్మన్ బుర్ర కొమురయ్యగౌడ్, వైస్ చైర్మన్ అంబాల శ్రీనివాస్, ప్రజాప్రతినిధులు, సంఘ నాయకులు, భక్తులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## వేములవాడ రాజన్న ఆలయానికి మరో 99.40 కోట్లు నిధులు మంజూరు

- నిధులు మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసిన అధికారులు
- గత 2023 - 24 బడ్జెట్లో 50 కోట్లు, 2024- 25 బడ్జెట్లో 100 కోట్లు నిధులు విడుదల
- రాజన్న ఆలయ అభివృద్ధికి 249 కోట్లు నిధులు విడుదల
- హర్షం వ్యక్తం చేస్తున్న రాజన్న భక్తులు

ప్రజానావ, వేములవాడ: దక్షిణ కాశీగా పేరుగాంచిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి ఆలయ అభివృద్ధి విస్తరణ పనులు శరవేగంగా జరుగుతున్నాయి.. రాజన్న ఆలయ అభివృద్ధిలో భాగంగా ఇప్పటికే 2023–24 బడ్జెట్లో 50 కోట్లు, 2024–25 బడ్జెట్లో 100 కోట్లు విడుదలవగా శనివారం మరో 99.40 కోట్ల నిధులు విడుదల చేస్తూ అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చొరవతో 150 కోట్లతో సుమారు 45 శాతం పనులు పూర్తికాగా మరో 99 కోట్లు నిధులు విడుదల కావడంతో రాజన్న ఆలయ అభివృద్ధి విస్తరణ పనులు శరవేగంగా జరగనున్నాయి.. కాగా విధులు మంజూరు కి కృషిచేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు కొండా సురేఖ, శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్ లకు రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ధన్యవాదాలు తెలియజేశారు..



## వేములవాడలో ముగిసిన అఖిల భారత వేద, శాస్త్ర, స్మార్త, ఆగమ విద్వత్ సదస్సు

ప్రజానావ, వేములవాడ: రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం ఆధ్వర్యంలో ఐదు రోజుల పాటు నిర్వహించిన శ్రీ పార్వతీ రాజరాజేశ్వర అఖిల భారత వేద–శాస్త్ర–స్మార్త–ఆగమ విద్వత్ సదస్సు, వేద–స్మార్త పరీక్షా మహోత్సవాలు శనివారం ఘనంగా ముగిశాయి. దేశంలోని పలు రాష్ట్రాల నుంచి వచ్చిన వేద పండితులు, విద్యార్థులు పాల్గొని వేద పరీక్షలు, మంత్ర పారాయణాలు, పుష్పార్చనలు, ఆధ్యాత్మిక చర్చల్లో పాల్గొన్నారు. మొత్తం 130 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా, 124 మంది ఉత్తీర్ణత సాధించారు. ముగింపు కార్యక్రమంలో ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ వేద సంస్కృతి పరిరక్షణకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని, వేములవాడలో సుమారు ఐదు ఎకరాల స్థలంలో నూతన వేద, సంస్కృత పాఠశాల భవనాలను నిర్మిస్తామని హామీ ఇచ్చారు. అలాగే, అనువంశిక అర్చకులకు అర్చక నియామకాల్లో ప్రాధాన్యత కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. వేద సంస్కృతి పరిరక్షణ, సనాతన ధర్మ ప్రచారానికి ఈ సదస్సు చారిత్రాత్మక ఘట్టంగా నిలిచిందని నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఈవో రమాదేవి ఆలయ అధికారులు, అర్చకులు, తదితరులు పాల్గొన్నారు.

## నీట్ ప్రశ్నాపత్రాల లీకేజీపై కాంగ్రెస్ కొవ్వొత్తుల ర్యాలీ

### ప్రాణాలు కోల్పోయిన విద్యార్థులకు ఘన నివాళి

ప్రజానావ, సిరిసిల్ల: నీట్ ప్రశ్నపత్రాల లీకేజీ వ్యవహారంలో కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ, ఢిల్లీలో జంతర్‌మంతర్ వద్ద విద్యార్థుల నిరసనలకు సంఘీభావంగా రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శనివారం కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. అంబేద్కర్ చౌక్ నుంచి గాంధీ చౌక్ వరకు కాంగ్రెస్ శ్రేణులు కొవ్వొత్తులతో ర్యాలీ చేపట్టి, నీట్ పరీక్షల నేపథ్యంలో ప్రాణాలు కోల్పోయిన విద్యార్థులకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు సంగీతం శ్రీనివాస్ మాట్లాడుతూ, నీట్ లీకేజీ వ్యవహారంపై సమగ్ర దర్యాప్తు జరిపి దోషులను కఠినంగా శిక్షించాలని, విద్యార్థులకు జరిగిన అన్యాయంపై కాంగ్రెస్ పార్టీ దేశవ్యాప్తంగా చేపట్టిన ఆందోళనలో భాగంగానే ఈ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు.



## జనుంపల్లి రఘుమారెడ్డికి ముందస్తు సన్మానం

ప్రజానావ ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో: వనపర్తి జిల్లా పరిషత్ ఉన్నత బాలుర పాఠశాలలో నిర్వహించిన తెలుగు భాషా పండితుల శిక్షణా కార్యక్రమం శనివారంతో ముగిసింది. ఈ సందర్భంగా అక్టోబరులో పదవీ విరమణ పొందనున్న తెలుగు పండితుడు జనుంపల్లి రఘుమారెడ్డి సార్‌ను ఉపాధ్యాయులు, అధికారులు ఘనంగా సన్మానించారు. కోర్సు డైరెక్టర్ జీహెచ్‌ఎం శివాజీ, విద్యాశాఖ ఏఎంఓ మహానంది, సీఎంఓ ప్రతాప్‌రెడ్డి చేతుల మీదుగా ఆయనను శాలువా, పూలదండతో సత్కరించారు. ఈ సందర్భంగా పండిత సంఘం అధ్యక్షుడు బూరోజు గిరిరాజాచారి మాట్లాడుతూ.. 37 ఏళ్ల పాటు సుదీర్ఘ సేవలు అందించిన రఘుమారెడ్డి సౌమ్యుడు, మృదుస్వభావి, ఆధ్యాత్మిక వేత్త అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో తెలుగు పండితుడు నిరంజనయ్య, ఆర్‌పీలు జయంతిరెడ్డి, రాజారెడ్డి, సుధాకరాచారి, భానుచందర్, నరసింహస్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఏదుల మండల ప్రజలకు తొలి ఏకాదశి శుభాకాంక్షలు

### పందెం సుఖేందర్ రెడ్డి

ప్రజానావ, ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో: తొలి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని ఏదుల మండల ప్రజలందరికీ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పందెం సుఖేందర్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... హిందువులకు తొలి ఏకాదశి ఎంతో పవిత్రమైన రోజని, ఆ శ్రీమహావిష్ణువు అనుగ్రహంతో మండల ప్రజలందరూ సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ప్రతి ఇంట్లో ఆనంద నిలయాలు వెలిగి, రైతన్నలు పంటలతో కళకళలాడాలని ఆయన ప్రార్థించారు.






# కాక్రోచ్ ఉద్యమాన్ని హైజాక్ చేసే యత్నాలు?

చలో పార్లమెంట్ ముట్టడి సందర్భంగా విద్యార్థులపై పోలీసులు అమానుషంగా లాఠీఛార్జ్ నిర్వహించారు. దీంతో చాలా మంది బాలికలకు తీవ్ర గాయాలయ్యాయి. పలువురి పరిస్థితి విషమంగా కూడా మారింది. ఇందుకు సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో విస్తృతంగా వైరల్ అయ్యాయి. దీంతో దేశ వ్యాప్తంగా పెద్ద ఎత్తున విద్యార్థులకు మద్దతు లభించింది. సినీ, క్రికెటర్లు, విపక్ష రాజకీయ నాయకుల నుంచి సంపూర్ణ మద్దతు లభించింది. ఈ క్రమంలో తాజాగా జంతర్‌మంతర్ దగ్గర కిలోఈమీటర్ దూరంలో ఇంటర్నెట్, మొబైల్ సేవలు నిలిచిపోయాయి.

విద్యార్థుల ఉద్యమాన్ని హైజాక్ చేసేందుకు కాంగ్రెస్, ఆప్ పార్టీలు నానా తంటాలు పడుతున్నాయి. తమ కంట్రోల్‌లో తీసుకునేందుకు రాహుల్ నానా యాతన పడుతున్నారు. తానే ముందుండి ఇదంతా నడిపిస్తున్నట్లుగా వ్యవహరించారు. ప్రధాని మోడీ నివాసం ముందు ఆకస్మిక ధర్నాకు దిగడం, రాష్ట్రాల్లో మద్దతుగా కాంగ్రెస్ ఆందోళనలకు దిగడం చూస్తుంటే కాంగ్రెస్ రాజకీయ లబ్ది పొందేందుకు ఎత్తులు వేస్తోందని అర్థం అవుతోంది. అభిజిత్ దీప్కే వెనకాల కాంగ్రెస్ ఉందా లేదా అన్నది తెలియదు. ఒకవేళ ఉంటే విద్యార్థులు వెంటనే కాంగ్రెస్ను పక్కన పెట్టాలి. ఎందుకంటే విద్యార్థుల ఉద్యమం పక్కదారి పట్టే అవకాశం ఉంది. విద్యార్థులు ఉద్యమించడం ద్వారా ఒక్క నీట్ సమస్య కాకుండా అనేక సమస్యలు, ముఖ్యంగా దేశం ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాడే ఛాన్స్ ఉంటుంది. కాంగ్రెస్ను దగ్గరకు రానీయనంతవరకు అభిజిత్ దీప్కే ఉద్యమానికి ఢోకా ఉండదు. ఎందుకంటే నీట్ పేపర్ లీక్ వ్యవ హారంలో కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని సీజేపీ డిమాండ్ చేస్తోంది. యువత కూడా జంతర్ మంతర్ వద్ద జరిగే నిరసనకు రావడంలో నిజాయితీ ఉంది. సోమవారం పార్లమెంట్ మార్చ్ సందర్భంగా పోలీసులు, నిరసనకారులకు మధ్య హింసాత్మక ఘటనలు చోటుచేసుకున్నాయి. ఈ ఘర్షణల్లో రెండు వర్గాలు గాయ పడ్డాయి. ఈ ఉద్యమంలో ప్రధాన ఎజెండా పేపర్ లీకుల నుంచి విషయం తప్పుదారి పడుతున్నట్లు కనిపిస్తోంది. ఉద్యమంలో యువత పాల్గొంటున్నప్పటికీ, వారితో పాటు కొన్ని మత శక్తులు డా ప్రవేశం చాయని స్పష్టంగా తెలుస్తోంది. ముఖ్యంగా జంతర్ మంతర్ వద్ద అసలైన ఎజెండా పక్కకు పోయి రామమందిరం, హిందూ దేవతల్ని తిట్టడం, జర్నలిస్టులపై దాడులు, భారత సైన్యంపై విద్వేష వ్యాఖ్యలు, జిహాద్ నినాదాలు వినిపించడం ఆందోళన కలిగిస్తోంది. కొన్ని శక్తులు ఈ ఉద్యమాన్ని హైజాక్ చేసేందుకు ప్రయత్నిస్తున్నాయి. ఈ క్రమంలో విద్యార్థి ఉద్యమం మత ఉద్యమంగా మారుతుందా అనే అనుమానాలు కలుగుతున్నాయి. మరోవైపు, నిహాంగ్ సిక్కులు కత్తులు, కిర్పాన్లు, ఈటెలతో కనిపించడం మరింత వివాదాస్పదమైం ది. వీటిని ఊపుతూ ప్రదర్శనలు చేయడంపై ప్రజల్లో భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. పలువురు మేధావులు కూడా ఈ పరిస్థితిపై ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సరైన సమన్వయం లేకపోతే ప్రశాంతమైన ఉద్యమం బయటి శక్తుల ప్రయోజనాలకు ఉపయోగిం చే ప్రమాదం ఉందని అభిప్రాయపడుతున్నారు. బుధవారం రాత్రి యూట్యూబర్లపై దాడి, నిరసనకారులు–నిహాంగ్ సిక్కులకు మధ్య ఘర్షణకు సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. పెద్ద సంఖ్యలో ప్రజలు చేరుతుండటం మహిళల భద్రత కు ప్రమాదంగా మారింది. ఒక యువతిపై లైంగిక వేధింపులకు ప్రయత్నిస్తున్న వీడియో బయటకు రావడం మరింత ఆందోళనకు గురిచేసింది. పేపర్ లీక్ అంశాలతో పాటు మతం, ప్రాంతీయ ఉద్యమాలు, రాజకీయ అంశాలు ప్రస్తావనకు వస్తుండటం చూస్తే ఉద్యమం అసలు లక్ష్యం బలహీనపడుతుందా అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. నీట్ ప్రశ్నాపత్రం లీజీ వ్యవహారంపై గత కొద్ది రోజులుగా జంతర్‌మంతర్ దగ్గర విద్యార్థులు ఆందోళనలు కొనసాగిస్తున్నారు. చలో పార్లమెంట్ ముట్టడి సందర్భంగా విద్యార్థులపై పోలీసులు అమానుషంగా లాఠీఛార్జ్ నిర్వహించారు. దీంతో చాలా మంది బాలికలకు తీవ్ర గాయాలయ్యాయి. పలువురి పరిస్థితి విషమంగా కూడా మారింది. ఇందుకు సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో విస్తృతంగా వైరల్ అయ్యాయి. దీంతో దేశ వ్యాప్తంగా పెద్ద ఎత్తున విద్యార్థులకు మద్దతు లభించింది. సినీ, క్రికెటర్లు, విపక్ష రాజకీయ నాయకుల నుంచి సంపూర్ణ మద్దతు లభించింది. ఈ క్రమంలో తాజాగా జంతర్‌మంతర్ దగ్గర కిలోఈమీటర్ దూరంలో ఇంటర్నెట్, మొబైల్ సేవలు నిలిచిపోయాయి. విద్యుత్ సరఫరాకు డా తీవ్ర అంతరాయం ఏర్పడుతుంది. మరోవైపు రాహుల్ గాంధీ ఆధ్వర్యంలో విపక్ష ఎంపీలు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహిం చారు. ఆత్మహత్య చేసుకున్న విద్యార్థులకు సంతాపంగా గాంధీ స్మృతి వనం దగ్గర నివాళులర్పించారు. విద్యార్థులకు ఇండియా టమి అండగా ఉంటుందని రాహుల్ గాంధీ ప్రకటించారు. ఇదంతా డా కాంగ్రెస్ ఉద్యమాన్ని తన గుప్పిట్లోకి తీసుకుని పోయే యత్నంగా గోచరిస్తున్నది. గత రెండు నెలలుగా పెద్దగా పట్టించుకోని కాంగ్రెస్ అకస్మాత్తుగా ఇప్పుడు ముందువరసలోకి రావడానికి యత్నిస్తోంది. బిజెపి డా ఇంతకాలం తాత్సారం చేస్తూ వచ్చింది. పరీక్షల్లో అక్రమాల ఆరోపణలు, పేపర్ లీక్ వివాదం నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం కీలక పరిపాలనా మార్పులు చేపట్టింది. ఉన్నత విద్యాశాఖ కార్యదర్శిగా ఉన్న వినీత్ జోషిని ఆ పదవి నుంచి తప్పిస్తూ, ఆయన స్థానంలో నరేశ్ పాల్ గంగ్వార్ ను నియమిం చింది. ఈ మేరకు గురువారం అర్ధరాత్రి ంద్ర ప్రభుత్వం అధికారిక నోటిఫి షన్ విడుదల చేసింది. రాజస్థాన్ విశ్వవిద్యాలయం నుంచి ఎకనామిక్స్‌లో మాస్టర్స్ డిగ్రీ పొందిన గంగ్వార్, కేంద్రంతో పాటు రాజస్థాన్ ప్రభుత్వం లో కూడా పలు కీలక బాధ్యతలు నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వంలో ప్రిన్సిపల్ సెక్రటరీగా డా సేవలందించారు. కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని, పేపర్ లీక్‌కు బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని సజిపి ప్రధాన డిమాండ్‌గా పెట్టుకుంది. కానీ ంద్రం ఈ డిమాండ్‌ను పక్కన పెట్టింది. ప్రముఖ సామాజిక కార్యకర్త సోనం వాంగ్‌చుక్ ఈ నిరసనలో పాల్గొని నిరవధిక నిరాహార దీక్ష ప్రారంభించారు. దీంతో ఉద్యమం మరింత ఉధృతమైంది. జూలై 20న 'చలో పార్లమెంట్' కార్యక్రమానికి పిలుపునివ్వగా, నిరసనకారులు, ఢిల్లీ పోలీసుల మధ్య ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఈ పరిణామాల అనంతరం ంద్ర ప్రభుత్వం పలుమార్లు సిజిపి ప్రతినిధులను చర్చలకు ఆహ్వానించింది.

కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని, పేపర్ లీక్‌కు బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని సజిపి ప్రధాన డిమాండ్‌గా పెట్టుకుంది. కానీ కేంద్రం ఈ డిమాండ్‌ను పక్కన పెట్టింది. ప్రముఖ సామాజిక కార్యకర్త సోనం వాంగ్‌చుక్ ఈ నిరసనలో పాల్గొని నిరవధిక నిరాహార దీక్ష ప్రారంభించారు. దీంతో ఉద్యమం మరింత ఉధృతమైంది. జూలై 20న 'చలో పార్లమెంట్' కార్యక్రమానికి పిలుపునివ్వగా, నిరసనకారులు, ఢిల్లీ పోలీసుల మధ్య ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి.

EDITORIAL

# వెయ్యి ఎకరాలకు పట్టు సాగు విస్తరణ లక్ష్యం

- రైతులకు అధిక ఆదాయం..
- ప్రభుత్వ సేవల్లో నాణ్యతపై కలెక్టర్ దివాకర టీఎస్ ప్రత్యేక దృష్టి



**ప్రజానావ, ఖమ్మం:** ఖమ్మం జిల్లాలో పట్టు సాగు విస్తీర్ణాన్ని ప్రస్తుతం ఉన్న 150 ఎకరాల నుంచి వెయ్యి ఎకరాలకు పెంచే లక్ష్యంతో అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ ఆదేశించారు. కలెక్టరేట్‌లో కేంద్ర పట్టు బోర్డు, తెలంగాణ రాష్ట్ర పట్టు పరిశ్రమ శాఖ సంయుక్తంగా నిర్వహించిన నా పట్టు–నా అభిమానం 2.0 జిల్లా స్థాయి భాగస్వామ్యుల సమావేశంలో పాల్గొన్న ఆయన, రైతులతో ముఖాముఖి మాట్లాడి సాగు విస్తీర్ణం, పెట్టుబడి, నీటి వినియోగం, ఆదాయంపై వివరాలు తెలుసుకున్నారు. పట్టు సాగులో నీటి వినియోగం, ప్రమాదం తక్కువగా ఉండగా ఆదాయం అధికంగా ఉంటుందని పేర్కొంటూ, కేంద్ర పట్టు బోర్డు అభివృద్ధి చేసిన ఆధునిక సాంకేతికతలను రైతులు స్వీకరించాలని సూచించారు. జిల్లాకు పట్టు క్లస్టర్ హోదా వచ్చేలా కృషి చేయాలని, రైతులు సమూహాలుగా సాగు చేపడితే మార్కెటింగ్‌లో మరింత లాభాలు పొందే అవకాశముందని తెలిపారు. పట్టు సాగుకు సబ్సిడీ పెంపుపై ప్రభుత్వానికి నివేదిక పంపిస్తామని వెల్లడించారు. రైతుల ఆదాయాన్ని పెంచడం, నాణ్యమైన పట్టు ఉత్పత్తిని ప్రోత్సహించడమే కార్యక్రమం లక్ష్యమని కేంద్ర పట్టు బోర్డు సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ జి.సుబ్రహ్మణ్యం తెలిపారు. సమావేశంలో పట్టు పరిశ్రమ శాఖ సంయుక్త సంచాలకురాలు అనసూయ, శాస్త్రవేత్తలు డాక్టర్ తిరుపమ్ రెడ్డి, డాక్టర్ గుండి రాఘవేందర్, హార్టికల్చర్ అధికారిణి అనిత శ్రీ, రైతు ప్రతినిధులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రుల్లో నాణ్యమైన వైద్య సేవలు అందాలి

రఘునాథపాలెం మండలంలోని మంచుకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేసి వైద్య సేవలపై సమీక్ష నిర్వహించారు. మెడికల్ వార్డులు, సిబ్బంది హాజరు, మందుల నిల్వలు, ల్యాబ్ సేవలు, పారిశుద్ధ్య పరిస్థితులను పరిశీలించి రోగులతో మాట్లాడి అందుతున్న సేవలపై వివరాలు తెలుసుకున్నారు. ల్యాబ్ పరీక్షల నివేదికలు సకాలంలో అందించి రోగులకు వెంటనే చికిత్స అందేలా చూడాలని, నిర్లక్ష్యాన్ని సహించబోమని హెచ్చరించారు. అత్యవసర, సాధారణ మందులు తగినంత నిల్వ ఉంచాలని, మందుల కొరతతో ఏ రోగి ఇబ్బంది పడకూడదని స్పష్టం చేశారు. ప్రభుత్వ ఆసుపత్రులను ప్రజలు నమ్మకంగా ఆశ్రయించే వైద్య కేంద్రాలుగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ఈ తనిఖీలో తహసీల్దారు శ్వేత, ఎంపీడీవో అశోక్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు వేగవంతం చేయాలి

రఘునాథపాలెం మండలం ఈర్లపూడి గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇళ్లను కలెక్టర్ పరిశీలించి లబ్ధిదారులతో మాట్లాడారు. ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సహాయాన్ని వినియోగించుకుని గృహ నిర్మాణాలను త్వరగా పూర్తి చేసుకోవాలని సూచించారు. గ్రామంలో తొలి విడత కింద మంజూరైన 160 ఇళ్లలో 98 పూర్తయ్యాయని, మిగిలిన 62 ఇళ్లు వివిధ దశల్లో ఉన్నాయని తెలిపారు. నిర్మాణ దశకు అనుగుణంగా ప్రతి సోమవారం నిధులను నేరుగా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తున్నామని, పునాది స్థాయికి కూడా చేరని లబ్ధిదారులకు మహిళా సంఘాల ద్వారా రుణాలు అందించామని చెప్పారు. గృహ నిర్మాణాల్లో జాప్యం లేకుండా రెవెన్యూ, గ్రామపంచాయతీ, హౌసింగ్ శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ పీడీ భూక్యా శ్రీనివాస్, ఈఈ జగ్గారావు, తహసీల్దారు శ్వేత, ఎంపీడీవో అశోక్, సర్పంచ్ గీతా దేవ్‌సింగ్ పాల్గొన్నారు.

## ఉన్నతాధికారులతో మర్యాదపూర్వక భేటీ

జిల్లా కలెక్టరేట్‌ను సందర్శించిన రైతు డిస్కం, రెడ్‌కో వైస్ చైర్మన్ అండ్ ఎండీ ముషారఫ్ ఫారూఖి, టీజీఎన్‌పీడీసీఎల్ మేనేజింగ్ డైరెక్టర్ కర్నాటి వరుణ్‌రెడ్డికి కలెక్టర్ దివాకర టీఎస్ పూల మొక్కలు అందించి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జిల్లాలో నిరంతరాయ విద్యుత్ సరఫరా, విద్యుత్ మౌలిక సదుపాయాల బలోపేతం, వినియోగదారులకు మెరుగైన సేవలపై చర్చించారు. జిల్లా అభివృద్ధికి విద్యుత్ శాఖ అందిస్తున్న సహకారాన్ని కలెక్టర్ అభినందించగా, విద్యుత్ పంపిణీ వ్యవస్థను మరింత పటిష్టం చేసి వినియోగదారుల సమస్యలను వేగంగా పరిష్కరించేందుకు కట్టుబడి ఉన్నామని టీజీఎన్‌పీడీసీఎల్ అధికారులు తెలిపారు.



# ఆయుధ నైపుణ్యంతోనే ప్రజలకు భద్రత

- జిల్లా ఎస్పీ సునితారెడ్డి

**ప్రజానావ ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో:** ప్రజల ప్రాణాలు, ఆస్తుల రక్షణకు పోలీసులకు ఆయుధాల వినియోగంపై పూర్తి నైపుణ్యం ఉండాలని వనపర్తి జిల్లా ఎస్పీ సునితారెడ్డి అన్నారు. శనివారం ఎర్రవల్లిలోని 10వ బెటాలియన్‌లో వనపర్తి జిల్లా పోలీసులకు నిర్వహించిన రెండు రోజుల వార్షిక ఫైరింగ్ శిక్షణ ముగిసింది. ఈ కార్యక్రమంలో ఎస్పీ స్వయంగా పాల్గొని అధికారులతో కలిసి ఫైరింగ్ చేసి తమ నైపుణ్యాన్ని పరీక్షించుకున్నారు. ఫైరింగ్‌లో ప్రతిభ చూపిన సిబ్బందిని అభినందించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. పోలీసులు శారీరక దృఢత్వం, వృత్తిపరమైన క్రమశిక్షణతో పనిచేసి శాఖ ప్రతిష్ఠను పెంచాలని పిలుపునిచ్చారు. చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ, రోజూ వ్యాయామం, క్రమం తప్పకుండా హెల్త్ చెకప్‌లు చేయించుకోవాలని సూచించారు. ఏవైనా సమస్యలు ఉంటే అధికారుల దృష్టికి తెస్తే పరిష్కరిస్తామని భరోసానిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ అదనపు ఎస్పీ వీరారెడ్డి, ఆర్ఐ అప్పలనాయుడు, ఆర్ఎస్సై వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# గురుకులాల్లో మెస్ కమిటీల పర్యవేక్షణలోనే సరుకుల పంపిణీ

- ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ పనులు వేగవంతం చేయాలి
- నాణ్యతలో రాజీ వద్దు: కలెక్టర్ హైమావతి



**ప్రజానావ, సిద్దిపేట:** జిల్లాలోని అన్ని గురుకుల విద్యాసంస్థల్లో విద్యార్థులతో మెస్ కమిటీలను ఏర్పాటు చేసి, వారి సమక్షంలోనే వంట సరుకులను పంపిణీ చేయాలని జిల్లా కలెక్టర్ కె. హైమావతి ఆదేశించారు. అలాగే కోహెడ మండలంలోని తంగళ్లపల్లి వద్ద రూ.200 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ కాంప్లెక్స్ పనులను నాణ్యత ప్రమాణాలతో నిర్ణీత గడువులో పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. కోహెడ మండలంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాల, జూనియర్ కళాశాలను ఆకస్మికంగా సందర్శించిన కలెక్టర్ మధ్యాహ్న భోజన ఏర్పాట్లను పరిశీలించారు. అన్నం, క్యాబేజీ కూర, పప్పు, రసం, పెరుగు నాణ్యతను తనిఖీ చేసి, భోజనం రుచి, నాణ్యతపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. కామన్ డైట్ మెనూను తప్పనిసరిగా అమలు చేయడంతో పాటు ప్రతి వంటకం విద్యార్థులకు రుచికరంగా, పోషకవిలువలతో ఉండేలా తయారు చేయాలని సూచించారు. స్టాక్ రిజిస్టర్‌ను పరిశీలించిన కలెక్టర్ సరుకుల వివరాలను నమోదు చేయకపోవడంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మెస్ కమిటీ సమక్షంలోనే వంట సిబ్బందికి సరుకులు అందజేయాలని, జూనియర్ అసిస్టెంట్, ఉపాధ్యాయులు, వంట సిబ్బంది ఇష్టానుసారంగా వ్యవహరిస్తే సహించబోమని హెచ్చరించారు. ప్రతి రోజు టిఫిన్, మధ్యాహ్న భోజనం, స్నాక్స్, రాత్రి భోజనానికి అందించే సరుకులను కొలతల ప్రకారం పంపిణీ చేసి అనంతరం రికార్డుల్లో నమోదు చేయాలని స్పష్టం చేశారు. ఈ వ్యవహారంపై విచారణ చేపట్టాలని జిల్లా సంక్షేమ అధికారిని ఫోన్‌లో ఆదేశించారు. అనంతరం తంగళ్లపల్లి గ్రామ శివారు లో 23 ఎకరాల్లో రూ.200 కోట్లతో నిర్మిస్తున్న ఇంటిగ్రే టెడ్ రెసిడెన్షియల్ స్కూల్ కాంప్లెక్స్ పనులను పరిశీలించారు. రాష్ట్రంలో నిర్మాణ పురోగతిలో సిద్దిపేట జిల్లా ఖమ్మం జిల్లాతో సమానంగా ముందంజలో ఉందని పేర్కొన్న కలెక్టర్, ఇది రాష్ట్రంలోనే అతిపెద్ద విద్యాసంస్థల్లో ఒకటిగా రూపుదిద్దుకుంటున్నందున నాణ్యతలో ఎలాంటి రాజీ పడకుండా నిర్ణీత గడువులో పనులు పూర్తి చేయాలని ఈడబ్ల్యూఐడీసీ ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. ఆధునిక మై–వన్ టెక్నాలజీతో ఇటుకలు ఉపయోగించకుండా నిర్మాణ పనులు చేపడుతున్నట్లు అధికారులు వివరించగా, కొండల నడుమ పచ్చని ప్రకృతి వాతావరణంలో నిర్మితమవుతున్న ఈ విద్యాసంస్థ రాష్ట్రానికే ఆదర్శంగా నిలుస్తుందని కలెక్టర్ హైమావతి అభిప్రాయపడ్డారు.

# మహిళలకు భరోసా.. భద్రతకు 'పోలీస్ అక్క'

- విద్యార్థినుల్లో భద్రతా భావం పెంపొందించడమే లక్ష్యం
- మహిళా పోలీసులకు ఎస్పీ రోహిత్‌రాజు దిశానిర్దేశం




**ప్రజానావ, భద్రాద్రి కొత్తగూడెం:** జిల్లాలో ప్రతిష్ఠాత్మకంగా అమలు చేయనున్న 'పోలీస్ అక్క' కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించి మహిళలు, విద్యార్థినుల భద్రతను మరింత బలోపేతం చేయాలని జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు మహిళా పోలీసు సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమం అమలుపై మహిళా పోలీసు సిబ్బందితో నిర్వహించిన ప్రత్యేక అవగాహన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ప్రతి పోలీస్‌స్టేషన్ పరిధిలో 'పోలీస్ అక్క'గా నియమితులైన మహిళా కానిస్టేబుళ్లు తమ పరిధిలోని పాఠశాలలు, కళాశాలలు తదితర విద్యాసంస్థలను క్రమం తప్పకుండా సందర్శించాలని ఆదేశించారు. విద్యార్థులతో స్నేహపూర్వకంగా మెలుగుతూ వారి సమస్యలు, సందేహాలు తెలుసుకుని, విద్యార్థినులకు ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా వెంటనే స్పందించి అవసరమైన మార్గదర్శకత్వం, సహాయ సహకారాలు అందించాలని సూచించారు. 'పోలీస్ అక్క' కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో భద్రతా భావాన్ని పెంపొందించడంతో పాటు మహిళల భద్రతపై విస్తృత అవగాహన కల్పించడమే ప్రధాన లక్ష్యమని ఎస్పీ తెలిపారు. 'విద్యార్థులకు భరోసా.. భద్రతకు భరోసా' అనే నినాదంతో ఈ కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్తున్నామని పేర్కొన్నారు. పాఠశాల, కళాశాల దశ నుంచే విద్యార్థినుల్లో పోలీసు వ్యవస్థపై నమ్మకం, ధైర్యాన్ని పెంపొందించడం ఎంతో ముఖ్యమని అన్నారు. జిల్లాలో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని, మహిళా కానిస్టేబుళ్లు బాధ్యతాయుతంగా వ్యవహరిస్తూ విద్యార్థులకు ఎల్లప్పుడూ అండగా నిలవాలని ఎస్పీ రోహిత్‌రాజు పిలుపునిచ్చారు.

# వరి వద్దు.. ప్రత్యామ్నాయమే ముద్దు!

**రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి, కలెక్టర్ ఆదర్శ్ సురభి**

**ప్రజానావ, ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో:** ఎల్‌నినో, తక్కువ వర్షపాతం దృష్ట్యా రైతులు వరికి బదులు తక్కువ నీటితో పండే ప్రత్యామ్నాయ పంటలను ఎంచుకోవాలని రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల్ల చిన్నారెడ్డి, కలెక్టర్ ఆదర్శ్ సురభి సూచించారు. శనివారం జయన్న తిరుమలాపూర్ గ్రామంలో జరిగిన అవగాహన సభలో పాల్గొని నీటి లభ్యతను బట్టి కందులు, పప్పుధాన్యాలు, కూరగాయల సాగుపై దృష్టి పెట్టాలన్నారు. పంట మార్పిడి ద్వారా స్థిరమైన ఆదాయం పొందవచ్చని, భూసార పరీక్షలు చేయించి ఎరువుల వాడకం తగ్గించాలని కోరారు. నీటి వృథాను అరికట్టేందుకు బిందు, తుంపర సేద్యం పద్ధతులు పాటించాలని పిలుపునిచ్చారు.



# కష్టపడే కార్యకర్తలకే పార్టీలో సముచిత గుర్తింపు

**కేంద్ర పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి: ఎంపీ రఘునందన్‌రావు**

**ప్రజానావ, సిద్దిపేట:** భారతీయ జనతా పార్టీలో అంకితభావంతో పనిచేసే ప్రతి కార్యకర్తకు సముచిత గుర్తింపుతో పాటు తగిన అవకాశాలు లభిస్తాయని మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్‌రావు అన్నారు. ఇటీవల ప్రకటించిన బీజేపీ సిద్దిపేట జిల్లా నూతన కమిటీ సభ్యులు జిల్లా అధ్యక్షుడు బైరి శంకర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ఎంపీని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులను అభినందించిన రఘునందన్‌రావు, పార్టీ కోసం నిబద్ధతతో, కష్టపడి పనిచేసే కార్యకర్తలే భవిష్యత్తులో నాయకులుగా ఎదుగుతారని పేర్కొన్నారు. గ్రామస్థాయి నుంచి పార్టీని మరింత బలోపేతం చేసేందుకు నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శులు విభీషణ్‌రెడ్డి, ఖమ్మం వెంకటేశం, నత్తి మల్లేశం, జిల్లా ఉపాధ్యక్షులు తొడుపునూరి వెంకటేశం, సుభాష్‌రెడ్డి, కొత్తపల్లి వేణుగోపాల్, బాల్‌రెడ్డి, భాగ్యలక్ష్మి, కుమార్‌గౌడ్, జిల్లా కార్యదర్శులు యాదమల్లు, బాబు, వెంకట్‌గౌడ్, సురేష్, ఆఫీస్ సెక్రటరీ గుండ్ల జనార్ధన్, మీడియా కన్వీనర్ గోనె మార్కండేయులు, సోషల్ మీడియా ఇన్‌చార్జి శశిధర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

- డ్యూటీలో నిర్లక్ష్యం సహించం ఉదయం 9 గంటలకే హాజరు కావాలి
- ఓపీలో సీనియర్ వైద్యులు తప్పనిసరిగా అందుబాటులో ఉండాలి: కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్



**ప్రజానావ, సూర్యాపేట:** ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్యులు, సిబ్బంది క్రమశిక్షణతో విధులు నిర్వహిస్తూ రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్ సూచించారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని శనివారం ఆకస్మికంగా తనిఖీ చేసిన ఆయన, విధులకు ఆలస్యంగా రావడం, నిర్లక్ష్యంగా వ్యవహరించడం సహించబోమని హెచ్చరించారు. ఆసుపత్రి సిబ్బంది ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు విధుల్లో తప్పనిసరిగా అందుబాటులో ఉండాలని, బయోమెట్రిక్ హాజరును ఖచ్చితంగా నమోదు చేయాలని ఆదేశించారు. ఇన్‌టైమ్‌లో పంచ్ చేయకపోయినా, విధి సమయం పూర్తికాకముందే వెళ్లిపోయినా సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ప్రతి ఉద్యోగి డ్రెస్ కోడ్ పాటిస్తూ గుర్తింపు కార్డు ధరించాలని సూచించారు. ఓపీ విభాగాల్లో అసోసియేట్, అసిస్టెంట్ ప్రొఫెసర్లతో పాటు సీనియర్ వైద్యులు తప్పనిసరిగా అందుబాటులో ఉండాలని, జూనియర్ వైద్యులపైనే పూర్తి బాధ్యత మోపకుండా సీనియర్ డాక్టర్లు కూడా రోగులను పరీక్షించాలని ఆదేశించారు. వర్షాకాలంలో డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ వంటి సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున అవసరమైన మందులను ముందుగానే నిల్వ ఉంచాలని, వార్డులను నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. జ్వరం కేసులు, అడ్మిషన్లు, డిశ్చార్జీల వివరాలను ప్రతిరోజూ నవీకరించాలని, మందుల కొరత లేకుండా బఫర్ స్టాక్ సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. ఆసుపత్రిలో మౌలిక సదుపాయాల మెరుగుదలతో పాటు అత్యాధునిక శస్త్రచికిత్సల కోసం లాపరోస్కోపిక్ సెట్లు, అడ్వాన్స్‌డ్ లాపరోస్కోపీ టవర్ల కొనుగోలుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. వీటిని కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (సీఎస్ఆర్) నిధులు లేదా కలెక్టరేట్ గ్రాంట్ల ద్వారా సమకూర్చే అవకాశాన్ని పరిశీలిస్తామని తెలిపారు. ఈ తనిఖీలో డాక్టర్లు జనార్ధన్, అనిత, ఉపేందర్, యశ్వంత్, గీత, సంధ్య, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

Singareni news



## ఏఐటియుసీపై దుష్ప్రచారం మానుకోవాలి

**హెచ్ఎంఎస్ బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్**

**ప్రజానావ, రామగుండం:** సింగరేణిలో ఏఐటియుసీది కొత్త చరిత్ర కాదని, కార్మికుల హక్కుల కోసం త్యాగాలతో నిలిచిన రక్త చరిత్ర అని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసీ) ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లాగౌడ్, కేంద్ర కార్యదర్శి కవ్వంపల్లి స్వామి అన్నారు. ఆర్జీ–1 ఏరియాలోని జీడీకే–1 సీహెచ్‌పీలో నిర్వహించిన గేట్ మీటింగ్ లో వారు మాట్లాడుతూ, సోషల్ మీడియాలో హెచ్ఎంఎస్ యూనియన్ ఏఐటియుసీతో పాటు నాయకులపై అభ్యంతరకర పోస్టులు చేయడం కార్మిక వ్యతిరేక చర్య అని ఆగ్రహం వ్యక్తం చేశారు. గత ఎనభై ఏళ్లుగా ఏఐటియుసీ కార్మిక హక్కుల పరిరక్షణ, సంస్థ అభివృద్ధి కోసం అనేక ఉద్యమాలు, పోరాటాలు నిర్వహించిందని, ఈ క్రమంలో పలువురు నాయకులు సంఘ విద్రోహుల చేతిలో ప్రాణత్యాగం చేశారని గుర్తు చేశారు. అలాంటి చరిత్రను వక్రీకరిస్తూ సోషల్ మీడియాలో అసత్య ప్రచారం చేయడం సరికాదని పేర్కొన్నారు. కార్మికులను తప్పుదోవ పట్టించేలా వ్యవహరిస్తున్న హెచ్ఎంఎస్ యూనియన్ వెంటనే కార్మికులకు బహిరంగ క్షమాపణ చెప్పాలని, లేకుంటే కార్మికులే తగిన సమాధానం ఇస్తారని హెచ్చరించారు. ఏఐటియుసీ ఎల్లప్పుడూ కార్మికుల హక్కులు, సింగరేణి సంస్థ పరిరక్షణ, అభివృద్ధి కోసం పోరాడుతుందని, వ్యక్తులను లక్ష్యంగా చేసుకుని చేసే దుష్ప్రచారాలను తిప్పికొడతామని స్పష్టం చేశారు. ఏఐటియుసీ సీహెచ్‌పీ డిపార్ట్‌మెంట్ కార్యదర్శి బండి మల్లేష్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో బ్రాంచి కార్యదర్శి రంగు శ్రీను, నాయకులు సంకె అశోక్, సతీష్‌బాబు, గండి ప్రసాద్, పెర్క మహేందర్, మానాల శ్రీనివాస్, కారంపూరి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## టీబీజీకేఎస్‌లో చేరిన ఏఐటీయూసీ సీనియర్ నాయకుడు తోట చంద్రయ్య

**మిర్యాల రాజిరెడ్డి సమక్షంలో కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానం**



**ప్రజానావ, రామగుండం:** ఏఐటీయూసీ సీనియర్ నాయకుడు తోట చంద్రయ్య శనివారం తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘం (టీబీజీకేఎస్)లో చేరారు. గోదావరిఖనిలోని టీబీజీకేఎస్ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో సంఘం అధ్యక్షుడు మిర్యాల రాజిరెడ్డి ఆయనకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మిర్యాల రాజిరెడ్డి మాట్లాడుతూ భవిష్యత్తు టీబీజీకేఎస్‌దేనని, ప్రస్తుతం గుర్తింపు పొందిన కార్మిక సంఘాలు కార్మికుల సమస్యల పరిష్కారంలో విఫలమయ్యాయని విమర్శించారు. కార్మికుల హక్కులు, సంక్షేమం కోసం తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘం ఎల్లప్పుడూ అండగా నిలుస్తుందని, సింగరేణి సంస్థ పరిరక్షణ కోసం భవిష్యత్తులో పెద్దఎత్తున ఉద్యమాలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీబీజీకేఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మాదాసు రామ్మూర్తి, సీనియర్ వైస్ ప్రెసిడెంట్ నూనె కొమురయ్య, ఆర్జీ–1 ఉపాధ్యక్షులు వడ్డపల్లి శంకర్, జావేద్ భాషా, పొలాడి శ్రీనివాస్, ఉప్పలేటి తిరుపతి, చిలకలపల్లి శ్రీనివాస్, కొండ్ర అంజయ్య, జనగాం మల్లేష్, పులిపాక శంకర్, పుప్పాల రవీందర్, దిడ్డి లక్ష్మణ్, సాయి చరణ్, అడ్డగట్ల గోపి, మహేందర్ రెడ్డి, నూతి రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పోరాటాలతోనే సింగరేణి కార్మికుల సమస్యలకు పరిష్కారం

- కార్మిక హక్కుల పరిరక్షణకు సీఐటీయూ నిరంతర ఉద్యమం.. యువ కార్మికులు పెద్దఎత్తున సంఘంలో చేరుతున్నారని వెల్లడి




**ప్రజానావ, గోదావరిఖని:** సింగరేణి కార్మికుల సమస్యలకు శాశ్వత పరిష్కారం పోరాటాల ద్వారానే సాధ్యమని సీఐటీయూ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎస్. వీరయ్య పేర్కొన్నారు. జీడీకే–11 ఇంక్లైన్ పిట్ కమిటీ సమావేశం జంగపల్లి మల్లేష్ అధ్యక్షతన నిర్వహించగా, ఈ సందర్భంగా జీడీకే–11కు చెందిన పలువురు యువ కార్మికులు సీఐటీయూలో చేరారు. నాయకులు వారికి కండువాలు కప్పి సంఘంలోకి ఆహ్వానించారు. అనంతరం ఎస్. వీరయ్య మాట్లాడుతూ సింగరేణి కార్మికులు ఎదుర్కొంటున్న స్థానిక సమస్యల పరిష్కారం కోసం సీఐటీయూ నిరంతరం పోరాటాలు నిర్వహిస్తూ విజయాలు సాధిస్తోందన్నారు. ఆ పోరాటాలపై విశ్వాసంతోనే యువ కార్మికులు పెద్ద సంఖ్యలో సంఘంలో చేరుతున్నారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను అమలు చేస్తూ బొగ్గు బ్లాక్‌లను ప్రైవేటు పెట్టుబడిదారులకు అప్పగించే ప్రయత్నాలు చేస్తోందని ఆరోపించారు. లేబర్ కోడ్స్ పేరుతో కార్మికుల హక్కులను బలహీనపరిచే చర్యలను కార్మిక వర్గం ఐక్యంగా తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. కార్మికుల హక్కుల పరిరక్షణకు నిరంతర పోరాటాలే ఏకైక మార్గమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తుమ్మల రాజారెడ్డి, పెద్దపల్లి జిల్లా కార్యదర్శి ఎర్రవెల్లి ముత్యంరావు, రాష్ట్ర నాయకులు ఆసరి మహేష్, ఆర్జీ–1 కార్యదర్శి మెండె శ్రీనివాస్, జెల్ల గజేంద్ర, జంగపల్లి మల్లేష్, ఈ. వెంకటేశ్వర్లు, నంది నారాయణ, పెద్దపల్లి శశికిరణ్, ఈ. సాగర్, విప్రో, వెంకటేష్, ముల్కల శ్రీకాంత్, ఆరేపల్లి రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## ముస్లింల రాజ్యాంగ హక్కుల పరిరక్షణకు ఐక్య పోరాటం అవసరం

**ఓటు హక్కుల రక్షణలో ఎన్నికల సంఘం పారదర్శకంగా వ్యవహరించాలి: మహమ్మద్ అలీ షబ్బీర్**

**ప్రజానావ, కామారెడ్డి:** ముస్లింలతో పాటు దేశంలోని అన్ని బలహీన వర్గాల రాజ్యాంగబద్ధ హక్కుల పరిరక్షణ కోసం సమాజంలోని అన్ని వర్గాలు ఐక్యంగా పోరాడాలని తెలంగాణ ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ పిలుపునిచ్చారు. న్యూఢిల్లీలోని ప్రెస్ క్లబ్ ఆఫ్ ఇండియాలో నిర్వహించిన ముస్లింల హక్కుల పరిరక్షణపై న్యూఢిల్లీ డిక్లరేషన్ విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. దేశవ్యాప్తంగా ముస్లింలు, దళితులు, ఆదివాసీలు, వెనుకబడిన వర్గాలు సహా బలహీన వర్గాల రాజ్యాంగబద్ధ హక్కుల పరిరక్షణ, ప్రజాస్వామ్య విలువల సంరక్షణ, ఓటు హక్కుల రక్షణ వంటి అంశాలపై సమావేశంలో విస్తృతంగా చర్చించినట్లు తెలిపారు. ప్రత్యేక ఓటరు జాబితాల సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియపై పలువురు నాయకులు ఆందోళన వ్యక్తం చేస్తూ, ప్రతి అర్హుడైన పౌరుడి ఓటు హక్కు రక్షించబడేలా ఎన్నికల సంఘం పారదర్శకంగా వ్యవహరించాలని కోరినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా మహమ్మద్ అలీ షబ్బీర్ మాట్లాడుతూ భారత రాజ్యాంగం ప్రతి పౌరుడికి సమాన హక్కులను కల్పించిందని, ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైన హక్కు అని అన్నారు. ప్రతి పౌరుడి హక్కులను పరిరక్షించడం ప్రజాస్వామ్య వ్యవస్థ బాధ్యత అని పేర్కొన్నారు.

## సీపీఎస్‌ని రద్దు చేసి పాత పెన్షన్‌ని పునరుద్ధరించాలి

**ఉద్యోగుల పెండింగ్ సమస్యలు సత్వరమే పరిష్కారించాలి**



**ప్రజానావ, పెద్దపల్లి :** తెలంగాణ నాన్–గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ పెద్దపల్లి జిల్లా 2026–29 తొలి కార్యవర్గ సమావేశం ఐఎంఏ హాల్, ఐడీఓసీ సమీపంలో జిల్లా అధ్యక్షులు బొంకూరి శంకర్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. సమావేశంలో జిల్లా కార్యవర్గ సభ్యులు, అన్ని యూనిట్ల అధ్యక్షులు, కార్యదర్శులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు బొంకూరి శంకర్ మాట్లాడుతూ సంచలనాత్మక నిర్ణయాలతో ప్రభుత్వాన్ని ముందుకు తీసుకెళ్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వ ఉద్యోగులకు ఎలాంటి చెల్లింపులు లేకుండానే కోటి రూపాయలు ఆ పైన ప్రమాద భీమా సౌకర్యం కల్పించడమే కాకుండా, ఉద్యోగులకు ఈ ఎచ్ ఎస్ స్కీం ని ప్రవేశ పెట్టి ఎన్నో ఉద్యోగ కుటుంబాలకు భరోసా ఇస్తున్నందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే మేనిఫెస్టోలో పెట్టిన విధంగా సీపిఎస్ రద్దు చేస్తూ పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయడం ద్వారా, మానసికంగా, ఆర్థికంగా ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్న సీపిఎస్ ఉద్యోగులకు మేలు చేకూర్చాలని, ఆంక్షలులేని ఈ ఎచ్ ఎస్ విధానాన్ని రూపొందించి ఉద్యోగులకు సులువైన వైద్య సేవలు అందించాలని, చాలా కాలంగా పెండింగ్ లో ఉన్న పీఆర్సీ, డీఏ, పెండింగ్ బిల్లులను విడుదల చేస్తూ, మిగతా ఉద్యోగ సమస్యలను కూడా పరిష్కరించాలని తద్వారా ఉద్యోగ సంఘాల పక్షాన నిలిచి అక్కున చేర్చుకోవాలని టీఎన్జీఓ సంఘం, పెద్దపల్లి పక్షాన రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో ఉద్యోగుల ప్రయోజనాలే సంఘానికి ప్రథమ ప్రాధాన్యత అని, ప్రతి సభ్యుడు సంఘ బలోపేతానికి భాగస్వామి కావాలని, సంఘ బలోపేతం, ఉద్యోగుల సంక్షేమం, భవిష్యత్ కార్యాచరణకు సంబంధించిన పలు కీలక అంశాలపై విస్తృతంగా చర్చించి, ముఖ్యమైన నిర్ణయాలు తీసుకున్నారు. అలాగే ల్లా వ్యాప్తంగా ప్రత్యేక సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టాలని, ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు హెల్త్ స్కీమ్‌పై అవగాహన కల్పిస్తూ, అవసరమైన సూచనలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లాలని, సంఘ భవిష్యత్ కార్యాచరణపై కూడా సభ్యులు తమ విలువైన సూచనలు అందించగా, ఉద్యోగుల హక్కుల పరిరక్షణ, సంక్షేమం, సేవా సమస్యల పరిష్కారమే సంఘ ప్రధాన లక్ష్యమని సమావేశం స్పష్టం చేసింది. జిల్లా ప్రధాన కార్యదర్శి అయిరెడ్డి సందీప్ రెడ్డి మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా సంఘాన్ని మరింత చైతన్యవంతంగా తీర్చిదిద్దుతూ ప్రతి ఉద్యోగి సమస్య పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తామని తెలిపారు. కార్యవర్గ సభ్యులందరూ సమన్వయంతో పనిచేసి సంఘ లక్ష్యాల సాధనకు కృషి చేయాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా అసోసియేట్ ప్రెసిడెంట్ అనిత రెడ్డి, కోశాధికారి కొమురయ్య, ఉపాధ్యక్షులు శ్రీనివాస్, మహేందర్ రెడ్డి, శ్రీనివాస్, స్వప్న కుమారి, సంయుక్త కార్యదర్శులు ప్రవీణ్, శ్రీధర్, రమేష్, సౌమ్య, ఆర్గనైజింగ్ సెక్రటరీ అంజి, పబ్లిసిటీ సెక్రటరీ నిశాంత్ రావు, కార్యవర్గ సభ్యులు శిల్పారెడ్డి , స్వప్న, శివధర్మతేజ, ముస్తఫా, నామినేటెడ్ సభ్యులు రాజారత్నం, సంపత్, శ్రీనివాస్, పెద్దపల్లి అర్బన్ యూనిట్ అధ్యక్షుడు పురుషోత్తం రెడ్డి, పెద్దపల్లి రూరల్ యూనిట్ అధ్యక్ష, కార్యదర్శులు అమరేందర్ రెడ్డి, ప్రేమ్ సాగర్, రామగుండం యూనిట్ అధ్యక్ష, కార్యదర్శులు జగన్, సరిత, సుల్తానాబాద్ యూనిట్ అధ్యక్ష, కార్యదర్శులు భాగ్యమ్మ, రాజిరెడ్డి, మంథని యూనిట్ అధ్యక్షుడు శంకర్ లు పాల్గొన్నారు.

## ప్రజల చెంతకే పోలీస్ నేరరహిత సమాజమే లక్ష్యంగా
# కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం

- ఎసన్వాయిలో జైపూర్ ఏసిపి వెంకటేశ్వర్లు, ఎక్సైజ్ పోలీసుల ఆధ్వర్యంలో ఆకస్మిక తనిఖీలు
- 1000 లీటర్ల బెల్లపు పానకం ధ్వంసం, 30 లీటర్ల గుడుంబా స్వాధీనం
- 9 మందిపై కేసులు నమోదు చేసిన ఎక్సైజ్ పోలీసులు.
- సరైన పత్రాలు లేని 35 వాహనాలు సీజ్



**ప్రజానావ, మంచిర్యాల :** నేరాల నిర్మూలన, శాంతి భద్రతల పరిరక్షణే లక్ష్యంగా రామగుండం కమిషనర్ ఆఫ్ పోలీస్ అంబర్ కిషోర్ ఝా (డిఐజి) ఐపీఎస్. మంచిర్యాల డిసిపి ఏ. భాస్కర్ ఐపీఎస్ ఆదేశాల మేరకు జైపూర్ ఏసిపి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఎక్సైజ్ అధికారులు సమన్వయంతో శనివారం తెల్లవారుజామున కోటపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎసన్వాయి గ్రామంలో ఆకస్మికంగా 'కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం' నిర్వహించారు. 50 మంది పోలీసు అధికారులు, సిబ్బంది, 30 మంది ఎక్సైజ్ అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొని గ్రామంలోని ప్రతి ఇంటిని తనిఖీ చేస్తూ నివాసితుల వివరాలను సేకరించారు. గ్రామంలోకి కొత్త వ్యక్తులు ఎవరైనా వచ్చారా లేదా అనుమానాస్పద వ్యక్తులు తలదాచుకుంటున్నారా అనే కోణంలో విస్తృతంగా సోదాలు నిర్వహించి, సరైన ధ్రువపత్రాలు లేని 30 ద్విచక్ర వాహనాలు, 5 ఆటోలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఏసిపి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. ప్రజలలో భద్రతా భావాన్ని పెంపొందించడం, నేరస్తుల కదలికలపై నిఘా ఉంచడమే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశమని తెలిపారు. చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిపై ఉక్కుపాదం మోపుతామని హెచ్చరించిన ఆయన, ముఖ్యంగా 'అరైవ్ అలైవ్' ప్రత్యేక అవగాహన కార్యక్రమంలో భాగంగా రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు. మద్యం సేవించి వాహనం నడపడం, అతి వేగం వంటి నిర్లక్ష్యపు చర్యల వల్ల కుటుంబాలు వీధిన పడుతున్నాయని, హెల్మెట్ మరియు సీట్‌బెల్ట్ ధరించడం వల్ల ప్రాణాపాయం నుంచి తప్పించుకోవచ్చని ఆయన ఉదాహరణలతో వివరించారు. వాహనదారులు తప్పనిసరిగా అన్ని రకాల పత్రాలను కలిగి ఉండాలని, నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. మహిళలు, చిన్న పిల్లల పట్ల అసభ్యంగా ప్రవర్తించే వారిపై కఠినంగా వ్యవహరిస్తామని, ఏదైనా ఆపద కలిగితే వెంటనే స్థానిక పోలీసులకు లేదా 'డయల్ 100' కు సమాచారం ఇవ్వాలని కోరారు. గ్రామాల రక్షణ కోసం ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని, అవి నేరాల అదుపులో కీలక పాత్ర పోషిస్తాయని సూచించారు. అనంతరం, గ్రామంలోని గుడుంబా ప్రభావిత ప్రాంతాలపై ఎక్సైజ్ పోలీసులు సివిల్ పోలీసులు మెరుపు దాడులు నిర్వహించి, సుమారు 1000 లీటర్ల బెల్లపు పానకాన్ని అక్కడికక్కడే ధ్వంసం చేశారు. అలాగే 30 లీటర్ల నిషిద్ధ గుడుంబాను స్వాధీనం చేసుకుని, దాని తయారీ, విక్రయాలకు పాల్పడుతున్న 9మంది వ్యక్తులపై కేసులు నమోదు చేసినట్లు చెన్నూర్ ఎక్సైజ్ సీఐ హరి వెల్లడించారు. ఈ కార్యక్రమంలో చెన్నూరు రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆర్. కృష్ణ, ఎక్సైజ్ అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ శ్రీ రామ్ రెడ్డి (ట్రైనీ) ఎక్సైజ్ సీఐలు సమ్మయ్య, అక్బర్ హుస్సేన్, కోటపల్లి ఎస్సై, నిల్వాయి ఎస్ఐ, ఎక్సైజ్ ఎస్ఐ రమణ, ఎక్సైజ్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## క్యాన్సర్ బాధిత కుటుంబానికి గిఫ్ట్ ఏ స్మైల్

**బాలిక ఇంజనీరింగ్ చదువు కోసం కౌన్సిలర్ నీరజ పూర్ణచందర్ ఆర్థిక సాయం అందజేత**

**ప్రజానావ, సిరిసిల్ల :** క్యాన్సర్ బారిన పడిన కుటుంబంలోని విద్యార్థినికి ఇంజనీరింగ్ చదువుకోవాలన్న ఆశల మేరకు స్థానిక మున్సిపల్ కౌన్సిలర్ గుండ్లపల్లి నీరజ పూర్ణచందర్ ఆర్థిక సహాయం అందజేశారు. సిరిసిల్ల లోని బీవై నగర్ 34వ వార్డులో కుడిక్యాల సతీష్ క్యాన్సర్ వ్యాధి బారిన పడడంతో వారి వైద్య ఖర్చుల కారణంగా వారి కూతురు పై చదువుల నిమిత్తం వారికి 17వ వార్డు కౌన్సిలర్ గుండ్లపెల్లి నీరజ పూర్ణచందర్ రూ.5,000 ఆర్థిక సహాయాన్ని శనివారం అందజేశారు. ఈ సందర్భంగా ఆ అమ్మాయి తనకు ఇంజినీరింగ్ చదువుకోవాలనే ఆశ ఉందని, కానీ ఈ సమయంలోనే మా నాన్నకు క్యాన్సర్ రావడంతో ఆర్థిక ఇబ్బందుల వలన ఇక్కడే సిరిసిల్లలో డిగ్రీ చేయాల్సి వస్తుందని తెలిపింది. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ గుండ్లపెల్లి పూర్ణచందర్, పంతం శ్రీనివాస్, కోమాకుల ఆంజనేయులు, గుర్రాల నర్సింలు, గజ్జెల్లి సత్యనారాయణ, ఆడెపు రవి, శ్రీపతి సురేష్, సింగం శరత్ లు పాల్గొన్నారు.



## అసాంఘిక కార్యకలపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు

- అనుమానిత వ్యక్తులు కనిపిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వండి
- సరైన పత్రాలు లేని 60 ద్విచక్ర వాహనాలు, 03 లీటర్ల మద్యం స్వాధీనం.
- రాజీవ్ నగర్ కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమంలో సిరిసిల్ల డిఎస్పీ నాగేంద్రచారి

**ప్రజానావ, సిరిసిల్ల :** ప్రజల రక్షణతో పాటు వారికి భద్రతాభావం కల్పించడం, అసాంఘిక కార్యకలాపాలను అరికట్టడం లక్ష్యంగా కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు డిఎస్పీ నాగేంద్రచారి తెలిపారు. జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణే లక్ష్యంగా శనివారం సిరిసిల్ల డీఎస్పీ ఆధ్వర్యంలో సిరిసిల్ల పట్టణంలోని రాజీవ్ నగర్‌లో కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సరైన పత్రాలు, నంబర్ ప్లేట్లు లేని 60 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకుని, సంబంధిత యజమానులు అవసరమైన పత్రాలు సమర్పించి వాహనాలను తీసుకెళ్లాలని సూచించారు. నిబంధనలకు విరుద్ధంగా బెల్ట్ షాప్ నిర్వహిస్తున్న కొక్కుల ఆంజనేయులుపై కేసు నమోదు చేసి, మూడు లీటర్ల మద్యం స్వాధీనం చేసుకున్నారు. నేరాల నియంత్రణలో భాగంగా పోలీసులు అనుమానిత వ్యక్తులను (సస్పెక్ట్స్) తనిఖీ చేసి, వారి ప్రస్తుత కదలికలు, స్థితిగతులపై ఆరా తీశారు. ప్రస్తుతం వారు ఎలాంటి ఉపాధి చేస్తున్నారు, ఎక్కడ నివాసం ఉంటున్నారు, అనే వివరాలను సేకరించి, చట్టవ్యతిరేకమైన కార్యకలాపాలకు పాల్పడకుండా ఉండాలని సూచించారు. గంజాయి అక్రమ రవాణా, నిల్వ, సరఫరా వంటి అంశాలపై ఎవరైనా సమాచారం ఉంటే పోలీసులకు తెలియజేయాలని, సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ సిఐ శ్రీనివాస్, ఎస్ఐ లు నాగరాజు, గణేష్, రంజిత్, ఆర్ఎస్ఐ శ్రీనివాస్ సిబ్బంది పాల్గొన్నారు.

## నామాపూర్ పల్లగుట్టలో 40 ఎకరాల భూముల ఆక్రమణలు

- కంచెలు వేసుకుని ఫామ్ హౌస్‌లు నిర్మించుకున్న ఆక్రమణదారులు
- చర్యలకై సిరిసిల్ల నియోజకవర్గ సీపీఐ కార్యదర్శి గుంటి వేణు వినతి



**ప్రజానావ, సిరిసిల్ల :** రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం నామాపూర్ శివారులోని గూడూరు పల్లగుట్ట లో 410 సర్వే నెంబర్ లో కోట్లాది విలువైన అటవీ భూములను ఆక్రమణలకు గురయ్యాయని ఆరోపించారు. ఈ మేరకు శనివారం సిరిసిల్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి కి సిపిఐ సిరిసిల్ల నియోజకవర్గ కార్యదర్శి గుంటి వేణు ఆధ్వర్యంలో తక్షణ చర్యలకు వినతి పత్రం సమర్పించారు. దాదాపు 40 ఎకరాలను బడా బాబులుగా ఉన్న వ్యక్తులు ఆక్రమించి ఫామ్ హౌస్ లు కట్టుకున్నారని అలాగే ఆ భూములకు చుట్టు కంచెలు వేసుకున్నారాని ఆరోపించారు. ఆ భూములు వారి సొంతమే అయినట్టుగా జేసీబీ ల ద్వారా మట్టి తవ్వకాలు చేస్తూ అడవిని పర్యావరణాన్ని దెబ్బతీస్తూ వాల్టా చట్టాన్ని తుంగలో తొక్కి చుట్టు గ్రామాలకు ఎంతో అండగా ఉన్న ఆ గుట్టలను ధ్వంసం చేయటానికి పూనుకున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వం ఈ చర్యలను చూస్తూ చూడనట్టుగా ఉంటున్నదని దేనిపై తక్షణమే చర్య తీసుకోవాలని, ఆ గుట్టలను పరిరక్షించాలని పర్యావరణాన్ని కాపాడాలని సిరిసిల్ల కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి ని సిరిసిల్లలో కలిసి వినతిపత్రం అందజేసి ఆ గుట్టలను కాపాడాల్సిందిగా కోరారు. అంతేకాకుండా పేదలు గూడు కోసం గుడిసెలు వేసుకున్న వారి గుడిసెలను ధ్వంసం చేసి ఆ భూముల నుండి వెలగొడుతున్నారని అన్నారు. ప్రభుత్వం కానీ కోట్లాది విలువైన భూముల్ని కబ్జా చేస్తున్న వారు పట్టపగలు గుట్టలను ధ్వంసం చేస్తున్న వాళ్ళ పైన ఎందుకు చర్య తీసుకోవడం లేదని తెలియజేయాలని కోరారు. 40 ఎకరాలు ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకొని వాల్టా చట్టానికి వ్యతిరేకంగా తవ్వకాలు చేసిన వారిపైన కేసులు నమోదు చేయాల్సిందిగా ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా నాయకుడు సోమ నాగరాజు, శ్రీధర్ లు పాల్గొన్నారు.

## కేంద్ర మంత్రి రాజీనామా యువత, నీట్ విద్యార్థుల విజయం

- కేంద్ర మంత్రి నైతిక బాధ్యత వహించడాన్ని స్వాగతిస్తున్నాం
- ధర్మేంద్ర ప్రధాన్ లాగే బండి సంజయ్ రాజీనామా చేయాలి
- మీడియా సమావేశంలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య




**ప్రజానావ, సిరిసిల్ల :** కేంద్ర మంత్రి బండి సంజయ్ కేటీఆర్ పై అవాకులు, చెవాకులు పేలడం, విమర్శలు చేయడం మానుకోవాలని బీఆర్ఎస్ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య హితువు పలికారు. శనివారం సిరిసిల్ల తెలంగాణ భవన్ లో పార్టీ శ్రేణులతో కలిసి తోట ఆగయ్య మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక వైపు కొడుకు కేసు, మరో వైపు కరీంనగర్ లో వరుస భారీ చోరీలు జరగడంతో ఏం చేయాలో తెలియక కేటీఆర్ పై విమర్శలు చేయడం సిగ్గు చేటన్నారు. ఇప్పటికయినా కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేసినట్లుగానే, బండి సంజయ్ కూడా నైతిక బాధ్యత వహించి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. రాబోయే రోజుల్లో బండి సంజయ్ పై కూడా ఆందోళన లు చేస్తారని, తగిన గుణపాఠం చెపుతారని ఈ సందర్భంగా హెచ్చరించారు. శుక్రవారం ఇందిరా పార్క్ లో నీట్ విద్యార్థులకు మద్దతుగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్ చేపట్టిన ధర్నా కు తరలి వచ్చిన యువతకు, యూత్ నాయకుల కు కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నేతలు పట్టణ అధ్యక్షుడు జిందం చక్రపాణి, న్యాలకొండ రాఘవ రెడ్డి, కుంబాల మల్లారెడ్డి, గుండ్లపల్లి పూర్ణ చందర్, మ్యాన రవి, అడిచెర్ల సాయి, బూర బాలు, గెంట్యాల శ్రీనివాస్, వేముల రాములు, లింగంపల్లి మధుకర్, పంగ రవి, కొండ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.




## ఏఐతో ఉన్న భయాలు తొలగించాలి

- ఏఐపై ఉన్న అపోహలు తొలగిస్తేనే భవిష్యత్
- మైక్రోసాఫ్ట్ సీఈఓ సత్యనాదెళ్ల కీలక వ్యాఖ్యలు

**న్యూయార్క్ :** ప్రపంచమంతా ఏఐ నామస్మరణ వినిపిస్తున్న నేపథ్యంలో మైక్రోసాఫ్ట్ సీఈఓ సత్యనాదెళ్ల కీలక వ్యాఖ్యలు చేశారు. ఐటీ రంగంలో మానవ ఉద్యోగాలను భర్తీ చేస్తుందనే నిరంతర భయాల కారణంగా ప్రజలు ఏఐ రంగంపై విశ్వాసం కోల్పోతున్నారని పేర్కొన్నారు. వారి విశ్వాసాన్ని పునరుద్ధరించాలంటే కొన్ని చర్యలు తీసుకోక తప్పదని వ్యాఖ్యానించారు. ఉదాహరణకు ఒక సంస్థ డేటా సెంటర్‌ను నిర్మిస్తున్నట్లయితే.. స్థానిక ప్రజలకు అది ఎంత ఉపయోగకరమో వివరించాలన్నారు. అప్పుడే వారు దాని అవసరాన్ని గుర్తిస్తారన్నారు. ప్రస్తుతం ఉత్పాదకతను మెరుగుపరచడానికి మాత్రమే కాకుండా ఇతర పనులకు డా కృత్రిమ మేధను వినియోగిస్తున్నారని సత్యనాదెళ్ల అన్నారు. దీంతో రాబోయే ఏఐ యుగం.. మునుపటిలా కాకుండా భిన్నంగా ఉంటుందని పేర్కొన్నారు. మానవుల పరిజ్ఞానం, సృజనాత్మకత కు ఏఐ సాంతికత కలిస్తేనే భవిష్యత్ సంస్థలు అభివృద్ధి చెందుతాయని తెలిపారు. ఏఐని స్వతంత్ర మేధస్సుగా చూడదదని.. మానవ ఆలోచనలను పెంచే, ప్రజల లక్ష్యాల సాధనకు దోహదపడే టూల్‌గా చూడాలన్నారు. ఉద్యోగాల నుంచి కార్మికులను తొలగించి వారి స్థానంలో ఏఐని తీసుకురాకుండా.. మానవ సామర్థ్యాలను పెంపొందించడానికి ఈ సాంతికతను ఉపయోగించాలని కంపెనీలకు ఆయన సూచించారు. మానవులు, ఏఐ వ్యవస్థలు ఒకరి నుంచి ఒకరు నిరంతరం నేర్చుకోగల దశలోకి ప్రస్తుత వ్యాపారాలు ప్రవేశిస్తున్నాయన్నారు. కొత్త ఉద్యోగాలను సృష్టించడానికి.. మంచి వేతనాలు నిర్ణయించడానికి డా ఏఐని వినియోగించాలని సూచించారు.

# నా దీక్షనే అనుమానిస్తారా ?

- కేకేంద్రంతో లాలూచీ పడతాననుకున్నారా
- విమర్శలపై సోనవ్ వాంగ్‌చుక్ ఘాటు స్పందన

**న్యూఢిల్లీ :** దాదాపు 26 రోజుల పాటు నిరాహార దీక్ష చేసిన సామాజిక కార్యకర్త సోనవ్ వాంగ్‌చుక్ ఇటీవల కేంద్ర మంత్రులు జేపీ నడ్డా, జితేంద్ర సింగ్ సమక్షంలో దీక్షను విరమించారు. విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలనే డిమాండ్ నెరవేరకపోయినా తాను ఎందుకు నిరాహార దీక్ష విరమించాల్సి వచ్చిందో తాజాగా సోనవ్ వివరించారు. ప్రభుత్వంతో ఎలాంటి రహస్య ఒప్పందమూ చేసుకోలేదని, నిరసనకారుల భద్రత కోసమే ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన స్పష్టం చేశారు. ఢిల్లీలో నిరసన తెలుపుతున్న విద్యార్థులు, యువతపై హింసాత్మక చర్యలు జరిగే అవకాశం ఉందన్న ఆందోళన తనకు కలిగిందని వాంగ్‌చుక్ పేర్కొన్నారు. గతంలో లడఖ్‌లో జరిగిన పోలీసు చర్యల మాదిరిగా పరిస్థితి మారదదనే ఉద్దేశంతో ఉపవాసాన్ని ముగించాలని నిర్ణయించుకున్నట్లు చెప్పారు. అలాగే, ంద్ర ప్రభుత్వం నుంచి కొన్ని అంశాలపై లిఖితపూర్వక హామీ లభించిందని ఆయన తెలిపారు. శాంతియుతంగా నిరసన వ్యక్తం చేసిన వారిపై ప్రతీకార చర్యలు ఉండవని, వారి సమస్యలపై చర్చ కొనసాగుతుందని ప్రభుత్వం హామీ ఇచ్చిందని వాంగ్‌చుక్ పేర్కొన్నారు (ఔఇఇ÷ ÷ఔసనీబి।బబి). అయితే, దీక్ష విరమించడం అంటే ఉద్యమం ముగిసినట్లు కాదని స్పష్టం చేశారు. కాగా, జంతర్ మంతర్‌లో నిరసన చేపడుతున్న సీజేపీ నేతలు మాత్రం తమ ఆందోళన కొనసాగుతుందని ప్రకటించారు. విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేసే వరకు ఉద్యమం ఆగదని వారు వెల్లడించారు. పర్యావరణ ఉద్యమకారుడు సోనవ్ వాంగ్‌చుక్ 26 రోజులు చేసిన నిరాహార దీక్షను ంద్రమంత్రుల సమక్షంలో విరమించిన నేపథ్యంలో.. డీల్ కుదిరిందంటూ ఆయనపై పలువురు విమర్శలు గుప్పిస్తున్నారు. వీటిని ఆయన తీవ్రంగా ఖండించారు. 'నేను చేసిన దీక్ష ఎంత స్వచ్ఛమైందో నిరూపించుకునేందుకు సర్టిఫికెట్ కావాలా.. అని ప్రశ్నించారు. ఈ మేరకు సోషల్ వ్డియాలో వీడియో విడుదల చేశారు. అలాగే విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయకుండానే దీక్ష విరమించడంపైనా స్పందించారు. దీక్ష విరమించినప్పటి నుంచి చాలా మంది నాకు ఫోన్ చేస్తున్నారు. సోషల్ వ్డియాలో పోస్టులు చూపిస్తూ.. వ్ఞపై పలు సందేహాలు వస్తున్నాయని చెప్తున్నారు. కేంద్ర మంత్రుల సమక్షం లోనే ఎందుకు దీక్ష విరమించారు..? ఏం ఒప్పందం జరిగింది..? అని అడుగుతున్నారు. నేను నిరాహార దీక్ష ఎంత పవిత్రంగా చేశానో ఎవరి నుంచైనా సర్టిఫికెట్ తీసుకోవాలా..? ఇలా బేరాలు కుదుర్చుకోవాల్సి వస్తే.. ఎవరైనా 26 రోజులు ఆకలితో ఉంటారా..? ఢిల్లీ ఎండలో రోడ్డు పక్కన ర్చునే బదులు.. ఏసీ గదిలో ర్చొని డీల్ చేసుకోలేనా' అని తనపై వస్తోన్న విమర్శలకు వాంగ్‌చుక్ కౌంటర్ ఇచ్చారు. ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా అనేది కచ్చితంగా ముఖ్యమైన విషయం. అయితే నిరసనకారులపై ఎలాంటి చట్టపరమైన చర్యలు తీసుకోకుండా నిరోధించడమే నాకు ప్రాధాన్య అంశంగా అనిపించింది. అందు కేకేంద్రంతో చర్చల సమయంలో రాజీనామా గురించి నేను డిమాండ్ చేయలేదు. రాజీనామాను వ్యక్తిగతంగా ప్రస్తావించాల్సిన అవసరం ఉందని అనుకోవడం లేదు. దీన్ని కేకేంద్రం పెద్ద విషయంగా భావించడం లేదు. రాజీనామా అంశాన్ని నిరాకరించడం వల్ల అపారనష్టాన్ని చవిచూస్తోంది. దేశవ్యాప్తంగా ంద్ర ప్రభుత్వ ప్రతిష్ఠ దిగజారుతోంది. ప్రజలు ఆగ్రహంతో ఉన్నారు. రాజీనామా విషయంలో ఎటూ తేల్చకుండా కేంద్రం ఎక్కువ కాలం నాన్చలేదు. కొన్నిరోజుల్లో మంత్రి రాజీనామా సమర్పిస్తారని నాకు తెలుసు. అందు ఆ విషయంలో నేను మరీ ఎక్కువ ఒత్తిడి చేయలేదు' అని వాంగ్‌చుక్ వివరించారు. దీక్ష కొనసాగిస్తున్న సమయంలో.. ఢిల్లీ హైకోర్టు ఆదేశాల మేరకు సోనవ్ వాంగ్‌చుక్‌ను జంతర్‌మంతర్ నుంచి సప్దర్‌జంగ్ ఆసుపత్రికి తరలించారు. అక్కడి పరిస్థితులపై తాజాగా వాంగ్ చుక్ స్పందించారు. ఆ ఆసుపత్రి జైలులా అనిపించింది. ఒక ఖైదీ కంటే తీవ్రంగా పరిగణించారు. చుట్టూ ఆంక్షలే. నేను నా గది నుంచి డా రాలేకపోయా. ఎవరిని కలవడానికి అనుమతించలేదు. ముగ్గురు బంధువులను మాత్రం నావద్దకు రానిచ్చారు అంటూ వీడియో సందేశంలో పేర్కొన్నారు. ఆయన భార్య గీతాంజలి ఢిల్లీ హైకోర్టులో పిటిషన్ వేయడంతో.. అక్కడి నుంచి మేదాంత ఆసుపత్రికి తరలించిన విషయం తెలిసిందే.





## ధర్మేంద్రను అభినందించిన అమిత్ షా

ప్రధాని మోడీతో తాజా పరిస్థితులపై చర్చ

**న్యూఢిల్లీ :** కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా.. ధర్మేంద్ర ప్రధాన్ నివాసానికి వెళ్లారు. ఈ సందర్భంగా ధర్మేంద్ర ప్రధాన్‌ను అమిత్ షా ప్రశంసించారు. దేశ విద్యా వ్యవస్థలో ధర్మేంద్ర ప్రధాన్ ఎన్నో సంస్కరణలు తెచ్చారని కొనియాడారు. విద్యాశాఖలో ఎన్నో మార్పులు తీసుకొచ్చారని అన్నారు. ధర్మేంద్ర ప్రధాన్ కేంద్ర మంత్రి పదవికి రాజీనామా చేసిన కొద్దిసేపటి భారత ప్రధాని నరేంద్ర మోదీ, అమిత్ షా అత్యవసరంగా భేటీ అయ్యారు. ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా తదనంతర పరిణామాలు, దేశ రాజధానిలో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితులు, క్యాబినెట్‌లో మార్పులపై ఈ భేటీలో సుదీర్ఘంగా చర్చించారు. లోక్‌కల్యాణ్ మార్గ్‌లోని మోదీ నివాసంలో ఈ భేటీ జరిగింది.



## గుజరాత్‌లో వరదల బీభత్సం

వల్సాద్‌లో నీట మునిగిన గృహసముదాయాలు

**గాంధీనగర్ :** గుజరాత్‌లోని వల్సాద్‌లో భారీ వర్షాలకు నివాస సముదాయాలు నీట మునిగాయి. ఓ వ్యక్తి తన ఇంటి బయట వరద నీటిలో నిలబడి ఉన్న వీడియో వైరల్ అయింది. ఇక్కడ పరిస్థితులు ఎంత దారుణంగా ఉన్నాయో ఆ వీడియో చూస్తే తెలుస్తోంది. ఇటీవల ఎడతెరిపి లేకుండా కురిసిన భారీ వర్షాల కారణంగా వీధులు, రోడ్లు పూర్తిగా నీట మునిగిపోవడంతో, సదరు యువకుడు తన ఇంటి బయట మెడలోతు వరద నీటిలో నిలబడి పరిస్థితిని వివరించాడు. పార్క్ చేసిన వాహనాలు, ప్రహరీలు, భవనాల పైభాగాలు మాత్రమే బయటకు కనిపిస్తున్న ఈ దృశ్యాలు వరద తీవ్రతను స్పష్టంగా చూపిస్తున్నాయి. ఈ వీడియోలో సదరు వ్యక్తి మునిగిపోయే స్థాయిలో నీరు చేరడం చూసి నెటిజన్లు షాక్ అవుతున్నారు. వీధులు, ఖాళీ స్థలాల మధ్య తేడా తెలియకుండా అంతా జలమయం కావడంతో అక్కడి నివాసితుల దైనందిన జీవితం పూర్తిగా స్తంభించిపోయింది. పట్టణాల్లో అరకొరగా ఉన్న మురుగునీటి పారుదల వ్యవస్థలు, ఈ తరహా ముంపునకు ప్రధాన కారణమని ఆన్‌లైన్‌లో పెద్ద ఎత్తున విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఈ దృశ్యాలు చూసిన పలువురు నెటిజన్లు శివవ్ సింగ్, ఇతర నివాసితులు సురక్షితంగా ఇళ్లలోనే ఉండాలని కోరారు. మరోవైపు అధికారులు, రెస్క్యూ టీవ్ ఇప్పటి పలువురిని సురక్షిత ప్రదేశాలకు తరలించినట్లు సమాచారం.

## టెట్ పేపర్ లీక్ కేసులో ప్రధాన నిందితుడు బీహార్‌లో అరెస్ట్

**ప్రజానావ, ముంబై:** మహారాష్ట్ర టెట్ పేపర్ లీక్ కేసులో ప్రధాన నిందితుడు బిజేంద్ర కుమార్ గుప్తాను భివండీ పోలీసులు బీహార్‌లో అరెస్టు చేశారు. ప్రింటింగ్ హౌస్ నుంచి ప్రశ్నపత్రాలను అక్రమంగా సేకరించి రూ. 1.5 కోట్లకు విక్రయించే కుట్రలో అతడు కీలక పాత్ర పోషించినట్లు పోలీసులు తెలిపారు. ఇప్పటికే ఈ కేసులో 12 మంది అరెస్టు కాగా, తాజా అరెస్టుతో దర్యాప్తు కీలక దశకు చేరుకుంది. బిజేంద్ర గుప్తాపై పలు రాష్ట్రాల్లో పేపర్ లీక్ కేసులతో పాటు హత్య కేసు కూడా ఉన్నట్లు విచారణలో వెల్లడైంది. అతడిని భివండీ కోర్టులో హాజరుపరిచి తదుపరి విచారణ కొనసాగించనున్నారు.




## నీట్ రద్దుతో విద్యార్థుల్లో పెరిగిన పట్టుదల

- మరింత మెరుగైన ప్రతిభ కోసం కష్టపడ్డారు
- ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ వ్యాఖ్య



**న్యూఢిల్లీ :** దేశ వ్యాప్తంగా సంచలనం సృష్టిస్తున్న పరీక్షల పేపర్ లీజీల వివాదంపై ంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ భిన్నంగా స్పందించారు. పేపర్ లీక్‌లు జరిగినప్పుడు మొదట్లో విద్యార్థులు తీవ్రంగా బాధపడినప్పటికీ, ఆ తర్వాత ఆ సవాలును స్వీకరించి మరింత బాగా చదివి ప్రతిభను మెరుగుపరుచుకున్నారని ఆమె తెలిపారు. ముందు బాధనిపించింది.. తర్వాత దాన్నే అవకాశంగా మలచుకుని మెరుగ్గా రాశామని పలువురు విద్యార్థులు చెబుతున్నారని ఆమె పేర్కొన్నారు. ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద జరుగుతున్న విద్యార్థుల ఆందోళనలపై ఓ వార్తా సంస్థకి ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆమె మాట్లాడారు. పరీక్షల పవిత్రతను దెబ్బతీసిన వారిపై సత్వర చర్యలు తీసుకోవడానికి ప్రధాని నరేంద్ర మోదీ స్వయంగా స్పందించారని మంత్రి చెప్పారు. నిందితుల అరెస్టులు, సకాలంలో మళ్లీ పరీక్షలు నిర్వహించడం, ఫలితాలను విడుదల చేయడం ద్వారా విద్యార్థులు తమ ఉన్నత విద్య వైపు అడుగులు వేయగలుగుతున్నారని తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తుకు సంబంధించిన ఈ సున్నితమైన అంశంపై ప్రభుత్వం తక్షణమే స్పందించి చర్యలు తీసుకుంటోంది. ప్రభుత్వ చర్యల వల్ల ప్రతిపక్షాల విమర్శలకు విలువే లేకుండా పోయింది. ఫాస్ట్ ట్రాక్ కోర్టుల ఏర్పాటు, పేపర్లను అమ్మిన, కొనుగోలు చేసిన నేరస్తుల అరెస్టులు శరవేగంగా జరుగుతున్నాయి' అని ఆమె స్పష్టం చేశారు. నీట్ పేపర్ లీజీ నేపథ్యంలో నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీని పూర్తిగా ప్రక్షాళన చేస్తున్నామని, ఇందులో భాగంగా ఇప్పటి ఎన్టీఏకు చెందిన 47 మంది ఉద్యోగులను ప్రభుత్వం తొలగించిందని ఆమె పేర్కొన్నారు.

# నేటితరం యువత ఆలోచనాపరులు

- వారిని అర్థం చేసుకుని ప్రేమగా చర్చించాలి
- ఆదేశాలతో కాదు.. అర్థవంతమైన చర్చలతో సాగాలి
- ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ సంచలన వ్యాఖ్యలు



**న్యూఢిల్లీ :** నేటితరం యువత ఆలోచనాపరులని, వారిని అర్థం చేసుకుని ముందుకు సాగాల్సి ఉందని ఆర్ఎస్ఎస్ అధినేత మోహన్ భగవత్ నేటి యువతపై కీలక వ్యాఖ్యలు చేశారు. ఇప్పటి తరం మార్గదర్శ కత్వం లేనిదో లేదా దారి తప్పినదో కాదని స్పష్టం చేశారు. వారిని అర్థం చేసుకోవడానికి ఆదేశాలు ఇవ్వడం కాకుండా అర్థవంతమైన చర్చలు జరపాల్సిన అవసరం ఉందని ఆయన స్పష్టం చేశారు. నీట్ పేపర్ లీజీ వ్యవహారంలో ఢిల్లీ వీధుల్లో విద్యార్థుల నిరసనలతో వాతావరణం అత్యంత వేడెక్కిన తరుణంలో ఆయన చేసిన ఈ వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. 'విశ్వ మాంగల్య సభ' కార్యక్రమంలో మాట్లాడిన మోహన్ భగవత్ తరాల మధ్య పెరుగుతున్న వ్యత్యాసాన్ని ప్రస్తావించారు. 'మేము యువకులుగా ఉన్నప్పుడు విధేయత చూపించే వాళ్లం. కానీ ఇప్పుడు పరిస్థితులు అలా లేవు. నేటి తరం ప్రశ్నించే తత్వాన్ని కలిగి ఉంది. కాబట్టి మనం వారికి ప్రతి విషయాన్ని కారణాలతో సహా వివరించాల్సి ఉంటుంది. వారిపై ఎనలేని ప్రేమను చూపిస్తూ, వారితో సమయం గడపాలి. కుటుంబాల్లో సంభాషణలు తగ్గిపోతుండటం ఆందోళనకరం. యువత నమ్మకాన్ని గెలవాలంటే హుకుం జారీ చేయడం కాదు, వారితో మాట్లాడాలి. వారికి ఓ ఆత్మీయ భావన కలిగించాలి. ఆదేశాలు జారీ చేయడం కాకుండా చర్చలు జరిపి, ఒక ఏకాభిప్రాయానికి రావడం ముఖ్యం అని భగవత్ పిలుపునిచ్చారు. జంతర్ మంతర్ వద్ద జరుగుతున్న ఆందోళనల గురించి భగవత్ ప్రత్యక్షంగా ఎలాంటి ప్రస్తావన చేయకపోయినప్పటికీ, ప్రస్తుత పరిస్థితుల నేపథ్యంలో ఆయన వ్యాఖ్యలు అత్యంత ప్రాధాన్యత సంతరించుకున్నాయి. ఇతర రాష్ట్రాలకు డా పాకిన ఈ సీజేపీ నిరసనలపై ఆయన ఇప్పటివరకు ఎలాంటి ప్రకటన చేయలేదు. ముఖ్యంగా జూలై 20న పార్లమెంట్ సవ్ఞపంలో నిరసనకారులకు, పోలీసులకు మధ్య జరిగిన తీవ్ర ఘర్షణలు ప్రజా ఆగ్రహాన్ని మరింత పెంచాయి. ఈ నేపథ్యంలో శుక్రవారం సీనియర్ న్యాయవాది కపిల్ సిబల్ ట్విట్టర్ వేదికగా స్పందిస్తూ.. మోహన్ భగవత్ గారు, జంతర్ మంతర్ వద్ద జరుగుతున్న పరిణామాలపై గత నెల రోజులుగా వ్ఞరు పాటిస్తున్న మౌనం వ్ఞ ఉపన్యాసాల కంటే చాలా శక్తివంతంగా ఉందని విమర్శించారు. నీట్ పేపర్ లీక్ నిరసనల మధ్య ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ కీలక వ్యాఖ్యలు చేశారు. కొత్తతరం ప్రతి విషయాన్ని ప్రశ్నిస్తోందని, యువతకు సమాధానం ఇవ్వాల్సిందే అని స్పష్టం చేశారు. కొత్తతరంతో తల్లిదండ్రులు ఎక్కువ సమయం గడిపి వారి సందేహాలను నివృత్తి చేయాలని సూచించారు. ప్రస్తుత సమాజంలో వస్తున్న మార్పులను, యువత ఆలోచనా విధానాన్ని ప్రత్యేకంగా ప్రస్తావించారు. నేటి కాలంలో ప్రతీది మొబైల్‌లోనే నిక్షిప్తమై ఉందన్నారు. నేటి కుటుంబాల్లోనూ పరస్పర సంభాషణలు తగ్గిపోతున్నాయిని మోహన్ భగవత్ ఆందోళన వ్యక్తం చేశారు. పిల్లలతో మరింత ఆప్యాయంగా మెలగాలని, వారి కోసం సమయం టాయించి మాట్లాడాలని ఆయన హితవుపలికారు. ప్రస్తుతం కొత్తతరం ప్రతి అంశంపై ప్రశ్నలు లేవనెత్తుతోందని, వారికి వలం ఆదేశాలు ఇవ్వడం కాకుండా తగిన కారణాలను వివరించాల్సిన బాధ్యత పెద్దలపై ఉందని అభిప్రాయపడ్డారు. విదేశీ దండయాత్రలు, బ్రిటీష్ పాలన వల్ల భారత ప్రజల ఆలోచనా ధోరణి పూర్తిగా మారిపోయిందని ఆర్ఎస్ఎస్ చీఫ్ అన్నారు. బ్రిటీష్ పాలన వల్ల మన సాంప్రదాయాలు తప్పని, విదేశీ పద్ధతులే సరైనవనే భావన భారతీయుల్లో పెరిగిందని వ్యాఖ్యానించారు. కొత్త సాంతిక పరిజ్ఞానానికి భయపడాల్సిన అవసరం లేదన్నారు. టెక్నాలజీని మానవాళి శ్రేయస్సు కోసం వాడుకోవాలని సూచించారు. అపరిమితమైన కోరికలు, భౌతికవాదం సమాజంలో పోటీని, సంఘర్షణలను పెంచుతాయని ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ హెచ్చరించారు.

## అనారోగ్యానికి గురైన అభిజిత్ దీప్కే

- టైఫాయిడ్ వచ్చిందని స్వయంగా వెల్లడి



**న్యూఢిల్లీ :** కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే అనారోగ్యానికి గురయ్యారు. నీట్ పేపర్ లీక్‌పై నెల రోజులుగా ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద నిరసన చేపట్టిన ఆయనకు టైఫాయిడ్ వచ్చింది. తనకు టైఫాయిడ్ వచ్చిన విషయాన్ని సోషల్ వ్డియా మాధ్యమం ఎక్స్ వేదికగా అభిజీత్ దీప్కే వెల్లడించారు. తనకు టైఫాయిడ్ వచ్చిందని, చికిత్స తీసుకుంటున్నట్లు తెలిపారు. ఇటీవల వైద్య పరీక్షలు చేయించగా వ్యాధి నిర్ధారణ అయినట్లు చెప్పారు. ప్రస్తుతం రోజుకు రెండుసార్లు ఇంట్రావీనస్ చికిత్స తీసుకుంటున్నట్లు దీప్కే పేర్కొన్నారు. తాను అనారోగ్యానికి గురైనా విద్యా వ్యవస్థలో జవాబుదారీ తనం కోరుతూ చేపట్టిన నిరసన దీక్ష మాత్రం కొనసాగుతుందని చెప్పారు. అలాగే, నీట్ పేపర్ లీక్ ఘటనకు బాధ్యత వహిస్తూ ంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాల్సిందేనని అభిజీత్ తన వీడియో సందేశంలో తేల్చి చెప్పారు. మరోవైపు, దీప్కేతో పాటు పలువురు సీజేపీ మద్దతుదారులు, కార్యకర్తలు డా అనారోగ్యానికి గురైనట్లు తెలుస్తోంది. 'అందరికీ నమస్కారం. కొన్ని రోజులుగా నా ఆరోగ్యం బాగోలేదని వ్ఞ అందరికీ తెలుసు. అందు రక్త పరీక్షలు చేయించాను. రిపోర్టుల్లో టైఫాయిడ్ అని నిర్ధారణ అయింది. చికిత్స కొనసాగుతోంది. నాకు ప్రతి ఉదయం, సాయంత్రం ఐవీ డ్రిప్స్ పెడుతున్నారు. దేశవ్యాప్తంగా శాంతియుతంగా నిరసన తెలుపుతున్న బొద్దింకలందరికీ నేను నిజంగా ధన్యవాదాలు చెప్పాలనుకుంటున్నా. వ్ఞవల్లే ఈ ఉద్యమం ఇంత విజయవంతమైంది. వ్ఞ అందరికీ చాలా చాలా ధన్యవాదాలు. ఈ ఉద్యమాన్ని ఇంత పెద్ద విజయంగా మార్చినందుకు వ్ఞ అందరికీ అభినందనలు. నీట్ పేపర్ లీక్ వివాదంపై ంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా కోరుతూ చేపట్టిన ఉద్యమం కొనసాగుతుంది' అని అభిజీత్ దీప్కే స్పష్టం చేశారు.

## మోదీ మొండి వైఖరికి దక్కిన ఓటమి

కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే

**న్యూఢిల్లీ :** ధర్మేంద్ర ప్రధాన్ తన పదవికి రాజీనామా చేశారు. దీనిపై తాజాగా కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే స్పందించారు. దేశంలోని విద్యార్థుల గొంతుక ఎట్టలకు అహంకారపూరిత ప్రభుత్వ గడపను తాకిందని ఖర్గే వ్యాఖ్యానించారు. విద్యావ్యవస్థ ప్రక్షాళనను కోరుతూ దేశవ్యాప్తంగా వీధుల్లోకి వచ్చి గళమెత్తిన లక్షలాది మంది యువత సాధించిన విజయమిదని ఆయన 'ఎక్స్' వేదికగా పేర్కొన్నారు. ఇది సత్యానికి లభించిన విజయమని, ప్రధాని మోదీ మొండి వైఖరికి దక్కిన ఓటమి అని వ్యాఖ్యానించారు. అవినీతిమయమైన ఈ ప్రభుత్వం కారణంగా నష్టపోయిన కుటుంబాలు అన్నింటిదీ ఈ విజయమని పేర్కొన్నారు. విద్యార్థుల ప్రయోజనాల పరిరక్షణ కోసం పార్లమెంటు నుంచి వీధుల వరకు ఏకతాటిపై నిలిచి పోరాడిన ప్రతిపక్షాల ఐక్యతే ఈ



విజయానికి కారణమని ఆయన స్పష్టంచేశారు. ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాపై నటి ప్రియాంక చోప్రా సామాజిక మాధ్యమాల వేదికగా స్పందించారు. విద్యార్థుల పోరాటాన్ని ప్రస్తావిస్తూ.. ఇది తమ డిమాండ్ల కోసం దృఢంగా నిలబడి నిరసన తెలిపిన యువతకు, ప్రజాస్వామ్యానికి దక్కిన భారీ విజయమని ఆమె పేర్కొన్నారు. ఈ పోస్టు క్షణాల్లో వైరల్ కాగా దీనిపై ప్రియాంక చోప్రా స్పందిస్తూ 'నమస్కారం', 'లవ్' ఎమోజీలను జతచేసి తన మద్దతు చాటారు.

## ధర్మేంద్ర రాజీనామాతో జంతర్‌మంతర్ వద్ద ఉద్రిక్తత

- మరోమారు రెచ్చిపోయి పోలీసులపై రాళ్ల దాడి
- ఇద్దరు పోలీసులకు తీవ్ర గాయాలు
- సంబరాల్లో మునిగిపోయిన విద్యార్థులు

**న్యూఢిల్లీ :** కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా ప్రకటించిన వెంటనే ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద తీవ్ర ఉద్రిక్తత చోటుచేసుకుంది. నిరసనకారులు పోలీసులపై రాళ్ల దాడికి దిగారు. నిరసనకారుల రాళ్లదాడిలో ఇద్దరు పోలీసులు గాయపడ్డారు. వారి తలలకు తీవ్ర గాయాలు అయ్యాయి. గాయపడ్డ పోలీసులను వెంటనే ఆస్పత్రికి తరలించారు. పరిస్థితిని అదుపు చేసేందుకు పోలీసులు భాష్పవాయు గోళాలు ప్రయోగించారు. నిరసనకారులపై లాఠీఛార్జ్ చేశారు. ఈ నేపథ్యంలోనే జంతర్ మంతర్ వద్ద అదనపు బలగాలు మోహరించాయి. ప్రస్తుతం అక్కడి పరిస్థితి అదుపులోనే ఉన్నట్లు సమాచారం. మరోవైపు విద్యార్థులు సంబరాల్లో మునిగిపోయారు. అభిజిత్‌ను అభినందిస్తూ భుజాలపైకి ఎత్తుకున్నారు. విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాపై కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) వ్యవస్థాపకుడు అభిజీత్ దిప్కే హర్షం వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్యం, విద్యార్థులు సాధించిన విజయంగా పేర్కొన్నారు. నీట్ పేపర్ లీక్ వివాదంపై కొన్ని వారాలుగా కొనసాగిన నిరసనల ఫలితంగా ంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకునేలా విద్యార్థులు ఒత్తిడి తెచ్చారని అన్నారు. ప్రజాస్వామ్య విలువలకు, దేశవ్యాప్తంగా ఉన్న విద్యార్థుల సామూహిక సంకల్పానికి లభించిన విజయమని ఆయన అభివర్ణించారు. కాగా, నిరంతర శాంతియుత నిరసనలు మార్పును తీసుకురాగలవని చెప్పడానికి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా ఒక నిదర్శనమని అభిజీత్ దిప్కే తెలిపారు. 'ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేశారు. వ్ఞరు భయపడకపోతే, ఈ ప్రభుత్వానికి తలొగ్గకపోతే, మనం ఎవరితోనైనా రాజీనామా చేయించగలమని చెప్పడానికి ఇది నిదర్శనం' అని అన్నారు. అలాగే నీట్ పేపర్ లీక్ వివాదం తర్వాత ఆత్మహత్య చేసుకున్న విద్యార్థుల పేర్లను దీప్కే గుర్తు చేసుకున్నారు. వారి స్మృతి కోసం రెండు నిమిషాల పాటు మౌనం పాటించాలని నిరసనకారులను కోరారు. అనంతరం ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాపై నిరసన ప్రాంగణంలో విద్యార్థుల సంబరాలు హోరెత్తాయి. విద్యావ్యవస్థపై లోపాలను ఎత్తిచూపుతూ పుట్టుకొచ్చిన పార్టీనే సీజేపీ సరిగ్గా రెండు నెలల క్రితం అభిజీత్ దీప్కే దీనిని ఏర్పాటు చేశారు. కొన్ని గంటల్లోనే ఇంటర్నెట్‌లో దాని పేరు మార్మోగిపోయింది. తర్వాత నీట్ పేపర్ లీక్‌కు బాధ్యత వహిస్తూ ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలనే డిమాండ్‌తో దీప్కే జంతర్ మంతర్ వద్ద ప్రారంభించిన నిరసనలకు భారీ సంఖ్యలో యువత స్పందించింది. వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు నిరసన వేదికవద్దకు వచ్చి మద్దతు తెలిపారు. జులై 20న 'చలో పార్లమెంట్' మార్చ్, ప్రధాన్ రాజీనామా నుంచి సీజేపీ వెనక్కి తగ్గకపోవడంతో ప్రభుత్వం దిగిరావాల్సి వచ్చింది. ఈ పరిణామాల్లో కీలకంగా వ్యవహరించిన 30 ఏళ్ల దీప్కే.. మహారాష్ట్రలోని పుణెలో జర్నలిజం చదివారు. అమెరికాలోని బోస్టన్ యూనివర్సిటీ నుంచి పబ్లిక్ రిలేషన్స్‌లో మాస్టర్స్ చేశారు.



## పాక్ హాకీ జట్టు గందరగోళం

- భారత్ మ్యాచ్‌లో నిబంధనల ఉల్లంఘన
- ఐదుగురి బదులు ఆరుగురు ఆటగాళ్లతో బరిలోకి దిగిన దాయాది
- అంపైర్ల చర్యతో ముగ్గురికే పరిమితమైన జట్టు
- భారత్‌కు ఎనిమిది గోల్స్ అవకాశం
- ఘటనపై కోచ్‌లను వివరణ కోరిన పాకిస్థాన్ హాకీ సమాఖ్య

**లాహోర్:** ఒమాన్‌లోని మస్కట్‌లో జరుగుతున్న అంతర్జాతీయ ఫైవ్-ఎ-సైడ్ హాకీ టోర్నీలో భారత్‌తో జరిగిన మ్యాచ్‌లో పాకిస్థాన్ హాకీ జట్టు యాజమాన్యం చేసిన నిర్లక్ష్యం చర్చనీయాంశంగా మారింది. ఐదుగురు ఆటగాళ్లు మాత్రమే మైదానంలో ఉండాల్సిన నిబంధన ఉన్నప్పటికీ, పాకిస్థాన్ జట్టు ఆరుగురు ఆటగాళ్లతో ఆటను ప్రారంభించింది. మ్యాచ్ ప్రారంభమైన వెంటనే ఈ పొరపాటును గుర్తించిన అంపైర్లు ఇద్దరు పాకిస్థాన్ ఆటగాళ్లను మైదానం వెలుపలకు పంపించారు. దీంతో కొంతసేపు పాకిస్థాన్ కేవలం ముగ్గురు ఆటగాళ్లతోనే ఆడాల్సి వచ్చింది. ఈ పరిస్థితిని సద్వినియోగం చేసుకున్న భారత్ వరుసగా ఎనిమిది గోల్స్ నమోదు చేసి ఆధిపత్యం చాటింది.

### కోచ్‌లపై సమాఖ్య ఆగ్రహం

ఈ ఘటనపై పాకిస్థాన్ హాకీ సమాఖ్య (పీఎచ్‌ఎఫ్) తాత్కాలిక అధ్యక్షుడు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసినట్లు సమాచారం. ప్రధాన కోచ్ తాహిర్ జమాన్‌తో పాటు కోచ్‌లు రెహాన్ బట్, కమర్ ఇబ్రహీం, ఉమర్ భుట్టాలను వివరణ కోరినట్లు తెలుస్తోంది. కోచ్‌ల సూచనలను కొందరు ఆటగాళ్లు సరిగా అర్థం చేసుకోకపోవడం వల్లే ఈ పొరపాటు జరిగిందని జట్టు యాజమాన్యం వివరణ ఇచ్చినట్లు సమాచారం. పాకిస్థాన్ హాకీ జట్టు ఇలాంటి తప్పిదం చేయడం ఇదే తొలిసారి కాదు. 2022 ఆసియా కప్‌లో జపాన్‌తో జరిగిన కీలక మ్యాచ్‌లో 11 మంది బదులు 12 మంది ఆటగాళ్లను మైదానంలోకి పంపడంతో చివర్లో సాధించిన సమం చేసే గోల్‌ను అంపైర్లు రద్దు చేశారు. ఆ పొరపాటు కారణంగా పాకిస్థాన్ 2023 హాకీ ప్రపంచకప్‌కు అర్హత కోల్పోయింది. ఆ ఘటన అనంతరం ప్రధాన కోచ్ ఖ్వాజా జునైద్‌పై జీవితకాల నిషేధం విధించినప్పటికీ, తర్వాత దానిని ఎత్తివేసి ఆయనను తిరిగి సీనియర్ జట్టు మేనేజ్‌మెంట్‌లో చేర్చారు.

# టీమిండియా ఆల్‌రౌండ్ షో

- జింబాబ్వేపై రెండో టీ20లో 90 పరుగుల ఘన విజయం
- మరో మ్యాచ్ మిగిలి ఉండగానే 2-0తో సిరీస్ సొంతం
- ఇషాన్ కిషన్ (81), తిలక్ వర్మ (60 నాటౌట్) అర్ధశతకాలు బౌలర్ల అద్భుత ప్రదర్శన





**హరారే:** బ్యాటింగ్, బౌలింగ్ విభాగాల్లో సమష్టిగా రాణించిన టీమిండియా జింబాబ్వేపై రెండో టీ20లో 90 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. ఈ విజయంతో మూడు మ్యాచ్‌ల సిరీస్‌ను మరో మ్యాచ్ మిగిలి ఉండగానే 2-0తో కైవసం చేసుకుంది. వరుసగా ఐర్లాండ్, ఇంగ్లాండ్‌లపై టీ20 సిరీస్‌లు కోల్పోయిన తర్వాత కొత్త కెప్టెన్ శ్రేయస్ అయ్యర్‌కు ఈ విజయం విశేష ఊరటనిచ్చింది. ముందుగా బ్యాటింగ్ చేసిన భారత్ 5 వికెట్ల నష్టానికి 219 పరుగుల భారీ స్కోరు చేసింది. 29 పరుగులకే రెండు వికెట్లు కోల్పోయిన క్లిష్ట పరిస్థితిలో ఇషాన్ కిషన్, కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ (25) మూడో వికెట్‌కు 66 పరుగులు జోడించి ఇన్నింగ్స్‌ను నిలబెట్టారు. అనంతరం తిలక్ వర్మతో కలిసి ఇషాన్ నాలుగో వికెట్‌కు 94 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పి జట్టు స్కోరును భారీ స్థాయికి చేర్చాడు. ఇషాన్ 81 పరుగులతో మెరవగా, తిలక్ వర్మ కేవలం 23 బంతుల్లో అర్ధశతకం పూర్తి చేసి 60 పరుగులతో అజేయంగా నిలిచాడు. చివరి ఐదు ఓవర్లలో భారత్ ఏకంగా 61 పరుగులు రాబట్టింది.

### తొమ్మిది ఓవర్లలోనే ఐదు వికెట్లు

220 పరుగుల భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన జింబాబ్వేకు బ్రియాన్ బెన్నెట్ (32) దూకుడుగా ఆరంభం ఇచ్చినా, భారత బౌలర్లు వెంటనే పుంజుకుని ప్రత్యర్థిని కట్టడి చేశారు. తొమ్మిది ఓవర్లలోనే ఐదు వికెట్లు కోల్పోయిన జింబాబ్వే తిరిగి కోలుకోలేకపోయింది. ర్యాన్ బర్ల్, తాడి మరుమాని స్వల్పంగా ప్రతిఘటించినా ఫలితం లేకపోయింది. చివరకు ఆ జట్టు 129 పరుగులకు ఆలౌటైంది. భారత్ తరఫున అభిషేక్ శర్మ 3 వికెట్లతో సత్తా చాటగా, యశ్ ఠాకూర్, ప్రిన్స్ యాదవ్ చెరో రెండు వికెట్లు తీశారు. అయితే బౌలింగ్ సందర్భంగా ప్రిన్స్ యాదవ్ హ్యామ్‌స్ట్రింగ్ గాయంతో మైదానం వీడడం జట్టుకు స్వల్ప ఆందోళన కలిగించింది. అయినప్పటికీ అన్ని విభాగాల్లో పూర్తి ఆధిపత్యం ప్రదర్శించిన భారత్ మరో మ్యాచ్ మిగిలి ఉండగానే సిరీస్‌ను తన ఖాతాలో వేసుకుంది.

## సచిన్ సివాచ్ శుభారంభం

- కెనడా బాక్సర్ కియోమా అల్-అహ్మదియెహ్‌పై 4-1తో విజయం
- ప్రీక్వార్టర్స్‌లోకి దూసుకెళ్లిన భారత బాక్సర్

**గ్లాస్గో:** కామన్వెల్త్ గేమ్స్ బాక్సింగ్ పోటీల్లో భారత్‌కు పతక ఆశలు రేకెత్తిస్తున్న స్టార్ బాక్సర్ సచిన్ సివాచ్ శుభారంభం చేశాడు. శనివారం జరిగిన పురుషుల తొలి రౌండ్ పోరులో కెనడాకు చెందిన కియోమా అల్-అహ్మదియెహ్పై 4-1 స్ప్లిట్ డెసిషన్‌తో గెలిచి ప్రీక్వార్టర్ ఫైనల్ (రౌండ్-16)కు అర్హత సాధించాడు. తదుపరి పోరులో ఇంగ్లండ్‌కు చెందిన విలియమ్ హ్యాయిట్‌తో తలపడనున్నాడు. పోటీ ఆరంభంలో కెనడా బాక్సర్ దూకుడుగా ఆడడంతో సచిన్ కాస్త వెనుకబడినట్లు కనిపించాడు. అయితే గతంలో స్పెయిన్‌లో జరిగిన బాక్సామ్ టోర్నమెంట్, కజకిస్థాన్‌లో జరిగిన ప్రపంచకప్‌లో ఇదే ప్రత్యర్థిని ఓడించిన అనుభవాన్ని వినియోగించుకొని క్రమంగా పుంజుకున్నాడు. కచ్చితమైన కౌంటర్ పంచ్‌లు, చురుకైన ఫుట్‌వర్క్‌తో మ్యాచ్‌పై పట్టు సాధించాడు. తొలి రౌండ్‌ను స్వల్ప ఆధిక్యంతో ముగించిన సచిన్, రెండో రౌండ్‌లో ఐదు గురు న్యాయనిర్ణేతల నుంచి 10-9 స్కోరు సాధించి స్పష్టమైన ఆధిక్యం ఏర్పరుచుకున్నాడు. చివరి రౌండ్ లో అల్-అహ్మదియెహ్ తీవ్రంగా ప్రతిఘటించినా, ఒత్తిడిని సమర్థం గా ఎదుర్కొని కీలక పంచ్‌లు సంధించిన సచిన్ 4-1 తేడాతో విజయాన్ని ఖాయం చేసుకున్నాడు. మ్యాచ్ అనంతరం సచిన్ మాట్లాడు తూ.. ఇది కఠినమైన పోరే. గతంలో అతడిని రెండు సార్లు ఓడించడంతో నాలో ఆత్మవిశ్వాసం ఉంది. కామన్వెల్త్ గేమ్స్‌లో ఈ విజయం నాకు ఎంతో కీలకమని ఇప్పుడు తదుపరి పోరుపైనే దృష్టి పెట్టాను అని పేర్కొన్నాడు.



## ప్రపంచ జూనియర్ స్క్వాష్ చాంపియన్‌గా అనహత్ సింగ్

- చరిత్ర సృష్టించిన భారత యువ సంచలనం
- ఫైనల్‌లో ఈజిప్టు క్రీడాకారిణి రుకయ్యా సలేంపై వరుస గేమ్‌ల్లో విజయం
- ప్రపంచ జూనియర్ స్క్వాష్ టైటిల్ గెలిచిన తొలి భారతీయురాలు

**ఒంటారియో:** భారత యువ స్క్వాష్ స్టార్ అనహత్ సింగ్ చరిత్ర సృష్టించింది. ప్రపంచ జూనియర్ స్క్వాష్ వ్యక్తిగత ఛాంపియన్‌షిప్‌లో మహిళల విభాగంలో విజేతగా నిలిచి, ప్రపంచ జూనియర్ స్క్వాష్ టైటిల్‌ను గెలిచిన తొలి భారతీయురాలిగా రికార్డు నెలకొల్పింది. శనివారం జరిగిన ఫైనల్లో ప్రపంచ 20వ ర్యాంకర్, టాప్ సీడ్ అయిన అనహత్ సింగ్ ఈజిప్టుకు చెందిన రుకయ్యా సలేంపై పూర్తి ఆధిపత్యం ప్రదర్శించింది. కేవలం మూడు గేమ్‌ల్లోనే 11-3, 11-7, 11-9 తేడాతో విజయం సాధించి విశ్వవిజేతగా అవతరించింది. గతేడాది ఇదే టోర్నీలో సెమీఫైనల్ వరకు చేరి కాంస్య పతకంతో సరిపెట్టుకున్న అనహత్, ఈసారి ఒక్క అడుగు ముందుకేసి టైటిల్‌ను కైవసం చేసుకుంది.



# ఫోన్‌పే ఆదాయం రూ.7,920 కోట్లు

- గతేడాదితో పోలిస్తే రూ.815 కోట్ల అదనపు ఆదాయం
- 11.47 శాతం వృద్ధి సాధించిన డిజిటల్ చెల్లింపుల సంస్థ

**న్యూఢిల్లీ:** దేశంలోని ప్రముఖ డిజిటల్ చెల్లింపుల సంస్థ ఫోన్‌పే 2025-26 ఆర్థిక సంవత్సరంలో రూ.7,920 కోట్ల కన్సాలిడేటెడ్ ఆదాయాన్ని నమోదు చేసింది. రిజిస్ట్రార్ ఆఫ్ కంపెనీస్ (ఆర్‌వోసీ)కు సమర్పించిన ఆర్థిక నివేదికల ప్రకారం, గత ఏడాదితో పోలిస్తే ఆదాయం రూ.815 కోట్లు పెరిగి 11.47 శాతం వృద్ధి సాధించింది. ఈ ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన యూపీఐ డిజిటల్ ఇన్సెంటివ్ నిధులను కేంద్ర ప్రభుత్వం ఇంకా విడుదల చేయకపోవడంతో ఆ ఆదాయాన్ని ప్రస్తుత ఆర్థిక ఫలితాల్లో పరిగణనలోకి తీసుకోలేదని సంస్థ వెల్లడించింది. ఆ మొత్తం ఎఫ్‌వై27 ఆర్థిక ఫలితాల్లో నమోదు కానుంది. సాధారణ కార్యకలాపాల ప్రాతిపదికన నికర నష్టం రూ.1,377 కోట్లుగా ఉండగా, మొత్తం కన్సాలిడేటెడ్ నష్టం రూ.2,792 కోట్లకు చేరింది. ఈఎస్‌ఓపీ వ్యయాలు, గుడ్‌విల్ విలువ తగ్గింపు, అనుబంధ సంస్థలో కొంత వాటా విక్రయం, నిలిపివేసిన వ్యాపారాల నష్టాలు వంటి ఒకేసారి నమోదైన అంశాలు ఫలితాలపై ప్రభావం చూపినట్లు సంస్థ తెలిపింది. చెల్లింపుల సేవలతో పాటు బీమా బ్రోకింగ్, వెల్త్ మేనేజ్‌మెంట్, రుణాల పంపిణీ, పేమెంట్ అగ్రిగేషన్ రంగాల్లోనూ ఫోన్‌పే కార్యకలాపాలను విస్తరిస్తోంది. 2015లో ప్రారంభమైన ఈ సంస్థ ప్రస్తుతం దేశవ్యాప్తంగా 70 కోట్లకు పైగా నమోదిత వినియోగదారులు, 5 కోట్లకు పైగా వ్యాపారులను కలిగి ఉండగా, టియర్-2, టియర్-3, టియర్-4 నగరాల్లో డిజిటల్ చెల్లింపుల విస్తరణలో కీలక పాత్ర పోషిస్తోంది. సంస్థలో వాల్‌మార్ట్ 73.33 శాతం వాటాతో ప్రధాన వాటాదారుగా కొనసాగుతోంది.







# ఐడీఎఫ్‌సీ ఫస్ట్ బ్యాంక్ ఆర్థిక ఫలితాలు అదుర్స్

- రికార్డు స్థాయిలో రూ.1,075 కోట్ల నికర లాభం
- 20.6 శాతం రుణాల వృద్ధి
- ఆస్తుల నాణ్యత బలోపేతం.. ఎన్‌పీఏలు మరింత తగ్గింపు

**ముంబై:** ప్రైవేట్ రంగానికి చెందిన ఐడీఎఫ్‌సీ ఫస్ట్ బ్యాంక్ 2026-27 ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలో (ఏప్రిల్-జూన్) రూ.1,075 కోట్ల నికర లాభం (పీఏటీ) నమోదు చేసి రికార్డు సృష్టించింది. గత ఏడాది ఇదే కాలంతో పోలిస్తే లాభం 132.4 శాతం పెరిగినట్లు బ్యాంకు వెల్లడించింది. జూన్ 30 నాటికి బ్యాంకు మొత్తం కస్టమర్ వ్యాపారం (రుణాలు, డిపాజిట్లు) రూ.6,04,776 కోట్లకు చేరి 18.6 శాతం వార్షిక వృద్ధి నమోదు చేసింది. రుణాల విలువ రూ.3,05,370 కోట్లకు చేరి 20.6 శాతం, కస్టమర్ డిపాజిట్లు రూ.2,99,405 కోట్లకు చేరి 16.6 శాతం పెరిగాయి. ముఖ్యంగా గృహ, వాహన, కార్పొరేట్, వినియోగదారుల రుణాల విభాగాలు ఈ వృద్ధికి దోహదపడ్డాయి. బ్యాంకు ఆస్తుల నాణ్యత కూడా మరింత మెరుగుపడింది. గ్రాస్ ఎన్‌పీఏ 1.97 శాతం నుంచి 1.51 శాతానికి, నెట్ ఎన్‌పీఏ 0.55 శాతం నుంచి 0.44 శాతానికి తగ్గాయి. రిటైల్, వ్యవసాయ, ఎంఎస్‌ఎంఈ (రామ్) రుణాల విభాగంలోనూ ఎన్‌పీఏలు తగ్గుముఖం పట్టాయి.

### 24.6% పెరిగిన కరెంట్ ఖాతా డిపాజిట్లు

కరెంట్ ఖాతా డిపాజిట్లు 24.6 శాతం పెరిగి రూ.1,58,492 కోట్లకు చేరగా, దీని నిష్పత్తి 50.8 శాతంగా నమోదైంది. నికర వడ్డీ మార్జిన్ (ఎన్ఐఎం) 5.96 శాతానికి, మూలధన సమృద్ధి నిష్పత్తి 15.05 శాతానికి చేరింది. అలాగే మైక్రో ఫైనాన్స్ రుణాలకు సంబంధించి సీజీఎఫ్‌ఎంయూ పథకం కింద రూ.514.8 కోట్ల క్లెయిమ్ అందుకున్న బ్యాంకు, భౌగోళిక-ఆర్థిక అనిశ్చిత పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని రూ.515 కోట్ల అత్యవసర ప్రొవిజన్‌ను కూడా కేటాయించింది. దేశవ్యాప్తంగా 3.9 కోట్ల మంది ఖాతాదారులకు 1,155 శాఖల

# రిలయన్స్ డిజిటల్‌లో శాంసంగ్ కొత్త ఫోన్లు

- గెలాక్సీ జెడ్ ఫోల్డ్8 అల్ట్రా, ఫోల్డ్8, ఫ్లిప్8 ప్రీ-ఆర్డర్ల ప్రారంభం
- నెలకు రూ.6వేల ఈఎంఐ చెల్లించి కొనుగోలు చేసే అవకాశం




**ముంబై:** శాంసంగ్ తాజా ఫోల్డబుల్ స్మార్ట్‌ఫోన్‌లైన గెలాక్సీ జెడ్ ఫోల్డ్8 అల్ట్రా, గెలాక్సీ జెడ్ ఫోల్డ్8, గెలాక్సీ జెడ్ ఫ్లిప్8లను దేశవ్యాప్తంగా తమ స్టోర్లు, ఆన్‌లైన్ వేదికలో అందుబాటులోకి తీసుకొచ్చినట్లు ప్రముఖ ఎలక్ట్రానిక్స్ రిటైలర్ రిలయన్స్ డిజిటల్ ప్రకటించింది. వినియోగదారులు నెలకు రూ.6,000 నుంచి ప్రారంభమయ్యే ఈఎంఐతో ఈ ఫోన్లను ప్రీ-ఆర్డర్ చేసుకునే అవకాశం కల్పించింది.

గెలాక్సీ ఏఐ ఆధారిత ఫీచర్లు, ప్రీమియం డిజైన్, శక్తివంతమైన పనితీరుతో రూపొందించిన ఈ కొత్త ఫోల్డబుల్ సిరీస్ పని, వినోదం, కంటెంట్ సృష్టి, కమ్యూనికేషన్ అవసరాలకు అనుగుణంగా మెరుగైన అనుభవాన్ని అందిస్తుందని సంస్థ తెలిపింది. ఈ సిరీస్‌లో అత్యంత ప్రీమియం మోడల్ గెలాక్సీ జెడ్ ఫోల్డ్8 అల్ట్రాలో 8 అంగుళాల డైనమిక్ అమోలెడ్ 2ఎక్స్ డిస్‌ప్లే, 200 మెగాపిక్సెల్ కెమెరా, స్నాప్‌డ్రాగన్ 8 ఎలైట్ జెన్-5 ఫర్ గెలాక్సీ ప్రాసెసర్, 5,000 ఎంఏహెచ్ బ్యాటరీ ఉన్నాయి. గెలాక్సీ జెడ్ ఫోల్డ్8లో 7.6 అంగుళాల ప్రధాన డిస్‌ప్లే, గెలాక్సీ ఏఐ ఆధారిత మల్టీటాస్కింగ్ ఫీచర్లు ఉండగా, గెలాక్సీ జెడ్ ఫ్లిప్8లో 6.9 అంగుళాల డిస్‌ప్లే, మెరుగైన ఫ్లెక్స్‌విండో, 50 మెగాపిక్సెల్ కెమెరా అందుబాటులో ఉన్నాయి. వినియోగదా రులు సమీపంలోని రిలయన్స్ డిజిటల్ స్టోర్లలో ఫోన్లను ప్రత్యక్షంగా పరిశీలించి, ప్రత్యేక ప్రారంభ ఆఫర్లతో ప్రీ-ఆర్డర్ చేసుకోవచ్చని సంస్థ పేర్కొంది. అన్ని మోడళ్లు రిలయన్స్ డిజిటల్ ఆన్‌లైన్ ప్లాట్‌ఫారమ్‌లో కూడా అందుబాటులో ఉంటాయని వెల్లడించింది.

## రేపే అడ్వాన్స్ టెక్నోఫోర్జ్ ఎస్ఎంఈ ఐపీఓ

- షేరు ధర రూ.95.. రూ.24 కోట్ల సమీకరణే లక్ష్యం
- యంత్రాల కొనుగోలు, వర్కింగ్ క్యాపిటల్, రుణ చెల్లింపులకు నిధుల వినియోగం

**న్యూఢిల్లీ:** గుజరాత్‌కు చెందిన యంత్రాల విడిభాగాల తయారీ సంస్థ అడ్వాన్స్ టెక్నోఫోర్జ్ లిమిటెడ్ రూ.24 కోట్ల సమీకరణ లక్ష్యంతో తన ఎస్ఎంఈ ఐపీఓను సోమవారం ప్రారంభించనుంది. 25,29,600 తాజా ఈక్విటీ షేర్లను ఒక్కోటి రూ.95 స్థిర ధరకు జారీ చేయనున్న ఈ ఇష్యూ జూలై 29న ముగియనుండగా, ఆగస్టు 3న బీఎస్ఈ ఎస్ఎంఈ ప్లాట్‌ఫారంపై షేర్లు లిస్టయ్యే అవకాశం ఉంది. ఐపీఓ ద్వారా సమీకరించే నిధుల్లో రూ.7.19 కోట్లను ప్రస్తుత తయారీ యూనిట్‌లో కొత్త యంత్రాల కొనుగోలు, ఏర్పాటుకు, రూ.7.25 కోట్లను వర్కింగ్ క్యాపిటల్ అవసరాలకు, రూ.2.40 కోట్లను రుణాల చెల్లింపులకు వినియోగించనున్నారు. మిగిలిన నిధులను సాధారణ కార్పొరేట్ అవసరాలకు కేటాయించనున్నట్లు సంస్థ వెల్లడించింది. ఐపీఓ ద్వారా ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచడంతో పాటు సంస్థ ఆర్థిక బలాన్ని మరింత మెరుగుపరచాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు మేనేజింగ్ డైరెక్టర్ నీలేశ్ శంభుభాయ్ మోలియా తెలిపారు. 2025-26 ఆర్థిక సంవత్సరంలో సంస్థ రూ.50.04 కోట్ల కార్యకలాపాల ఆదాయం, రూ.4.06 కోట్ల పన్ను అనంతర లాభం (పీఏటీ) నమోదు చేసింది. ఈ ఐపీఓకు సన్ క్యాపిటల్ అడ్వైజరీ సర్వీసెస్ బుక్-రన్నింగ్ లీడ్ మేనేజర్‌గా వ్యవహరిస్తోంది.





# మళ్లీ బుల్లితెరపైకి అవికా గోర్?

చిన్నారి పెళ్లికూతురు సీరియల్‌తో దేశవ్యాప్తంగా గుర్తింపు తెచ్చుకున్న నటి అవికా గోర్ మరోసారి వార్తల్లో నిలిచారు. టెలివిజన్‌లో స్టార్‌డమ్ సంపాదించిన ఆమె ఆ తర్వాత సినిమాలు, వెబ్‌సిరీస్‌లతో ప్రేక్షకులను అలరించారు. అయితే ఇప్పుడు ఆమె మళ్లీ బుల్లితెరపైకి రాబోతున్నారనే ప్రచారం సోషల్ మీడియాలో జోరుగా సాగుతోంది. దీనికి కారణం అవికా తాజాగా సోషల్ మీడియాలో చేసిన ఓ పోస్ట్. ప్రయాణం మొదలుపెట్టిన చోటుకే మళ్లీ చేరుకోవడం ఎంతో అందమైన విషయం. జీవితం కొన్నిసార్లు మనల్ని మన మూలాల దగ్గరకు తీసుకెళ్తుంది. అది వెనక్కి వెళ్లడం కాదు... కొత్త దృష్టితో వాటిని అర్థం చేసుకునేంతగా మనం ఎదిగామని చెప్పే సంకేతం అంటూ ఆమె రాసుకొచ్చారు.

ఈ వ్యాఖ్యలు అభిమానుల్లో ఆసక్తిని పెంచాయి. మూలాల దగ్గరకు తిరిగి రావడం అంటే మళ్లీ టెలివిజన్ రంగంలోకి అడుగుపెట్టబోతున్నారనే సంకేతమేనా అంటూ నెటిజన్లు చర్చించుకుంటున్నారు. సోషల్ మీడియాలో ఆమె పోస్ట్ వైరల్ కావడంతో అభిమానులు కొత్త ప్రాజెక్ట్‌పై అంచనాలు వేస్తున్నారు. ఈ ప్రచారానికి మరో కారణం కూడా ఉంది. ఇటీవల అవికా గోర్ ప్రముఖ టెలివిజన్ నిర్మాణ సంస్థ ఎస్‌జే స్టూడియోస్ కార్యాలయాన్ని సందర్శించినట్లు వార్తలు వచ్చాయి. అప్పటి నుంచే ఆమె కొత్త సీరియల్‌కు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారనే ప్రచారం మొదలైంది. ఇప్పుడు ఆమె చేసిన పోస్ట్‌తో ఆ ఊహాగానాలు మరింత బలపడ్డాయి.

# మంగళవారం మూవీకి సీక్వెల్



తెలుగు సినీ పరిశ్రమలో తనదైన మేకింగ్ స్టైల్‌తో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న దర్శకుడు అజయ్ భూపతి మరోసారి ప్రేక్షకులను థ్రిల్ చేసేందుకు సిద్ధమవుతున్నారు. 'ఆర్ఎక్స్ 100' సినిమాతో దర్శకుడిగా సంచలన విజయాన్ని అందుకున్న ఆయన, 'మహాసముద్రం' తో నిరాశపరిచినా, 'మంగళవారం' చిత్రంతో మళ్లీ బ్లాక్‌బస్టర్ హిట్ సాధించారు. గ్రామీణ నేపథ్యంలో తెరకెక్కిన ఆ మిస్టరీ థ్రిల్లర్ ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకుంది. ప్రస్తుతం అజయ్ భూపతి దర్శకత్వంలో రూపొందిన 'శ్రీనివాస మంగాపురం' చిత్రం జూలై 30న ప్రేక్షకుల ముందుకు రానుంది. జయకృష్ణ ఘట్టమనేని హీరోగా పరిచయం అవుతున్న ఈ సినిమాలో రషా తడానీ హీరోయిన్‌గా నటిస్తుండగా, మోహన్ బాబు, నరేష్, బ్రహ్మాజీ కీలక పాత్రలు పోషించారు. ఈ సినిమా ప్రమోషన్లలో భాగంగా పాల్గొన్న ఇంటర్వ్యూలో అజయ్ భూపతి తన తదుపరి ప్రాజెక్ట్‌పై ఆసక్తికర విషయాలు వెల్లడించారు.'మంగళవారం' చిత్రానికి సీక్వెల్‌పై వస్తున్న వార్తలకు అజయ్ భూపతి అధికారికంగా స్పందించారు. 'మంగళవారం 2' తప్పకుండా తెరకెక్కుతుంది. ఈసారి ప్రేక్షకులు ఊహించని స్థాయిలో కథను సిద్ధం చేస్తున్నాం. మొదటి భాగానికి పూర్తి భిన్నంగా, మరింత థ్రిల్లింగ్ అనుభూతిని అందించేలా సినిమా ఉంటుంది' అని తెలిపారు. ఈసారి కథలో సూపర్ నేచురల్ అంశాలకు పెద్దపీట వేస్తున్నామని అజయ్ భూపతి వెల్లడించారు. ప్రతి పాత్ర, ప్రతి సంఘటన ప్రేక్షకులను చివరి వరకు ఉత్కంఠకు గురిచేసేలా కథను రూపొందిస్తున్నామని చెప్పారు. ప్రస్తుతం 'శ్రీనివాస మంగాపురం' పనుల్లో పూర్తిగా బిజీగా ఉన్నానని, ఆ సినిమా విడుదలైన తర్వాత పూర్తిస్థాయిలో 'మంగళవారం 2' స్క్రిప్ట్‌పై దృష్టి పెడతానని తెలిపారు. ఫిల్మ్ నగర్ వర్గాల సమాచారం ప్రకారం, 'మంగళవారం 2' కథను అజయ్ భూపతి దర్శకుడు కొరటాల శివకు వినిపించినట్లు తెలుస్తోంది. కథ నచ్చడంతో ఆయన తన నిర్మాణ సంస్థ యువసుధా ఆర్ట్స్ బ్యానర్‌పై ఈ చిత్రాన్ని నిర్మించేందుకు ఆసక్తి చూపుతున్నారనే ప్రచారం జరుగుతోంది. అజయ్ భూపతి తాజా వ్యాఖ్యలతో 'మంగళవారం 2' టాలీవుడ్‌లో ఇప్పటి నుంచే హాట్ టాపిక్‌గా మారింది. అధికారిక ప్రకటన కోసం అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

# జననాయగన్ ఓపెనింగ్స్ అంతంతమాత్రమే



తమిళ స్టార్ హీరో, తమిళనాడు ముఖ్యమంత్రి దళపతి విజయ్ నటించిన చివరి చిత్రం 'జన నాయగన్' తెలుగులో 'జన నాయకుడు' ఎట్టలకు జూలై 23న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదలైంది. రిలీజ్‌కి ముందు ఈ చిత్రంపై భారీ అంచనాలు నెలకొన్నాయి. అయితే మూవీ విడుదల తర్వాత బాక్సాఫీస్ వద్ద ఆశించిన స్థాయి ఓపెనింగ్స్ రాకపోయినా, ఇప్పుడు సినిమా ఓటీటీ హక్కుల వ్యవహారం ఇండస్ట్రీలో హాట్ టాపిక్‌గా మారింది. దర్శకుడు హెచ్. వినోద్ తెరకెక్కించిన ఈ పొలిటికల్ యాక్షన్ డ్రామాలో విజయ్ రిటైర్డ్ ఐపీఎస్ అధికారి దళపతి వెట్రి కొండన్ పాత్రలో కనిపించారు. పూజా హెగ్డే హీరోయిన్‌గా నటించగా, బాబీ డియోల్, ప్రకాష్ రాజ్, ప్రియమణి, మమితా బైజు కీలక పాత్రలు పోషించారు. సినిమాలో విజయ్ మాస్ ఎలివేషన్స్, యాక్షన్ సన్నివేశాలు అభిమానులను ఆకట్టుకున్నప్పటికీ, కథనం నెమ్మదిగా సాగడం, కొన్ని సన్నివేశాలు సాగదీతగా ఉండటంపై మిశ్రమ స్పందన వ్యక్తమవుతోంది. సినిమా విడుదలకు ముందే అమెజాన్ ప్రైమ్ వీడియో ఈ సినిమా డిజిటల్ హక్కులను సుమారు రూ.110 కోట్లకు సొంతం చేసుకునే దిశగా చర్చలు జరిపినట్లు సినీ వర్గాల్లో వార్తలు వినిపించాయి. అయితే విడుదల ఆలస్యం, ఇతర కారణాలతో ఆ ఒప్పందం చివరికి కుదరలేదని సమాచారం. ఆ తర్వాత ప్రముఖ ఓటీటీ సంస్థ జీ5 ఈ సినిమా హక్కులను సుమారు రూ.50 కోట్లకు దక్కించుకున్నట్లు ప్రచారం జరుగుతోంది. దీంతో దాదాపు రూ.60 కోట్ల తేడాతో ఓటీటీ భాగస్వామి మారిపోయిందనే వార్తలు సినీ వర్గాల్లో చక్కర్లు కొడుతున్నాయి. అయితే దీనిపై చిత్ర నిర్మాణ సంస్థ నుంచి ఇప్పటివరకు అధికారిక ప్రకటన వెలువడలేదు. ప్రస్తుతం వినిపిస్తున్న సమాచారం ప్రకారం ఆగస్టు 21 నుంచి 'జన నాయగన్' జీ5లో స్ట్రీమింగ్‌కు వచ్చే అవకాశం ఉంది. తమిళంతో పాటు తెలుగు, హిందీ, కన్నడ, మలయాళ భాషల్లో సినిమా అందుబాటులోకి రానుందని తెలుస్తోంది. విజయ్ సినీ జీవితానికి ముగింపు పలికిన ఈ చిత్రాన్ని థియేటర్లలో చూడాలని అభిమానులు భావిస్తుండగా, ఓటీటీ విడుదల కోసం డా ఆసక్తిగా ఎదురుచూస్తు న్నా రు. అయితే డిజిటల్ రిలీజ్, హక్కుల వివరాలపై చిత్ర బృందం నుంచి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.

# తమిళ సినిమానే విశ్వనాథ్ అండ్ సన్స్!



కోలీవుడ్ స్టార్ హీరో సూర్య నటిస్తున్న అత్యంత ఆసక్తికర చిత్రాల్లో 'విశ్వనాథ్ అండ్ సన్స్' ఒకటి. తెలుగు దర్శకుడు వెంకీ అట్లూరి దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమాపై ఇప్పటి భారీ అంచనాలు నెలకొన్నాయి. సూర్యకు జోడీగా యువ నటి మమితా బైజు నటిస్తుండగా, ఆగస్టు 14న ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు రానుంది.సినిమా విడుదలకు సమయం దగ్గరపడుతున్న నేపథ్యంలో దర్శకుడు వెంకీ అట్లూరి తాజాగా ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో ఈ సినిమాపై చాలా రోజులుగా ప్రచారంలో ఉన్న ఒక ముఖ్యమైన విషయానికి క్లారిటీ ఇచ్చారు. ఇప్పటివరకు ఈ చిత్రాన్ని తమిళం, తెలుగు భాషల్లో ఒసారి చిత్రీకరించిన ద్విభాషా సినిమాగా చాలా మంది భావించారు. అయితే అది పూర్తిగా నిజం కాదని ఆయన స్పష్టం చేశారు. 'విశ్వనాథ్ అండ్ సన్స్‌ను పూర్తిగా తమిళ భాషలో మాత్రమే చిత్రీకరించాం. తర్వాత తెలుగు ప్రేక్షకుల కోసం డబ్బింగ్ వెర్షన్‌ను విడుదల చేస్తున్నాం. ఇది బైలింగ్వల్ సినిమా కాదు' అని వెల్లడించారు. దీంతో ఈ చిత్రంపై నెలకొన్న సందేహాలకు తెరపడింది. తెలుగు నిర్మాతలు నాగవంశీ, సాయి సౌజన్య నిర్మిస్తున్న కారణంగా ఈ సినిమాను చాలా మంది తెలుగు–తమిళ ద్విభాషా చిత్రంగా భావించారు. కానీ దర్శకుడి తాజా వ్యాఖ్యలతో ఇది తమిళ చిత్రంగానే రూపొంది, తెలుగులో డబ్ అవుతున్న సినిమా అని స్పష్టమైంది. ఈ చిత్రానికి ప్రముఖ సంగీత దర్శకుడు జీవీ ప్రకాష్ కుమార్ సంగీతం అందిస్తున్నారు. ఇప్పటి విడుదలైన పోస్టర్లు, ప్రచార చిత్రాలు, సూర్య స్టైలిష్ లుక్ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ముఖ్యంగా కుటుంబ భావోద్వేగాలతో పాటు కమర్షియల్ అంశాలు కలగలిపిన కథతో ఈ సినిమా తెరకెక్కుతోందని సినీ వర్గాలు చెబుతున్నాయి. విడుదలకు ముందే మంచి బజ్‌ను సొంతం చేసుకున్న 'విశ్వనాథ్ అండ్ సన్స్' బాక్సాఫీస్ వద్ద ఎలాంటి ఫలితాన్ని అందుకుంటుందో చూడాలి.

# శ్రీశ్రీ నుంచి ఫస్ట్ సింగిల్‌కు రెడీ!



మలయాళ స్టార్ హీరో దుల్కర్ సల్మాన్ నటిస్తున్న క్రేజీ చిత్రం శ్రీ శ్రీపై ఇప్పటికే ప్రేక్షకుల్లో భారీ ఆసక్తి నెలకొంది. ఇటీవల విడుదలైన ఫస్ట్ లుక్ పోస్టర్‌కు మంచి స్పందన లభించగా, ఇప్పుడు చిత్రబృందం మరో ఆసక్తికర అప్డేట్‌తో అభిమానులను ఉత్సాహపరిచింది. ఈ సినిమా నుంచి తొలి పాటను త్వరలో విడుదల చేయనున్నట్లు మేకర్స్ అధికారికంగా ప్రకటించారు. ఫస్ట్ సింగిల్ రిలీజ్‌కు సంబంధించిన ప్రకటనతో సోషల్ మీడియాలో అభిమానుల్లో ఆసక్తి మరింత పెరిగింది. ఈ చిత్రానికి ప్రముఖ సంగీత దర్శకుడు జి.వి. ప్రకాష్ కుమార్ సంగీతం అందిస్తుండటంతో, ఆల్బమ్‌పై కూడా భారీ అంచనాలు ఏర్పడ్డాయి. త్వరలో విడుదల కానున్న తొలి పాట ప్రేక్షకులను ఆకట్టుకుంటుందని చిత్రబృందం ధీమా వ్యక్తం చేస్తోంది. ఈ చిత్రంలో దుల్కర్ సల్మాన్ సరసన పూజా హెగ్డే కథానాయికగా నటిస్తోంది. వీరిద్దరి జంట తొలిసారి తెరపై కనిపించనుండటంతో వారి కెమిస్ట్రీ ఎలా ఉండబోతుందనే ఆసక్తి అభిమానుల్లో నెలకొంది. అలాగే నటుడు దీక్షిత్ శెట్టి కీలక పాత్రలో నటిస్తున్నారు. రవి నేలకూడితి దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని ఎస్ఎల్‌వి సినిమాస్ బ్యానర్‌పై నిర్మాత సుధాకర్ చెరుకూరి నిర్మిస్తున్నారు. ఇప్పటికే ఫస్ట్ లుక్‌తో ఆకట్టుకున్న శ్రీ శ్రీ ఇప్పుడు మ్యూజికల్ ప్రమోషన్స్ ప్రారంభించడంతో సినిమాపై అంచనాలు మరింత పెరిగాయి. విడుదలయ్యే తొలి పాటకు ప్రేక్షకుల నుంచి ఎలాంటి స్పందన వస్తుందో చూడాలి.

# అమెరికా ప్రచారంలో రామాయణ టీమ్

దర్శకుడు నితీశ్ తివారీ ప్రతిష్ఠాత్మకంగా తెరకెక్కిస్తోన్న పౌరాణిక దృశ్యకావ్యం 'రామాయణ' గ్లోబల్ ప్రమోషన్స్ జోరందుకున్నాయి. అమెరికాలో జరుగుతోన్న ప్రముఖ శాన్ డియాగో కామిక్–కాన్ 2026 వేడుకల్లో చిత్ర బృందం పాల్గొని సందడి చేసింది. రణ్‌బీర్ కపూర్, యశ్, దర్శకుడు నితీశ్ తివారీతో పాటు నిర్మాత నమిత్ మల్హోత్రా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రణ్‌బీర్ కపూర్‌పై యశ్ ప్రశంసలు కురిపించారు. 'రాముడి పాత్ర పోషించడం చాలా కష్టం. రణ్‌బీర్ కపూర్ గొప్పగా నటించాడు. ఈ పాత్ర కోసం చాలా కష్టపడ్డారు. ఈ సినిమా చూసినప్పుడు అతడి నిబద్ధత కనిపిస్తుంది. ఇలాంటి సినిమాను చిత్రీకరించాలంటే సంకల్ప బలం ఉండాలి. మంచి టీమ్ ఉన్నప్పుడు ప్రతీది కలిసి వస్తుంది. ఈ సినిమా ప్రారంభించాక జీవితానికి సంబంధించిన ఎన్నో విషయాలను అర్థం చేసుకోవడం మొదలుపెట్టాం. మేకప్ నుంచి లుక్స్ వర సాంతికంగా ఇది ఎంతో సవాలుతో డుకున్న పని. మా శక్తివంచన లేకుండా కృషి చేశాం' అని యశ్ అన్నారు. ఈ సినిమా ట్రైలర్ నేడు విడుదల కావాల్సి ఉండగా.. వాయిదా పడింది. అంతర్జాతీయ స్థాయిలో విడుదల చేయాలని టీవ్ భావిస్తోంది. త్వరలో కొత్త విడుదల తేదీని ప్రకటిస్తామని నిర్మాత తెలిపారు.

# రణబలి విడుదలపై అయోమయం

కథానాయకుడు విజయ్ దేవరకొండ.. దర్శకుడు రాహుల్ సంకృత్యాన్ కలయికలో రూపొందుతున్న పాన్ ఇండియా చిత్రం 'రణబాలి'. టీ సిరీస్ సమర్పణలో మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ నిర్మిస్తోంది. రష్మిక కథానాయిక. ఆర్నాల్డ్ వోస్లూ ప్రతినాయకుడిగా నటిస్తున్నారు. ప్రస్తుతం ముగింపు దశలో ఉన్న ఈ సినిమాని సెప్టెంబరు 11న ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నట్లు ప్రకటించారు. కానీ, ఇప్పుడిది ఆ తేదీకి రాకపోవచ్చనే సంతాలందుతున్నాయి. ఒకవేళ చిరంజీవి 'విశ్వంభర' దసరాకి రానట్లయితే అక్టోబరు 16న దీన్ని తెరపైకి తీసుకురావాలని.. లేదంటే దీపావళి సందర్భంగా నవంబరు 6న విడుదల చేయాలనే ఆలోచనలో ఉన్నట్లు తెలిసింది. త్వరలోనే దీనిపై స్పష్టత వచ్చే అవకాశముంది. ఇది 1854 – 1878 మధ్య బ్రిటిష్ పాలనా కాలంలో జరిగిన కొన్ని వాస్తవ ఘటనల ఆధారంగా తెరకెక్కుతున్న సినిమా. విజయ్ ఇందులో ఓ యోధుడి పాత్రలో అలరించనున్నారు. ఈ చిత్రానికి అజయ్ – అతుల్ సంగీతమందిస్తున్నారు.

# కారు కొనాలనే ఆశతో సినిమాల్లోకి వచ్చా

సినీ రంగంలోకి రావాలనే ఆలోచన తనకు ఎప్పుడూ లేదని, అంతా యాదృచ్ఛికంగానే జరిగిపోయిందని హీరోయిన్ రకుల్ ప్రీత్ సింగ్ తెలిపారు. ఇటీవల ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో ఆమె తన సినీ ప్రయాణం ఎలా ప్రారంభమైందో ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. "నేను కాలేజీలో చదువుతున్న రోజుల్లో నా ఫొటోలు చూసి కొందరు మా నాన్నను కలిసి ఓ కన్నడ సినిమాలో నటించే అవకాశం ఇచ్చారు. అప్పటివరకు సినిమాల గురించి నాకు పెద్దగా అవగాహన లేదు. అయితే ఆ చిత్రానికి రూ.5 లక్షల పారితోషికం ఇస్తామని చెప్పడంతో వెంటనే ఒప్పుకున్నా. ఎందుకంటే ఆ డబ్బుతో కారు కొనాలని అనుకున్నా. నా ఫ్రెండ్స్ అందరిలో కారు ఉన్న తొలి అమ్మాయిగా ఉండాలన్న ఆలోచనే అప్పట్లో నాకు చాలా ఎగ్జైటింగ్‌గా అనిపించింది" అని రకుల్ చెప్పారు. ఆ సినిమా కోసం సుమారు 40 రోజుల పాటు షూటింగ్‌లో పాల్గొన్నానని, ఆ సమయంలో కెమెరా ముందు నటించడం తనకు ఎంతో నచ్చిందని ఆమె తెలిపారు. అయితే చదువును మధ్యలో వదిలేయకుండా ముందుగా గ్రాడ్యుయేషన్ పూర్తి చేయాలని నిర్ణయించుకుని, ఆ తర్వాత పూర్తిస్థాయిలో నటిగా కెరీర్ ప్రారంభించానన్నారు. "సినీ పరిశ్రమలోకి నేను ఎవరి సిఫారసులు లేకుండానే అడుగుపెట్టాను. ఒక్కో విషయం నేర్చుకుంటూ ముందుకు వచ్చాను. మొదట్లో కాలేజీ చదువు, అటెండెన్స్ కారణంగా కొన్ని పెద్ద సినిమాలను కూడా వదులుకోవాల్సి వచ్చింది. కానీ ఆ నిర్ణయాల గురించి ఇప్పుడు ఎలాంటి బాధ లేదు. ఆ అనుభవాలే నన్ను మరింత బలంగా తీర్చిదిద్దాయి" అని రకుల్ పేర్కొన్నారు. 2009లో కన్నడ చిత్రం 'గిల్లీ'తో హీరోయిన్‌గా పరిచయమైన రకుల్, చదువు పూర్తయ్యాక 2013లో 'వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్'తో తెలుగు ప్రేక్షకులకు దగ్గరయ్యారు. అనంతరం 'లౌక్యం', 'నాన్నకు ప్రేమతో', 'సరైనోడు', 'ధృవ', 'స్పైడర్', 'ఖాకీ' తదితర విజయవంతమైన చిత్రాల్లో నటించి స్టార్ హీరోయిన్‌గా గుర్తింపు పొందారు. 2014లో 'యారియాన్'తో బాలీవుడ్‌లోకి అడుగుపెట్టిన ఆమె ప్రస్తుతం నితీశ్ తివారీ తెరకెక్కిస్తున్న ప్రతిష్ఠాత్మక చిత్రం 'రామాయణ'లో శూర్పణఖ పాత్రలో నటిస్తున్నారు. రెండు భాగాలుగా రూపొందుతున్న ఈ చిత్ర తొలి భాగం ఈ ఏడాది దీపావళికి విడుదల కానుంది.



Published and Editor Owned by Adula Thirupathi, and Printed by vattemula Rama krishna, RK Printers Mig 11, Block No 16, Ground Floor 4, Baghlingampally, Hyderabad 500044. Telangana State. and Published from 16-11-13/A, saleemnagar colony, Malakpet, Hyderabad, Telangana State. **Editor: Adula Thirupathi. RNI NO : TGTEL/25/A4244** Email: prajanaava@gmail.com. Phone No: 99484 33277